



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక : 23 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శనివారం 28 సెప్టెంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 23 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SAT 28 SEPTEMBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelluru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## నా మతం మానవత్వం..

# ఇదే రాసుకోండి

**ఏపీలో రాక్షస రాజ్యం నడుస్తోంది**

**నా కులం ఏందో అందరికీ తెలుసు.. నా మతం మానవత్వం అని డిక్లరేషన్ లో రాసుకోండి: జగన్**

- దేవుడి దర్శనానికి వెళ్తామంటే అడ్డుకునేందుకు నోటీసులు
- లడ్డూ వివాదంలో డైవర్షన్ కోసమే ఇవన్నీ చేస్తున్నారు
- లడ్డూ పవిత్రతను దెబ్బతీస్తూ బాబు అడ్డంగా దొరికిపోయారు
- బాబు హయాంలో 15 సార్లు, మా హయాంలో కూడా 18 సార్లు నెయ్యి ట్యాంకర్లు వెనక్కి పంపాం
- కల్తీ నెయ్యి ప్రసాదాలకు వాడలేదని ఈ నెల 20న ఈవో చెప్పారు
- భక్తుల్లో అనుమానపు బీజాలు వేయడం దుర్మార్గం కాదా?

- నాలుగు గోడల మధ్య బైబిల్ చదువుతానన్న జగన్
- 15 సార్లకు పైగా తిరుమలకు వెళ్లానన్న మాజీ సీఎం
- తనను డిక్లరేషన్ అడుగుతున్నారని మండిపాటు
- చంద్రబాబును బీజేపీ పెద్దలు ఎందుకు వెనకేసుకొస్తున్నారని ప్రశ్న



పెన్ పవర్ డెస్క్:నా మతం ఏమిటని అడుగుతున్నారు.. నా మతం మానవత్వం.. డిక్లరేషన్‌లో రాసుకోండి అంటూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. నా కులం, మతం ఏంటో ప్రజలందరికి తెలుసు. నా మతం మానవత్వం. నాలుగు గోడల మధ్య నేను బైబిల్ చదువుతా. బయటకు వెళ్తే అన్ని మతాలను గౌరవిస్తా. హిందుమత ఆచారాలను పాటిస్తా. ఇస్లాం, సిక్కు మత సంప్రదాయాలను గౌరవిస్తానని ఉద్ఘాటించారు. ఏపీలో రాక్షస రాజ్యం నడుస్తోందంటూ చంద్రబాబు క్షుద్ర రాజకీయాలపై అధ్యక్షులు,

వివరాలు 2లో..

## కేరళలో రెండో మంకీ పాక్స్ కేసు నమోదు... దేశంలో మూడోది



- వెల్లడించిన కేరళ ఆరోగ్య శాఖ
- విదేశాల నుంచి ఎర్నాకులం తిరిగి వచ్చిన వ్యక్తికి వ్యాధి
- ప్రస్తుతం అతడి పరిస్థితి నిలకడగా ఉందని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:కేరళలో మరో మంకీ పాక్స్ కేసు నమోదైంది. ఇటీవల విదేశాల నుంచి ఎర్నాకులం తిరిగి వచ్చిన వ్యక్తికి ఈ వ్యాధి నిర్ధారణ అయింది. ఈ మేరకు కేరళ ఆరోగ్య శాఖ వెల్లడించింది. అతడి నమూనాలను పరీక్షలకు పంపించగా పాజిటివ్‌గా

వివరాలు 2లో..

## ప్రతి ఒక్కరూ తిరుమల నిబంధనలను పాటించాల్సిందే

- తిరుమల కోట్ల మంది హిందువుల పుణ్యక్షేత్రమన్న చంద్రబాబు
- భక్తుల మనోభావాలను పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తుందని వ్యాఖ్య
- ఆలయ ఆచారాలకు భిన్నంగా ఎవరూ వ్యవహరించవద్దని విన్నపం



పెన్ పవర్ డెస్క్:తిరుమల లడ్డూ ప్రసాదం వ్యవహారం పూర్తిగా రాజకీయరంగు పులుముకుంది. తిరుమల పర్యటనకు వెళుతున్నానని జగన్ ప్రకటించిన తర్వాత... ఈ వ్యవహారం మరింత ముదిరింది. క్రైస్తవుడైన జగన్ తిరుమల డిక్లరేషన్ పై సంతకం చేసిన తర్వాతే శ్రీవారిని దర్శించుకోవాలని హిందూ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ క్రమంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. కలియుగ వైకుంఠమైన తిరుమల శ్రీవారి ఆలయం కోట్ల మంది హిందువుల అతిపెద్ద పుణ్యక్షేత్రమని సీఎం చెప్పారు. ఈ దివ్యక్షేత్రం మన రాష్ట్రంలో ఉండడం మన అందరి అదృష్టమని అన్నారు. ఏడుకొండలవాడి పవిత్రతను కాపాడేందుకు,

వివరాలు 2లో..

## సముద్రంలో మునిగిపోయిన చైనా న్యూక్లియర్ సబ్‌మెరైన్!




- మే-జూన్ సమయంలో మునిగిపోయిందన్న అమెరికా రక్షణశాఖ సీనియర్ అధికారి
- శిక్షణ ప్రమాణాలు, పరికరాల నాణ్యతపై సందేహాలు వ్యక్తం చేసిన అధికారి
- అలాంటి సమాచారం తమ వద్ద లేదన్న వాషింగ్టన్‌లోని చైనా రాయబారి

పెన్ పవర్ డెస్క్:చైనాకు చెందిన అణుశక్తి సామర్థ్యం కలిగిన అత్యాధునిక జలాంతర్గామి ఒకటి సముద్రంలో మునిగిపోయింది. ఈ ఏడాది తొలి నాళ్లలో మునిగిపోయిందని అమెరికా రక్షణ శాఖకు చెందిన సీనియర్ అధికారి ఒకరు గురువారం వెల్లడించారు. చైనా తన సైనిక సామర్థ్యాలను

వివరాలు 2లో..

## పోలీస్ కస్టడీలో కీలక విషయాలను వెల్లడించిన జానీ మాస్టర్...?

- బాధితురాలి ఆరోపణలు నిరాధారమైనవన్న జానీ మాస్టర్
- ఆమెతో తానే ఇబ్బందులు పడ్డానన్న జానీ మాస్టర్
- ఈ విషయాన్ని దర్శకుడు సుకుమార్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు వెల్లడి



పెన్ పవర్ డెస్క్: లైంగిక వేధింపుల కేసులో అరెస్టైన ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌ను నార్సింగి పోలీసులు విచారిస్తున్నారు. అతనిని పోలీసులు మూడోరోజు కస్టడీకి తీసుకున్నారు. రికార్డ్ చేసిన బాధితురాలి స్టేట్‌మెంట్‌ను అతని ముందు ఉంచి పోలీసులు విచారణ జరిపారు. విచారణలో జానీ మాస్టర్ షాకింగ్ విషయాలు చెప్పినట్లుగా వార్తలు వస్తున్నాయి. మీడియా కథనాల మేరకు.... ఆమె చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని విచారణలో జానీ మాస్టర్ తెలిపాడు. ఆమె మైనర్‌గా ఉన్న సమయంలో వేధింపులకు గురి చేసిన

వివరాలు 2లో..

## జగన్ హయాంలోనే తిరుమల లడ్డూలో కల్తీ... సీజేఐకి లేఖ రాశాను

- లడ్డూలో జంతువుల కొవ్వు ఉన్నట్టు ల్యాబ్ పరీక్షల్లో తేలిందన్న షర్మిల
- నిజానిజాలు ప్రజలకు తెలియాలని వ్యాఖ్య
- తిరుమల డిక్లరేషన్ అందరికీ వర్తిస్తుందన్న షర్మిల



పెన్ పవర్ డెస్క్:తిరుమల లడ్డూ కల్తీపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ హయాంలోనే తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని ఆమె అన్నారు. పవిత్రమైన లడ్డూలో జంతువుల కొవ్వు ఉన్నట్టు ల్యాబ్ పరీక్షల్లో నిర్ధారణ అయిందని చెప్పారు. ఈ దారుణ ఘటనపై ప్రజలకు నిజానిజాలు తెలియాల్సి ఉందని అన్నారు. లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి తాను

వివరాలు 2లో..

## జగన్ ఎందుకు సంతకం చేయాలి?

- తిరుమల డిక్లరేషన్ పై జగన్ సంతకం పెట్టరన్న భూమన
- సంతకం చేయకుండానే స్వామివారిని దర్శించుకుంటామని వ్యాఖ్య
- తమను ఎవరూ అడ్డుకోలేరన్న టీటీడీ మాజీ చైర్మన్



పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తిరుమల పర్యటన ఉత్కంఠను రేకెత్తించిన సంగతి తెలిసిందే. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారిపై తమకు విశ్వాసముందంటూ డిక్లరేషన్ లో జగన్ సంతకం చేయాల్సిందేనని కూటమి నేతలు, హిందూ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో వైసీపీ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి స్పందించారు. డిక్లరేషన్ పై జగన్ ఎందుకు సంతకం పెట్టాలని భూమన ప్రశ్నించారు. జగన్ ఆ పని చేయరని స్పష్టం చేశారు. సంతకం చేయకుండానే శ్రీవారిని దర్శించుకుంటామని చెప్పారు. తమను ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. మరోవైపు చివరి క్షణంలో తిరుమల పర్యటనను జగన్ రద్దు చేసుకోవడం గమనార్హం.

## న్యమతస్తుల కోసం టీటీడీ కీలక నిర్ణయం... తిరుమలలో బోర్డులు ఏర్పాటు

- జగన్ తిరుమల పర్యటన ప్రకటనతో తెరపైకి డిక్లరేషన్ అంశం
- హిందూయేతరులు పాటించాల్సిన నిబంధనలతో బోర్డులు
- టీటీడీ నిబంధనలు తప్పక పాటించాల్సిందేనన్న సీఎం చంద్రబాబు

పెన్ పవర్ డెస్క్: వైసీపీ అధినేత జగన్ తిరుమల పర్యటనకు వెళతానని ప్రకటన వెలువడగానే, అన్యమతస్తులు–డిక్లరేషన్ అంశం తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల శ్రీవారి దర్శనానికి

వివరాలు 2లో..



## వందేళ్ల క్రితమే వైఎస్ కుటుంబం క్రైస్తవ మతం తీసుకుంది... అప్పటి నుంచి వాళ్లు క్రీస్తునే నమ్ముతున్నారు

- జగన్ పెళ్లి క్రైస్తవ సాంప్రదాయం ప్రకారం జరిగిందన్న ఆనం
- వైఎస్ సమాధి వద్ద శిలువ ఉంటుందని వ్యాఖ్య
- తిరుమల డిక్లరేషన్ పై జగన్ సంతకం చేయాల్సిందేనన్న ఆనం

పెన్ పవర్ డెస్క్: వైసీపీ అధినేత జగన్ ఒక హాఫ్ టికెట్ అని టీడీపీ నేత ఆనం వెంకటరమణారెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన హిందువా? లేక క్రిస్టియనా? అని ప్రశ్నించారు. వందేళ్ల క్రితం 1925లో వైఎస్ కుటుంబం క్రైస్తవ మతం తీసుకుందని చెప్పారు. ఆనాటి నుంచి ఇప్పటి వరకు వైఎస్ కుటుంబం ఏసుక్రీస్తునే నమ్ముతోందని తెలిపారు. జగన్ తల్లి విజయమ్మ, భార్య భారతి, సోదరి షర్మిల

వివరాలు 2లో..



## నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము... నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు



- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు
- ఉదయం తొమ్మిది గంటల నుంచి పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు
- బేగంపేట నుంచి బొల్లారం వరకు ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందన్న అడిషనల్ సీపీ

పెన్ పవర్ డెస్క్:భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ రాను న్నారు. రాష్ట్రపతి రాక నేపథ్యంలో రేపు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# దశాబ్దంలో ఎంతో మార్పు... ఫలితాలు ఇస్తున్న మేక్ ఇన్ ఇండియా

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'మేక్ ఇన్ ఇండియా క్యాంపెయిన్' 10 ఏళ్లు పూర్తి చేసుకుంది.సాధ్యమైనన్ని రకాలుగా 'మేక్ ఇన్ ఇండియా'కు ప్రోత్సాహాన్ని ఇవ్వడానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. సంస్కరణల మార్గంలో భారతదేశం పురోగతిలో సాగిపోతూనే ఉంటుంది. మనమందరం కలిసికట్టుగా స్వయంసమృద్ధి ('ఆత్మనిర్భర్ భారత్') దిశగా, అభివృద్ధి చెందినటువంటి భారతదేశాన్ని ('వికసిత్ భారత్'ను) ఆవిష్కరించుదామని ప్రధాని పిలుపు ఇచ్చారు. మేక్ ఇన్ ఇండియా ఇతర ప్రధాన విజయాలు 2023-24లో రూ. 1.55 లక్షల కోట్ల విలువైన ఖాదీ విక్రయాలు పీఎల్ఐ పథకం కింద రూ.1.28 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇది 8.5 లక్షలకు పైగా ఉద్యోగాలను సృష్టించింది. 4 లక్షల కోట్లకు పైగా ఎగుమతులు పెరిగాయి. 2020లో టాయ్‌ల కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళికను అమలు చేసినప్పటి నుంచి ఎగుమతులు 239 శాతం పెరిగాయి. గడచిన దశాబ్ద కాలంగా దీక్ష విజయవంతం కావడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన వారికి ప్రధాన మంత్రి తన కృతజ్ఞతలు తెలిపారు.భారత్ మారుతోంది. ఒప్పుడు ఎన్నో దిగుమతులు.. ఇప్పుడు అన్నీ ఉత్పత్తులే. మేకిన్ ఇండియా నినాదం క్రమంగా ప్రతిఫలాలను ఇస్తోంది. ప్రధాని మోదీ కలలు సాకారమవుతుండడంతో పాటు.. దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తోంది. 2014లో ప్రతిష్టాత్మకంగా మేకిన్ ఇండియాను లాంచ్ చేశారు మోదీ. భారత్‌ను ప్రపంచంలో టాప్ ఉత్పత్తి దేశంగా మార్చేందుకు కలలు కన్నారు. దీనికోసం పక్కా ప్రణాళికలతో ముందుకు సాగారు. పదేళ్ల తర్వాత ఇప్పుడు దాని ప్రతిఫలాలను దేశం చూస్తోంది. 2014లో దేశంలో 80శాతం మొబైల్ ఫోన్లను దిగుమతి చేసుకునే పరిస్థితుల్లో ఉంటే.. ఇప్పుడు 99.9శాతం మొబైల్స్ ఇక్కడే ఉత్పత్తి అవుతున్నాయి. అంతేకాదు.. యూకే, నెదర్లాండ్స్, ఆస్ట్రియా, ఇటలీ, సౌతాఫ్రికా వంటి దేశాలకు ఎగుమతులు కూడా సాగుతున్నాయి. డిఫెన్స్ ప్రొడక్షన్‌తోపాటు.. అంతరిక్షం, ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీకండక్టర్ల తయారీ, నిర్మాణ రంగం, రైల్వే ఇన్‌ఫ్రాలోనూ అద్భుత ఫలితాలను సాధిస్తోంది.10 సంవత్సరాల క్రితం సెప్టెంబరు 25, 2014న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ఈ చొరవ, తయారీపై భారతదేశం పునరుద్ధరణ దృష్టిని లక్ష్యంగా చేసుకుంది. భారతదేశాన్ని అత్యంత ఇష్టపడే ప్రపంచ తయారీ కేంద్రంగా ప్రోత్సహించడమే ప్రధాన ఉద్దేశ్యం. పెట్టుబడులను ఆకర్షించడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, అత్యున్నత స్థాయి మౌలిక సదుపాయాలను నిర్మించడం ద్వారా భారతదేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఉంచడం లక్ష్యంగా పెట్టుకుంది. వివిధ రంగాలలో ఎగుమతులను పెంచడంలో సహాయపడింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసింది. ప్రపంచ వేదికపై భారతీయ వ్యాపారాలు తమ సామర్థ్యాలను ప్రదర్శించడానికి అవకాశాలను సృష్టించింది. 'మేక్ ఇన్ ఇండియా' వెనుక ఉన్న విశాల దృక్పథాన్ని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.ఆత్మనిర్భర్ భారత ని నిర్మించాలనే తన ప్రభుత్వ లక్ష్యంతో ఎలా సక్సెస్ అయ్యిందో పేర్కొన్నారు. మేక్ ఇన్ ఇండియా క్యాంపెయిన్‌తో ఈ 10 సంవత్సరాలలో భారతదేశం ఎంత మారిపోయింది. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన, స్వయం సమృద్ధిగల దేశంగా మార్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మోదీ హామీ ఇచ్చారు. సంస్కరణలలో భారతదేశం పురోగతి కొనసాగుతుంది. మనం కలిసి ఆత్మనిర్భర్ విక్షిత్ భారత్‌ను నిర్మిస్తామని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు.మేక్ ఇన్ ఇండియా ప్రచారం వివిధ రంగాలలో ఎగుమతులను ఎలా పెంచింది. సామర్థ్యాలను సృష్టించింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసింది.దేశంలో స్టార్టప్‌ల సంఖ్య 2014లో 350 ఉండగా, 10 ఏళ్లలో స్టార్టప్ ఇండియా ప్రోగ్రామ్ కింద నమోదైన వాటి సంఖ్య 1.48 లక్షలకు పెరిగింది. టైర్ ఐఐ , టైర్ ఐఐఐ నగరాల నుండి వచ్చే స్టార్టప్‌లలో 45 శాతం వాటాను 2014 నుండి మంజూరు చేసిన 1 కోటి పేటెంట్లపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది. దేశంలో స్టార్టప్ ప్రారంభించిన ప్రతి గంటకు 15 లక్షల ఉద్యోగాలు సృష్టించబడుతున్నాయి. ఎంఎస్ఎంఈ లకు సంబంధించి, ఉద్యమ్ పోర్టల్‌లో 1.85 కోట్ల మహిళా యాజమాన్యంలోని ఎంటర్‌ప్రైజెస్‌తో సహా 4.91 కోట్లకు పైగా నమోదిత ఎంఎస్ఎంఈ లు కొనసాగుతున్నాయి. నమోదిత యూనిట్లు 21.17 కోట్ల ఉద్యోగాలను సృష్టించాయి. 2022-23లో భారతదేశ జీడీపీ కి 30.1 శాతం అందించాయి.బుల్లెట్ రైలు ప్రాజెక్టులు, కొత్త విమానాశ్రయాలు, స్మార్ట్ సిటీలు, రోడ్లు, రైలు నెట్‌వర్క్‌ల విస్తరణతో సహా అనేక పెద్ద మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు మేక్ ఇన్ ఇండియాతో ప్రారంభమైనవే.. ఇది లాజిస్టిక్స్ సమస్యలను పరిష్కరించడమే కాకుండా పారిశ్రామిక యూనిట్లకు మద్దతునిచ్చింది.మేక్ ఇన్ ఇండియాతో, డిజిటలైజేషన్, సాంకేతిక పురోగతి అనేక రంగాలలో కూడా కనిపించింది. ఎలక్ట్రానిక్స్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో స్వావలంబన పెరిగింది. మొబైల్ తయారీలో భారతదేశం అగ్ర దేశంగా మారింది. ఆపిల్, శాంసంగ్ సహా అనేక ఇతర ప్రపంచ కంపెనీలు భారతదేశంలో మొబైల్ తయారీ యూనిట్లను ఏర్పాటు చేశాయి. 2014లో, భారతదేశంలో కేవలం 2 యూనిట్లు మాత్రమే ఉత్పత్తి చేసేవి. ఇది 2020 నాటికి 200 కంటే ఎక్కువ యూనిట్లకు పెరిగింది.మేక్ ఇన్ ఇండియా రక్షణ రంగంలో స్వావలంబనను ప్రోత్సహించింది. భారతీయ కంపెనీలు ఇప్పుడు సైనిక పరికరాలు, ఆయుధాల ఉత్పత్తికి పెద్ద ఎత్తున సహకరిస్తున్నాయి. రక్షణ రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని ప్రభుత్వం 74 శాతానికి పెంచింది. తేలికపాటి యుద్ధ విమానం 'తేజస్' సహా అనేక స్వదేశీ రక్షణ పరికరాల ఉత్పత్తి ఈ చొరవలో ముఖ్యమైన భాగం

# నా మతం మానవత్వం.. ఇదే రాసుకోండి

- మొదటి పేజీ తరువాయి

మాజీ సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. దేవుడి దర్శనానికి వెళ్తామంటే అడ్డుకునేందుకు చూస్తున్నారని.. నోటీసులు ఇచ్చి అడ్డుకునే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. వైయస్ఆర్‌సీపీ నేతలకు నోటీసులిచ్చి అడ్డుకున్నారు. దర్శనానికి వెళ్తుంటే అడ్డుకోవడం దేశంలో ఇదే మొదటిసారి. దర్శనానికి వెళ్తామంటే అరెస్ట్ చేస్తామంటున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి బీజేపీ నేతలను తిరుపతికి రప్పించారు. బీజేపీ అగ్రనాయకత్వానికి ఈ విషయం తెలుసా? అని వైయస్ జగన్ ప్రశ్నించారు. నేను తిరుమలకు వెళ్తానంటే వేలాది మంది పోలీసులను మోహరించారు. లడ్డూ వివాదంలో డైవర్షన్ కోసమే ఇవన్నీ చేస్తున్నారు.

### లడ్డూ విశిష్టతను దెబ్బ తీసింది నువ్వు కాదా?

లడ్డూ పవిత్రతను దెబ్బతీస్తూ బాబు అడ్డంగా దొరికిపోయారు. రాజకీయ దుర్బుద్ధితోనే లడ్డూ విశిష్టతను దెబ్బ తీశారు. జంతువుల కొవ్వు కలిపినట్లు దుష్ప్రచారం చేశారు. చంద్రబాబు అబద్ధాలకు రెక్కలు కట్టాడు. ఆరు నెలకొకసారి నెయ్యి కొనుగోలు టెండర్లు జరుగుతాయి. ఎల్1 ఎవరొచ్చారో వారికే టెండర్లు ఇస్తారు. దశాబ్దాలుగా ఈ ప్రక్రియనే జరుగుతూ ఉంది. ప్రతి ట్యాంకర్ ఎన్ఏబీఎల్ సర్టిఫికెట్ తేవాలి. ట్యాంకర్ వచ్చాక కూడా టీటీడీ 3 టెస్టులు చేస్తుంది. ఒక్క టెస్ట్ ఫెయిల్ అయినా ట్యాంకర్‌ను వెనక్కి పంపుతారు. బాబు హయాంలో కూడా 15 సార్లు ట్యాంకర్లను వెనక్కి పంపారు. మా హయాంలో కూడా 18 సార్లు వెనక్కి పంపాం. తిరుమలలో ఇంత గొప్ప వ్యవస్థ ఉందని వైయస్ జగన్ వివరించారు.

### టీడీపీ ఆఫీస్‌లో ఎన్‌డీడీబీ రిపోర్ట్

జూలై 6, 12 తేదీల్లో నాలుగు ట్యాంకర్లు వచ్చాయి. ఆ నాలుగు ట్యాంకర్లు టెస్టులు ఫెయిల్ అయ్యాయి. టెస్టులు ఫెయిల్ అయిన 4 ట్యాంకర్లను వెనక్కి పంపారు. టెస్టులు ఫెయిల్ అయితే మైసూర్ ల్యాబ్‌కు పంపుతారు.. కానీ మొదటిసారిగా ఈ శాంపిల్స్‌ను గుజరాత్‌కు పంపారు. ట్యాంకర్లను వెనక్కి పంపి సదరు కంపెనీకి నోటీసులు ఇచ్చారు. 2 నెలల తర్వాత చంద్రబాబు యానిమల్ ఫ్యాట్ కలిసిందన్నారు. ఆ మరుసటి రోజే టీడీపీ ఆఫీస్‌లో ఎన్‌డీడీబీ రిపోర్ట్‌ను బయటపెట్టారు." అని వైయస్ జగన్ చెప్పారు.

### కల్తీ నెయ్యి కలిసిందని అబద్ధాలు

కల్తీ నెయ్యి ప్రసాదాలకు వాడలేదని ఈ నెల 20న ఈవో చెప్పారు. ఈ నెల 22న ఈవో ఇచ్చిన నివేదికలో కూడా ట్యాంకర్ల వెనక్కి పంపినట్లు ఉంది. అయిన సరే బాబు కల్తీ నెయ్యి కలిసిందని అబద్ధాలు చెప్పారు. అబద్ధాలతో చంద్రబాబు తిరుమల ప్రతిష్టను దెబ్బతీస్తున్నారు. భక్తుల్లో అనుమానపు బీజాలు వేయడం దుర్మార్గం కాదా?రాజకీయ స్వార్థం కోసం లడ్డూ ప్రతిష్టను దిగజారుస్తున్నావ్" అంటూ వైయస్ జగన్ మండిపడ్డారు.

### అన్ని మతాలను గౌరవిస్తా

చంద్రబాబు పాపాలు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. నా కులం, మతం ఏంటో ప్రజలందరికి తెలుసు. నా మతం మానవత్వం. నాలుగు గోడల మధ్య నేను బైబిల్ చదువుతా. బయటకు వెళ్తే అన్ని మతాలను గౌరవిస్తా. హిందుమత ఆచారాలను పాటిస్తా. ఇస్లాం, సిక్కు మత సంప్రదాయాలను గౌరవిస్తా. నా మతం ఏమిటని అడుగుతున్నారు. నా మతం మానవత్వం.. డిక్లరేషన్‌లో రాసుకోండి. ఎన్డీఏ కూటమిలోని బాబు లడ్డూను విశిష్టతను కించపరుస్తుంటే బీజేపీ ఎందుకు ప్రశ్నించడం లేదు. మతం పేరుతో రాజకీయాలు చేయడం దుర్మార్గం. చంద్రబాబు చెప్పు చేతల్లో ఉండే అధికారులతో సిట్ వేశారు. రాజకీయాల కోసం హిందూ ధర్మాన్ని వాడుకుంటున్నారు. అని వైయస్ జగన్ దుయ్యబట్టారు.

### ఇది ధర్మమేనా?

రాజకీయ లబ్ధి కోసమే చంద్రబాబు ఆరోపణలు చేశారు. దగ్గరుండి కావాలని అబద్ధాలు చెప్పించి అనుమాన బీజాలు నాటారన్నారు. ప్రసాదం తినేవారిలో అనుమానాలు కలిగిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాజకీయ స్వార్థం కోసం స్వామివారి విశిష్టతను దెబ్బతీస్తున్నారన్నారు. యానిమల్ ఫ్యాట్‌తో ప్రసాదాన్ని తయారు చేసినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. ఇది ధర్మమేనా అంటూ ప్రశ్నించారు. రోజుకో అబద్ధాన్ని ప్రమోట్ చేస్తున్నారన్నారు. 2015-108 వరకు చంద్రబాబు హయాంలో నందిని డెయిరీ బ్రాండ్‌ను ఎందుకు వాడలేదని ప్రశ్నించారు. మా ప్రభుత్వ హయాంలో కూడా నందిని డెయిరీ సంస్థ అప్పుడప్పుడు టెండర్లలో పాల్గొందని తెలిపారు. 2015-19 మధ్య ఏ రేటు నెయ్యిని కొన్నారని ఆయన ప్రశ్నలు గుప్పించారు.

### డైవర్ట్ పాలిటిక్స్

అప్పటి నుంచి ఇప్పటివరకు అవే డెయిరీలు, అవే ధరలు, అదే నెయ్యి అని ఆయన తెలిపారు. ఉన్న రేటు రూ.320 అయినప్పుడు కొంటే తప్పేంటని పేర్కొన్నారు. మీ హయాంలో కూడా ఇదే రేటుకు నెయ్యి కొన్నారన్నారు. నెయ్యి రేట్లు పెంచి హెరిటేజ్‌కు లాభం చేకూర్చాలని చంద్రబాబు అనుకున్నారని జగన్ ఆరోపించారు. తప్పులను జనం నిలదీయడంతో చంద్రబాబు టాపిక్ డైవర్ట్ చేశారు. నా కులం, నా మతం ఏంటో ప్రజలకు తెలియదా అంటూ జగన్ అన్నారు. గతంలో తన తండ్రి స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారని.. నేను ఆయన కొడుకునే కదా అంటూ ఆయన వ్యాఖ్యానించారు. పాదయాత్ర ముగిశాక కూడా స్వామివారిని దర్శించుకున్నానని వైయస్ జగన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అప్పుడు ప్రభుత్వం నడుపుతుంది చంద్రబాబే కదా అంటూ వెల్లడించారు. తిరుమలకు వెళ్లకూడదని ఇప్పుడు నోటీసులు పంపుతున్నారని తెలిపారు.

### ఐదేళ్లు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించా..

ఒక సీఎంగా ఐదేళ్లు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన వ్యక్తిని తిరుమలకు వెళ్లకూడదని అంటారా అంటూ జగన్ ప్రశ్నించారు. మతం ఏంటని ప్రశ్నిస్తారా అంటూ మండిపడ్డారు. ఇంట్లో తాను బైబిల్ చదువుతానని.. బయటకు వెళ్తే హిందూ, ఇస్లాం, సిక్కు మతాలను గౌరవిస్తానన్నారు. తన మతం మానవత్వమని జగన్ పేర్కొన్నారు. డిక్లరేషన్‌లో రాసుకుంటే రాసుకోండన్నారు. సెక్యులర్ అనే పదానికి అర్థం తెలుసా అంటూ ఆయన ప్రశ్నించారు. గుడికి వెళ్లాలని అనుకుంటే ఏ మతం అని అడుగుతున్నారన్నారు. ఒక మాజీ సీఎంకే ఈ పరిస్థితి ఎదురైతే.. దళితుల పరిస్థితి ఏంటన్నారు. మతం పేరుతో రాజకీయాలు చేయడం దౌర్భాగ్యమన్నారు. హిందూయిజానికి మేమే ప్రతినిధులమని బీజేపీ చెప్పుకుంటుందన్నారు. కూటమిలోని వ్యక్తి తిరుమలను, లడ్డూపై తప్పుడు ప్రచారం చేస్తుంటే బీజేపీ ఎందుకు మందలించట్లేదని ప్రశ్నించారు. చంద్రబాబును మీరెందుకు వెనకేసుకొస్తున్నారని.. ఇదే హిందుత్వమని ప్రశ్నలు గుప్పించారు. చెడు చేసే వారిని మంచి హిందువుగా గుర్తించనని వైయస్ జగన్ పేర్కొన్నారు. రేపు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో వైయస్ఆర్‌సీపీ శ్రేణులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయాలని వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# పోలీస్ కస్టడీలో కీలక విషయాలను వెల్లడించిన జానీ మాస్టర్...?

- మొదటి పేజీ తరువాయి

మాట అవాస్తవమని చెప్పాడు. 'ఢీ' షో ద్వారా పరిచయమైనట్లు చెప్పాడు. పెళ్లి చేసుకోవాలని తనను చాలాసార్లు అడిగిందని, తనను ఇబ్బందులకు గురి చేసిందని చెప్పాడు.

బాధితురాలి తీరుతో తాను పడిన బాధలను దర్శకుడు సుకుమార్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు పోలీసులకు చెప్పాడు. ఆమెను పిలిచి కూడా సుకుమార్ మాట్లాడినట్లు చెప్పాడు. తనపై కుట్ర జరిగిందని జానీ మాస్టర్ పోలీసులకు చెప్పాడు. తన ఎదుగుదలను చూసి ఓర్వలేకనే ఈ కేసులో ఇరికించినట్లు చెప్పాడు.

# సముద్రంలో మునిగిపోయిన చైనా న్యూక్లియర్ సబ్‌మెరైన్!

- మొదటి పేజీ తరువాయి

మరింత బలోపేతం చేసుకుంటున్న క్రమంలో జరిగిన ఈ పరిణామం ఆ దేశానికి కాస్త ఇబ్బందిపెట్టేదేనని ఆయన వ్యాఖ్యానించారు.అమెరికా రక్షణశాఖకు చెందిన మరో సీనియర్ అధికారి మాట్లాడుతూ.. చైనాకు చెందిన సరికొత్త న్యూక్లియర్-పవర్డ్ అటాక్ సబ్‌మెరైన్ మే-జూన్ మధ్య కాలంలో మునిగిపోయిందని చెప్పారు. చైనా జలాంతర్గామి మునిగిపోవడానికి కారణమేమిటి, ఆ సమయంలో అణు ఇంధనం ఉందా లేదా అనేది స్పష్టంగా తెలియరాలేదని ఆయన వివరించారు.శిక్షణ ప్రమాణాలు, పరికరాల నాణ్యతపై సందేహాలు వ్యక్తం చేశారు. జలాంతర్గామి మునిగిపోవడంతో పీపుల్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ) అంతర్గత జవాబుదారీతనం, రక్షణ పరిశ్రమ పర్యవేక్షణపై లోతైన ప్రశ్నలను లేవనెత్తుతోందని అన్నారు. చైనా చాలా కాలంగా అవినీతితో బాధపడుతోందని ఆయన ప్రస్తావించారు. జలాంతర్గామి మునిగిపోయిన విషయాన్ని పీఎల్ఏ రహస్యంగా దాచిపెట్టడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదని వ్యాఖ్యానించారు.కాగా జలాంతర్గామి మునిగిపోవడంపై తమ వద్ద ఎలాంటి సమాచారం లేదని వాషింగ్టన్‌లోని చైనా రాయబార కార్యాలయ ప్రతినిధి తెలిపారు. "మీరు చెబుతున్న అంశం గురించి మాకు తెలియదు. చెప్పడానికి మా దగ్గర ఎలాంటి సమాచారం లేదు" అని ప్రతినిధి స్పష్టం చేశారు.

కాగా 370 నౌకలతో ప్రపంచంలోనే అతిపెద్ద నౌకాదళాన్ని కలిగి ఉన్న దేశంగా చైనా కొనసాగుతోంది. కొత్త తరం అణ్వాయుధ జలాంతర్గాములను ఉత్పత్తి చేసుకోవడంపై ఆ దేశం దృష్టిసారించింది.

# న్యమతస్తుల కోసం టీటీడీ కీలక నిర్ణయం... తిరుమలలో బోర్డులు ఏర్పాటు

- మొదటి పేజీ తరువాయి

వచ్చే ఇతర మతాల వారి కోసం బోర్డులు ఏర్పాటు చేయనుంది. అన్యమతస్తులు తిరుమల వచ్చినప్పుడు పాటించాల్సిన నియమ నిబంధనలను ఆ బోర్డుల్లో పొందుపరచనున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్, ఏటీసీ సర్కిల్, గోకులం గెస్ట్ హౌస్ వద్ద ఈ బోర్డులు ఏర్పాటు చేయనున్నారు. శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ టీటీడీ నిబంధనలు పాటించాల్సిందేనని సీఎం చంద్రబాబు ఇప్పటికే ట్వీట్ చేసిన నేపథ్యంలో... టీటీడీ బోర్డుల ఏర్పాటు నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది.

# వందేళ్ల క్రితమే వైఎస్ కుటుంబం క్రైస్తవ మతం తీసుకుంది... అప్పటి నుంచి వాళ్లు క్రీస్తునే నమ్ముతున్నారు

- మొదటి పేజీ తరువాయి

అందరూ క్రైస్తవులేనని చెప్పారు. జగన్ పెళ్లి క్రైస్తవ సాంప్రదాయం ప్రకారమే జరిగిందని వెంకటరమణారెడ్డి తెలిపారు. వైఎస్ రాజశేఖరరెడ్డి, భారతి తండ్రి అంత్యక్రియలు క్రైస్తవ సాంప్రదాయం ప్రకారమే జరిగాయని చెప్పారు. వైఎస్ సమాధి వద్ద శిలువ ఉంటుందని అన్నారు. జగన్ క్రిస్టియన్ కాకపోతే అక్కడున్న శిలువను తొలగించాలని చెప్పారు. క్రైస్తవులను కూడా జగన్ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. సీబీఐకి ఇచ్చిన అఫిడవిట్ లో జగన్ తనను క్రిస్టియన్ గానే చెప్పుకున్నాడని తెలిపారు. జగన్ ఏదో ఒక మతంలో మాత్రమే ఉండాలని ఆనం అన్నారు. జగన్ హిందువయితే... తల్లి, భార్య, కూతుళ్లతో కలిసి తిరుమలకు రావాలని... స్వామివారికి జగన్ తలనీలాలు సమర్పించాలని చెప్పారు. జగన్ కుటుంబమంతా దొంగలేనని అన్నారు. సోనియాగాంధీ, అబ్దుల్ కలాం వంటి గొప్ప వాళ్లు తిరుమలకు వచ్చినప్పుడు డిక్లరేషన్ పై సంతకాలు చేశారని... నువ్వు వాళ్ల కంటే గొప్పవాడివా? అని ప్రశ్నించారు. తిరుమల డిక్లరేషన్ పై జగన్ సంతకం చేయాల్సిందేనని అన్నారు.

ఇదే సమయంలో వైవీ సుబ్బారెడ్డి, పొన్నవోలు సుధాకర్ రెడ్డిపై ఆనం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఒరేయ్ సుబ్బిగా నువ్వు గురుస్వామివా? అని

ప్రశ్నించారు. టీటీడీ ఛైర్మన్ గా ఉన్నప్పుడు వైవీ సుబ్బారెడ్డి పింక్ డైమండ్ కేసును విత్ డ్రా చేసుకోవాలనుకున్నాడని... అయితే కోర్టు అంగీకరించలేదని చెప్పారు. పొన్నవోలు కనపర్తిపాడులో పందులు మేపేవాడని... అందుకే పంది కొవ్వు ధరలు చెపుతున్నాడని ఎద్దేవా చేశారు.

# జగన్ హయాంలోనే తిరుమల లడ్డూలో కల్తీ... సీజేఐకి లేఖ రాశాను

- మొదటి పేజీ తరువాయి

లేఖ రాశానని షర్మిల తెలిపారు. ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకుని విచారణ జరపాలని సీజేఐని కోరామని చెప్పారు. తిరుమల డిక్లరేషన్ రూల్ అందరికీ వర్తిస్తుందని... ప్రతి ఒక్కరూ రూల్స్ పాటించాల్సిందేనని అన్నారు.

# నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము... నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

- మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు అదనపు సీపీ (ట్రాఫిక్) విశ్వప్రసాద్ వెల్లడించారు. రేపు ఉదయం తొమ్మిది గంటల నుంచి బేగంపేట, హెచ్‌పీఎస్, పీఎన్‌టీ జంక్షన్, రసూల్‌పురా, సీటీవో ప్లాజా, టివోలీ, కారా నా, తిరుమలగిరి, లోతుకుంట, బొల్లారం రాష్ట్రపతి నిలయం ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందని తెలిపారు.నిన్న బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక, అటవీ, విద్యుత్, తదితర శాఖల ఏర్పాట్లపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్ష నిర్వహించారు. రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా భద్రతా ఏర్పాట్లు, బందోబస్తును పర్యవేక్షించాలన్నారు. అనంతరం రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన 8 రాష్ట్రాలకు సంబంధించిన స్టాళ్లను, 4 ఫుడ్ కోర్టులను, మీడియా సెంటర్‌ను, ఇతర స్టాల్స్‌ను పరిశీలించారు.

# ప్రతి ఒక్కరూ తిరుమల నిబంధనలను పాటించాల్సిందే

- మొదటి పేజీ తరువాయి

భక్తుల మనోభావాలను పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం ఎప్పుడూ అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని చెప్పారు. తిరుమల దర్శనానికి వెళ్లే ప్రతి భక్తుడు అత్యంత నియమనిష్ఠలతో, శ్రద్ధాసక్తులతో స్వామివారిని కొలుస్తారని అన్నారు.భక్తులు అత్యంత పవిత్రంగా భావించే ఈ క్షేత్ర పవిత్రతను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ ఆలయ నియమాలను, ఆగమశాస్త్ర ఆచారాలను, టీటీడీ నిబంధనలను తప్పక పాటించాలని కోరుతున్నానని అన్నారు. భక్తుల మనోభావాలకు, ఆలయ ఆచారాలకు భిన్నంగా ఎవరూ వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేస్తున్నానని చెప్పారు. 'ఓం నమో! శ్రీ వెంకటేశాయ నమః' అని ట్వీట్ చేశారు.మరోవైపు, జగన్ తన తిరుమల పర్యటనను రద్దు చేసుకున్నారు. కాసేపట్లో ఆయన మీడియా ముందుకు రానున్నారు.

# కేరళలో రెండో మంకీ పాక్స్ కేసు నమోదు... దేశంలో మూడోది

- మొదటి పేజీ తరువాయి

తేలిందని తెలిపారు. ప్రస్తుతం అతడి పరిస్థితి నిలకడగా ఉందని తెలిపింది. కేరళలో ఇది రెండో కేసు. భారత దేశంలో మాత్రం ఇది మూడో కేసు. సెప్టెంబర్ 9న తొలి మంకీ పాక్స్ కేసు నమోదయింది. అంతకుముందు, సెప్టెంబర్ 18న యూఏఈ నుంచి మలప్పురానికి వచ్చిన వ్యక్తికి మంకీ పాక్స్ నిర్ధారణ అయినట్టు ఆరోగ్య శాఖ ధృవీకరించింది.

ప్రపంచవ్యాప్తంగా చూస్తే... 122 దేశాల్లో 99,518 మంకీ పాక్స్ కేసులు నమోదయినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. మంకీ పాక్స్ ఆఫ్రికా దేశాల్లో విస్తృతంగా వ్యాప్తిస్తుండటంతో అక్కడ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించారు.ఈ నేపథ్యంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మన దేశంలో పలు మార్గదర్శకాలను జారీ చేసింది.

# వరద బాధితుల సహాయార్థం వెంగమాంబ సేవా సమితి 6 లక్షల 10 వేలు విరాళం



**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 27**

విజయవాడ నగరాన్ని ఇటీవల వరదలు ముంచెత్తడంతో నిరాశ్రయులైన ప్రజలకు వెంగమాంబ సేవా సమితి డొంక రోడ్డు వారు మానవతా దృక్పథంతో శుక్రవారం ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు కు 6 లక్షల 10 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. సేవా దృక్పథం కలిగిన వెంగమాంబ సేవా సమితి డొంక రోడ్డు వారిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందిం చారు. గుర్రం వెంకటేశ్వర్లు, మాదాల శ్రీనివాసరావు, కల్లూరి రమణయ్య, సోమినేని శ్రీను, బత్తిన ప్రసాద్, తిరివీధి రమణయ్య (కరణం), తదితరులు విరాళం అందజేశారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు పల్నాడు తిరుపతి
బాపట్ల | ప్రకాశం | నెల్లూరు




## పుల్లల చెరువు మండలంలో మెడికల్ మాయాజాలం పట్టించుకోని అధికారులు..
## మెడికల్ షాపులలో నకిలీ మందులు విక్రయాలు
## మామూలు మత్తులో జిల్లా అధికారులు
## దుకాణాలలో కొరవడిన నిఘా -ఫార్మాసిస్టులు ఎక్కడ..?




**పుల్లల చెరువు పెన్ పవర్ సెప్టెంబర్ 27**

పుల్లల చెరువు మండలంలో డ్రగ్ మాఫియా దందా కొనసాగుతోంది. అధికారులు పట్టించుకోకపోవడంతో డ్రగ్ మాఫియా ఆగడాలకు అడ్డు,అదుపూ లేకుండా పోయిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.నకిలీ మెడికల్ దుకాణాలకు మందులు సరఫరా అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. అయినా సంబంధిత అధికారులు తనిఖీలు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. నకిలీ మందులతో డ్రగ్ డీలర్లు దుకాణదారులు సొమ్ము చేసుకుంటుండగా అధికారులు లంచాల మత్తులో మునిగి తేలుతున్నాట్లు విమర్శలు ఉన్నాయి.అభం శుభం తెలియని రోగులు తమ ఆరోగ్యాలతో పాటు జేబులను గుల్ల చేసుకుంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సదరు డ్రగ్ డీలర్లు దుకాణదారులు పై చర్యలు తీసుకొని రోగులని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

**ఫార్మాసిస్తులు ఎక్కడ?**

నిబంధన ప్రకారం మెడికల్ షాపుల్లో ఫార్మసిస్టులు ఉండాలి వారి పేరు పైనే దుకాణం లైసెన్స్ ఉండటంతో పాటు వారి చేతుల మీద గానే మందులు విక్రయించాలి కానీ పుల్లల చెరువు మండలంలో ఉన్న ఏ ఒక్క దుకాణంలోనూ ఫార్మాసిస్టులు జాడ కనిపించడం లేదు పైగా తెలిసి తెలియని పరిజ్ఞానం ఉన్న వారితో మందులు వ్యాపారం చేస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఆస్పత్రిలో వైద్యులు చేసే వైద్యాన్ని సైతం పలు మెడికల్ దుకాణాల్లో కాని చేస్తున్నారని ప్రజల నుంచి ఫిర్యాదులు ఉన్నప్పటికీ పట్టించుకునే అధికారులు లేకపోవడం నిజంగా శోచనీయం.

**ఓ మెడికల్ షాపు..ఓ డాక్టర్...:** తక్కువ పెట్టుబడి ఎక్కువ ఆదాయంగా మారిన మెడికల్ రంగంలో ,ఒక ఫార్మసి సర్టిఫికేట్ అద్దెకు తెచ్చుకుని మెడికల్ షాపు పెట్టుకుని అనుబంధంగా ఒక డాక్టరును నియమించుకుంటు సరిక్రోత్త వ్యాపారానికి తెరలేపుతున్నారు.గ్రామీణ ప్రాంత రోగుల అవస్దలనే అవకాశంగా మార్చుకుని ఇష్టానురీతిగా మెడికల్ షాపులు దర్శనమిస్తున్నాయి.డి యం హెచ్ ఓ తనిఖీలు జిల్లా మారు మూల ప్రాంతమైన పుల్లలచెరువు మండలంలో లేకపోవడంతో మెడికల్ దంధా మూడు కంపెని మాత్రలు ఆరు జెనరిక్ టానిక్ లుగా కోనసాగుతున్నాయి.ఇప్పటికైన రోగుల ఆరోగ్యాలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## యర్రగొండపాలెం సినిమా హాలులో
# డిష్యుం...డిష్యుం
### సినిమా తరహాలో ముష్టియుద్దానికి దిగిన ఎన్టీఆర్ అభిమానులు
### ఒకరికి తలపై తీవ్ర గాయాలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స



**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టంబర్ 27**

సిని తారల అభిమానం పిచ్చేక్కిస్తుందని,ఆ హిరోల మోజులో యువత దేనికైన సిద్దం అంటు తమ అభిమాన హిరో సినిమా రిలీజు రోజు నానా హంగామా చేయడం తెలిసిందే.అయితే జూనియర్ ఎన్టీఆర్ నటించిన దేవర సినిమా శుక్రవారం రిలిజు కావడం పట్టణంలో బెనిఫిట్ షో వేయడంతొ అభిమానులు కిక్కిరిసారు. ఈ నేపధ్యంలో అభిమానుల మధ్య ఏం జరిగిందో గాని చిన్నపాటి ఘర్షన చోటుచేసుకుని ఒకరిపై ఒకరు దాడులు చేసుకుని చివరికి తలలు పగిలేవరకు వెళ్ళింది.వివరాల మేరకు శుక్రవారం దేవర సినిమా బెనిఫిట్ షో ను తెల్లవారు జామున స్దానిక లక్ష్మివెంకటేశ్వర ధియోటర్లో ప్రదర్శించడం జరిగింది.సినిమా ప్రారంభం ముందుగానే ధియోటర్లో రెండు పోట్టేళ్ళను బలి ఇచ్చారు .ఆ తదుపరి విరామం సమయంలో అభిమానుల మధ్య మాటల యుద్దం జరిగి తోపులాట చోటుచేసుకుంది.ఈ సంఘటనలో డాల్డాశ్రీను అనే అభిమానిపై దాడి జరగడంతొ డాల్డశ్రీనుకు తలపై తీవ్రగాయలై మూడు కుట్లు పడటంతొ స్దానిక ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పోందాడు.విషయం తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని సర్దిచెప్పారు.సినిమా హాలులో జరిగిన సంఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

## క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలపై
# అధికారులు దృష్టి సారించాలి






**బ్యూరో పెన్ పవర్,ప్రకాశం సెప్టెంబర్ 27:**

క్షేత్ర స్థాయిలో రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, వ్యవసాయ మరియు దాని అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, వ్యవసాయ, మత్స్య శాఖ, పశు సంవర్ధక శాఖ, ఉద్యాన వన శాఖ, సెరి కల్చర్, మార్కెటింగ్ తదితర శాఖ అధికారులతో సమావేశమై ఆయా శాఖల ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాలు, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను, సాధించిన ప్రగతిపై శాఖల వారీగా సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా సంబంధిత శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు, లక్ష్యాలను, పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు ఆ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. పక్షం రోజులకొకసారి వ్యవసాయ మరియు దాని అనుబంధ శాఖల పనితీరును సమీక్షించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ పంట నమోదు, ఈ కేవైసీ వంద శాతం జరిగేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రబీ 2024 కు సంబంధించి ప్రణాళికలు సిద్దం చేసుకోవాలని, క్షేత్ర స్థాయిలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో వుంచుకోవాలన్నారు. జిల్లాలో ఖరీఫ్ 2024 లో 45 వేల సిసిఆర్ సి కార్డులు కౌలు రైతులకు ఇచ్చేలా లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటి వరకు 42,033 కార్డులు జారీచేయడం జరిగిందని, మిగిలిన కార్డులు జారీకి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పొలం బడి కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించడంతో పాటు రైతాంగానికి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏ ప్రాంతంలో ఏ పంట వేసుస్తున్నారు, ఆ పంట సాగులో వారు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులు ఏమిటి తదితర విషయాలతో పూర్తి స్థాయిలో వివరాలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉద్యాన పంటలను ప్రోత్సహించేలా, పంట విస్తీర్ణం పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా లో మత్స్య, పశు సంపద పై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత రైతాంగానికి అవసరమైన సూచనలు సలహాలు ఇస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. రైతు పండించిన పంటకు మార్కెట్ లో గిట్టు బాటు కలిగేలా మార్కెటింగ్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కువ శాతం వర్షాధారం పై పంటలు పడుతున్నందున, జిల్లా డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాస రావు, పశు సంవర్ధక శాఖ జేడి డా. బేబి రాణి, మత్స్య శాఖ జేడి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి గోపి చంద్, ఎపిఎంఐపి పిడి రమణ, జిల్లా సెరికల్చర్ అధికారి సుజయ్ కుమార్, మార్కెటింగ్, ఎపి సీడ్స్ శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలపై కొరవడిన
# అధికారుల పర్యవేక్షణ
### సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది
### ప్రభుత్వం మారినా - మారని సచివాలయ సిబ్బంది పనితీరు

**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 27**





క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందించాల్సిన సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించడం లేదు దీంతో ప్రజలకు అందజేయాల్సిన సేవల్లో జాప్యం చోటు చేసుకుంటుంది. ప్రజలు సచివాలయ సిబ్బంది రాక కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోజు సచివాలయాల్లో అందుబాటులో ఉంటూ ఒక్కొక్కరు ఉదయం, మధ్యాహనం,సాయంత్రం, మూడుసార్లుగా బయోమెట్రిక్ వేలిముద్రలు వేయాల్సి ఉంది కొంతమంది సాకులు చెబుతూ బయటకు వెళ్లి తిరిగి రావడం లేదు మరికొందరు ఎక్కడికి ఏ పనిమీద వెళుతున్నారో ఎప్పుడు వస్తారో కూడా తోటి ఉద్యోగులకు సైతం తెలియడం లేదు. కావలి పట్టణంలోని బుడంగుంట సచివాలయంలో ఉదయం 10,45 అయినా వెల్ఫేరు, ప్లానింగ్, అధికారులు తప్ప మిగతా అధికారులు హాజరుకాని పరిస్థితి ఏర్పడింది. నిత్యం ప్రజలకు ఆదాయం, కుల, మరణ, ధ్రువీకరణ పత్రాలు అవసరమవుతూ ఉంటాయి. రైతులకు పాస్ బుక్కులు, పొలం, ఇతర పత్రాలు దరఖాస్తు చేసుకునేందుకు సచివాలయమే దిక్కు సచివాలయ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహన సమయంలో కూడా పలు సచివాలయాల్లో సిబ్బంది సక్రమంగా అందుబాటులో ఉండరూ అనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**బోర్డు కరువైన ముసునూరు సచివాలయం**

వార్డు, గ్రామ,సచివాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ముసునూరులోని సచివాలయం 2 సచివాలయానికి కనీసం ప్రభుత్వ బోర్డు కరువైంది ఇది సచివాలయమా లేక నివాస గృహమ అర్థం కావడం లేదని ప్రజల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ముసునూరులోని ప్రభుత్వ సచివాలయానికి బోర్డు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.అలాగే సచివాలయాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టి ప్రజలకు సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని పలు వార్డు ప్రజలు కోరుతున్నారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలో పాల్గొన్న కలెక్టర్

**ఒంగోలు పెన్ పవర్ సెప్టెంబర్ 27**

ప్రపంచ వ్యాప్తంగా అన్నీ దేశాలు పర్యాటక రంగం పై ప్రత్యేక దృష్టి సారించడంతో, ఈ రంగం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని,నేడు పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని,విద్యార్థులు ఈ రంగానికి సంబంధించిన నైపుణ్యాన్ని విద్యార్థి దశ నుండే పెంపొందించుకోవాల్సిన అవసరం వుందని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా విద్యార్థులకు సూచించారు.శుక్రవారం ఉదయం ఒంగోలు ఆంధ్ర కేసరి విద్యా కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా పాల్గొని, జ్యోతి ప్రజాల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పర్యాటక రంగం ప్రాధాన్యతను దృష్టిలో వుంచుకొని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు.ఈ రోజు పర్యాటక దినోత్సవాన్ని విద్యార్థుల మద్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అన్నీ దేశాలు పర్యాటక రంగం పై ప్రత్యేక దృష్టి సారించడం తో, ఈ రంగం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. నేడు పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు.ప్రతి విద్యార్ధి తను వున్న ప్రదేశంలో, జిల్లాలో,రాష్ట్రంలో,దేశంలో ఏ ఏ పర్యాటక ప్రదేశాలు వున్నాయి,వాటి విశిష్టత ఏమిటి అనేది తెలుసుకోవడంతో పాటు ఆ ప్రదేశాలకు వెళ్ళి చూడాలన్నారు.పర్యాటక ప్రదేశాల్లో పర్యటించు సంధర్భంలో ఆ ప్రాంత విశేషాలు, భాషా,ఆ ప్రాంత సంస్కృతి వంటి ఎన్నో విషయాలు తెలుకోవడం జరుగుతుందని, తద్వారా వారిలో కమ్యూ




నికేషన్ స్కిల్ పెంపొందదానికి అవకాశం వుంటుందని కలెక్టర్ వివరించారు.ప్రతి విద్యార్ధి ప్రతి రోజు న్యూస్ పేపర్ ను చదివేలా అలవాటు చేసుకోవాలని,దానివలన సమాజంలో జరుగుచున్న విషయాలు ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలుంటుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను ఆమలు చేస్తున్నదని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో నిర్ధేసించుకున్న లక్ష్యాలను సాధించుకోవాలని ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జిల్లాలో కొత్తపట్నం, పాకల బీచ్ లు ప్రాచుర్యం పొందాయని,బైరవకొన, గుండ్ల బ్రహ్మేశ్వరం, నల్లమల తుమ్మల బయలు ముఖ్యమైన ఎన్నో పర్యాటక ప్రదేశాలు, గుండ్లకమ్మ,రామతీర్థ రిజర్వాయర్లు, సింగరాయకొండ, త్రిపురాంతకం,మార్కాపురం దేవాలయాలు మతపరమైన పర్యాటక ప్రదేశాలు వున్నాయని,ఈ పర్యాటక ప్రదేశాలను మరింతగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుం టున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా పర్యాటక శాఖాధికారి శ్రీ బెనర్



మాట్లాడుతూ,పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేలా నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్నీ దేశాలు పర్యాటక దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. వ్యవసాయ రంగం తరువాత ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్న రంగం పర్యాటక రంగమన్నారు.పర్యాటకం మరియు శాంతి అనే థీమ్ తో 2024 ప్రపంచ పర్యాటక దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు.ప్రకాశం జిల్లాలో చారిత్రిక దేవాలయాలు, స్మారక చిహ్నాలు,బీచ్ లు, రిజర్వాయర్లు, పర్యావరణ పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, వీటిని పర్యాటక ప్రదేశాలుగా మరింతగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆర్.ఐ.ఓ శ్రీ సైమన్ విక్టర్, జిల్లా యూత్ కో ఆర్డినేటర్ శ్రీ కమల్ సా,స్టెప్ మేనేజర్ శ్రీ శ్రీమన్నారాయణ,ఆంధ్ర కేసరి విద్యా కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీమతి విజయలక్ష్మి తదితరులు మాట్లాడుతూ,పర్యాటక రంగ ప్రాధాన్యతను,అవసరాలను వివరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్,ఆంధ్ర కేసరి విద్యా కేంద్రం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి సబ్ రిజిస్ట్రార్‌గా నీరజ

**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 27**



పొదిలి సబ్ రిజిస్ట్రార్ గా వి నీరజ నియమితులయ్యారు ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఆమె పొదిలి సబ్ రిజిస్ట్రార్ గా నియమింపబడ్డారు ఈ మేరకు ఆమె శుక్రవారం నాడు తన ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ నీరజను కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకొని, తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పొదిలి వెంకటేశ్వర ఆలయంలో క్షీరాభిషేకం

### పాల్గొన్న గునుపూడి భాస్కర్, మాధవి దంపతులు



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 27**

తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన లడ్డు లో కల్తీ అపరాధానికి ప్రాయశ్చిత్తంగా శుక్రవారం నాడు పొదిలిలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో క్షీరాభిషేకం నిర్వహించారు పట్టణంలోని శ్రావణి ఎస్టేట్లో గల వెంకటేశ్వర దేవాలయంలో జరిగిన క్షీరాభిషేకం కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాధవి దంపతులు, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు ముందుగా స్థానిక అమ్మవారి శాల నుండి పెద్ద బస్టాండ్ సెంటర్ మీదుగా పెద్ద ఎత్తున భక్తులు మేళతాళాలతో కలశాల ఊరేగింపుతో వెంకటేశ్వర స్వామి ఆలయం వద్దకు చేరుకున్నారు అనంతరం క్షీరాభిషేకం కార్యక్రమాన్ని వేద పండితుల వేద మంత్రోచ్ఛాల మధ్య శాస్త్రోత్తంగా నిర్వహించారు.

## గార్ల పేట హై స్కూల్ విద్యార్థినులు జిల్లా కబాడీకి ఎంపిక



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 27**

మరిపూడి మండలంలోని గార్ల పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ఇరువురు విద్యార్థినులు జిల్లా కబాడీ జట్టుకు ఎంపికయ్యారు సింగరాయకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్ సెలక్షన్ పోటీల్లో గార్లపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 9వ తరగతి విద్యార్థినులు దేవరపు సౌమ్య అండర్ 14 విభాగంలోనూ, గంగిరెడ్డి పావని అండర్ 17 విభాగంలోనూ ప్రకాశం జిల్లా కబాడీ టీంకు ఎంపికయ్యారు ఇరువురు విద్యార్థినులు తమ ప్రతిభను చూపి జిల్లా కబాడీ జట్టులో స్థానం సంపాదించేందుకు కృషిచేసిన వ్యాయామ ఉపాధ్యాయురాలు తాళ్లూరి రమాదేవిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి భిక్షాలు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఎస్ ఎం సి చైర్మన్ వి మురళి బాబు తదితరులు ప్రత్యేకంగా అభినందించారు

## వడ్డెర్ల మహాసభ బ్రోచర్ల ఆవిష్కరణ

### వడ్డెర్ల సంఘం నాయకులు తురక వెంకట శేఖర్



**పెన్ పవర్ ,కంభం సెప్టెంబర్ 27:**

కంభం పట్టణానికి చెందిన వడ్డెర్ల సంఘం నాయకులు డాక్టర్ బత్తుల సంజీవ రాయుడు దేరంగుల నరసింహామూర్తి తురక వెంకట శేఖర్ వేముల రాజు పలువురు శుక్రవారం గిద్దలూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ దేవల వెంకట దాస్ మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో వడ్డెర్ల మహాసభ బ్రోచర్లను విడుదల చేశారు. వచ్చే ఏడాది జనవరి 11న తుమ్మల పల్లె కళాక్షేత్రంలో విజయవాడ నందు మహాసభలు జరుగుతాయి అన్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి ఇంకా మంత్రులు హాజరు కానున్నారని తెలిపారు. మా సంఘం తరఫున ప్రచార కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అందులో భాగంగా మున్సిపల్ చైర్మన్ తో ముందుగా బ్రోచర్లను విడుదల చేయడం జరిగిందన్నారు .కావున వడ్డెర సంఘం నాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## ఎంపీటీసీల సమస్యల పరిష్కార సమావేశానికి హాజరవ్వాలి

**పుల్లల చెరువు పెన్ పవర్ సెప్టెంబర్ 27**



ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఎంపీటీసీల సమస్యల పై రాష్ట్ర స్థానిక సంస్థల అధ్యక్షుడు వైభీ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఎంపీటీసీల సమస్య పరిష్కార వేదిక వచ్చే నెల అక్టోబర్ ఒకటో తేదీన ఒంగోలు మల్లయ్య లింగం భవన్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర 11 గంటలకు ఎంపిటిసి సమస్యల పరిష్కార వేదిక జరుగుతుందనీ పుల్లల చెరువు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో వైఎస్ఆర్ సీపీ మండల విప్ లింగంగుంట్ల రాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఎంపికైన ఎంపీటీసీలకి ఎటువంటి ప్రాధాన్యత లేదని, ఏ ప్రభుత్వం వచ్చిన అత్యవసర సమా వేశాలు అయితేనో,తీర్మానాలు ఆమోదం పొందడానికి చేతులెత్తుంచుకోనీ పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆ సమావేశనికి వచ్చిన ఎంపీటీసీలకు టీ స్నాక్స్ ఇచ్చి పంపించడం తప్ప ఎంపిటిసి సభ్యులకు వరిగేదేమీ లేదని ఆయన అన్నారు.గత ఎలక్షన్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంపీటీసీలకి గౌరవ వేతనం పదిహేను వేల రూపాయలు ఇస్తామని చెప్పి ప్రకటించడం జరిగిందనీ, ఆ హామీని నిల బెట్టుకోవాలని ఆయన కోరారు.మండల పరిషత్ ఆఫీసులలో ఎంపీటీసీలకు వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.ఎంపీటీసీలు వేచి ఉండటానికి మండల పరిషత్ కార్యాల యంలో ఒక రూమ్ కూడా లేని పరిస్థితి. ముఖ్యంగా మహిళ ఎంపీటీసీల ఇబ్బందులు చెప్పతరం కాదని అన్నారు.ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీటీసీలను భాగస్వాములు చేయాలి. అదేవిధంగా ఎన్ ఆర్ ఈ జిఎస్ కు సంబంధించిన పనుల గుర్తింపులైతేనేమి, పార్టీలకతీతంగా ప్రతి ఎంపీటీసీ సభ్యుడుకి తగిన గౌరవం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రకాశం జిల్లాలో ఎంపీటీసీ సభ్యులకి జరుగుతున్న అవమానాలు, అన్యాయాల పై అక్టోబర్ ఒకటో తేదిన ఒంగోలులో ప్రతీ ఎంపీటీసీ గలమెత్తాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి పుల్లల చెరువు మండలంలోని ప్రతి ఎంపీటీసీ సభ్యులు ఒంగోలులో జరిగే సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జూనియర్ లైన్ మెన్ మృతి



**బేస్తవారిపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 27:**

గత 15 రోజుల క్రితం బెస్తవారిపేట జంక్షన్ లో ఆటో మోటార్ సైకిల్ ను ది కొనడంతో బెస్తవారిపేటలో జూనియర్ లైన్మెన్ గా పనిచేస్తున్న అశోక్ తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం నరసరావుపేటలోని ఓ ప్రైవేట్ వైద్య శాలకు తీసుకుపోవడం జరిగింది.సుమారు పదిహేను రోజుల పాటు నరసరావుపేటలో నీ ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్సలు పొంది ఇటీవలే డిశ్చార్జి అయ్యారు. ఇంటికి వచ్చిన మూడవ రోజు దురదృష్టవశాత్తు శు క్రవారం ఉదయం అకస్మాత్తుగా మరణించాడు. మరణించిన జూనియర్ లైన్ మెన్ అశోక్ ను పోస్టుమార్టం నిమిత్తం కంభం ఏరియా ప్రభుత్వ వైద్యాశాలకు తరలించారు.ఈ సంఘటనతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు. మృతుని అశోక్ స్వగ్రామం కంభం మండలం చిన్న కంభం గ్రామం,ఇతనికి భార్య,ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా కొమరోలులో సైకిల్ ర్యాలీ

### కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో చదువుతున్న ఎన్సిసి కేడర్ లతో సైకిల్ ర్యాలీ

### *34( ఏ)బీఎన్ ఎన్సిసి ఒంగోలు కో లెఫ్టినెంట్ కల్నల్ మోహన్ సాబ్ ఆదేశాల మేరకు సైకిల్ ర్యాలీ*

### పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం పై నినాదాలు చేస్తూ అవగాహన కల్పించిన విద్యార్థులు

**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 27**




స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో చదువుతున్న ఎన్సిసి కేడర్ విద్యార్థులు పట్టణంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు .34 (ఏ) బివిన్ ఎన్సిసి ఒంగోలు కో లెఫ్టినెంట్ కర్నల్ మోహన్ సాబ్ ఆదేశాల మేరకు కొమరోలు ప్రభుత్వ హైస్కూలు ఎన్సిసి ఆఫీసర్ కదిరి విజయకుమార్ ఆధ్వర్యంలో ఎన్సిసి కేడర్ విద్యార్థులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు .సైకిల్ ర్యాలీని ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్ అశ్విని కుమార్ ప్రారంభించారు .ప్రభుత్వ హైస్కూల్ నుంచి ప్రారంభమైన సైకిల్ ర్యాలీ కొమరోలు పట్టణంలోని పలు వీధుల మీదుగా సాగింది. ఆ సందర్భంగా




విద్యార్థులు ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ నినాదాలు చేశారు. . కొమరోలు లోని ఆంజనేయస్వామి ఆలయ కూడలిలో ఎన్సిసి కేడర్ మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు .ఆ సందర్భంగా ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు అశ్విని కుమార్ మాట్లాడుతూ, స్వచ్ఛతాయే నిజమైన సేవ అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని, అందువలన ప్రజలు కూడా తమ వంతుగా పరిసరాల పరిశుభ్రతకు ,ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేయాలని కోరారు. పరిసరాల పరిశుభ్రతతో మంచి ఆరోగ్యం కలుగుతుందని ,పారిశుధ్య లోపంతో అనేక అనారోగ్య సమస్యలు ఏర్పడగలవని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎన్సిసి లీడర్ ప్రభుత్వ హైస్కూల్ పరిసర ప్రాంతాలలో పెరిగి ఉన్న చిల్ల చెట్ల మొక్కలను తొలగించారు. ఆ కార్యక్రమంలో ప్రభుత్వ హైస్కూలు గణిత ఉపాధ్యాయుడు శ్రీనివాస ప్రసాద్ ,యోగా శిక్షకులు ఈశ్వర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఉపాధ్యాయులకు రూ 1లక్షా 4 వేలు పంపిణీ




**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 27**

భట్టిప్రోలు మండలం, పెసర్లంక(పెదలంక) గ్రామములోని"స్వాతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు, ఇటీవల వరదలకు ఆర్థికంగా నష్టపోయిన 26 మంది ప్రైవేట్ ఉపాధ్యాయులకు,ఒక్కొక్క ఉపాధ్యాయునికి నాలుగు వేల రూపాయల చొప్పున,రూ 1 లక్ష 4 వేలను అప్పుస్మా బాపట్ల జిల్లా కమిటీ వారి సహకారంతో, కర్నూలు జిల్లా,డోన్ నందలి"శ్రీసుధా విద్యా సంస్థల అధినేత" సుధాకర్"చే ఆర్థిక సహాయం అందించడం జరిగినది.ఈ కార్యక్రమములో అపుస్మ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఎం వి రావు,ఉపాధ్యక్షులు అంజి రెడ్డి,సెక్రటరీ ఎస్ రవిశంకర్,ట్రెజరర్ వేల్పూరి నాగేశ్వరరావు,ఈసీ మెంబర్ హయగ్రీవ చారి,ఇతర కరస్పాండెంట్ మిత్రులు పాల్గొనడం జరిగినది.

## స్వచ్ఛ పొన్నూరుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి




**పొన్నూరు. పెన్ పవర్. సెప్టెంబర్ 27**

పట్టణంలోని 31 వార్డులలో సకాలంలో చెత్తచెదారాలను తొలగించి, ప్రజలకు ఆరోగ్య కరమైన వాతావరణాన్ని అందించడంలో అందరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ ఎం. రమేష్ బాబు అన్నారు. స్వచ్ఛత హీ సేవ క్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులు ఆలయ ప్రాంగణాన్ని శు భ్రపరిచారు. ముందుగా పట్టణంలోని ఐదో వార్డులో మున్సిపల్ కమిషనర్ పర్యటించి ఆక్రమణలకు గురైన డ్రెయిన్లను పరిశీలించారు. కాలువలను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని వ్యాపారులను హెచ్చరించారు. వార్డులలో నిరంతరం పరి శుభ్రతను పాటించాలన్నారు. కార్మికుల ఆరోగ్యభ ద్రత, వారికి కావలసిన సౌకర్యాలు అందించ నున్నట్లు తెలిపారు. స్వచ్ఛతను ఒక జీవన విధానంగా భావించి ముందుకు సాగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో వ్యాసరచన పోటీలు

### -విజేతలకు బహుమతి ప్రధానం

**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 27**




స్వర్ణాంధ్రప్రదేశ్-2047 మండల స్థాయి వక్తృత్వ,వ్యాసరచన పోటీలను భట్టిప్రోలు మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె అరుణ కుమారి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి ఎన్ దేవరాజ్ మాట్లాడాతూ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు విద్యార్థుల యొక్క సలహాలు, సూచనలు స్వర్ణాంధ్ర -2047 అనే అంశం మీద నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులకు వారి భవిష్యత్తు కోసం ఆంధ్ర ప్రదేశ్ ను, భారతదేశాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలి అనే అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ పోటీలలో విజేతలు గాని నిలిచినవారు.

**వ్యాసరచన పోటీలు విజేతలు:**

వి మధు నాగ శ్రీవల్లి(సూరేపల్లి) యస్ మేఘన(పెసర్లంక), జి వర్షిణి(వెల్లటూరు), వక్తృత్వ పోటీలలో గెలుపొందిన వారు, ఎస్ నవ్య(సూరేపల్లి) జి వర్షిణి(వెల్లటూరు), వి మధునాగశ్రీవల్లి (సూరేపల్లి)లు గెలుపొందారని తెలిపారు.పోటీలకు న్యాయ నిర్ణేతలుగా గుర్రం మురళీ మోహన్,కె శివరామకృష్ణలు వ్యవహరించారు.

# ఎమ్మెల్యేకు 93,396 విరాళాలు అందజేత





**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 27**

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపుతో విజయవాడ వరద బాధితులకు తమవంతుగా పలువురు సాయంచేస్తూ దాతృత్వం చాటుకుంటున్నారు. టిఆర్ఆర్ జూనియర్ కాలేజీ అధ్యాపకులు విద్యార్థులు కలిసి 48, 396 చెక్కును ప్రిన్సిపాల్ ఓరుగంటి వెంకటేశ్వరరావు సుబ్బారావు అధ్యాపకు బృందం వరద బాధితుల సహాయార్థం ఎమ్మెల్యే కి అందజేశారు. బద్దిపూడి గ్రామానికి చెందిన సివిల్ కాంట్రాక్టర్ చేజర్ల శ్రీనివాసులు రెడ్డి - 10,000, కందుకూరు పట్టణానికి చెందిన పిరతల బాలాజీ -10,000, పువ్వాడి రమేష్ 5,000 పువ్వాడి నరసింగరావు 5,000 మాదాల మాల్యాద్రి 5,000 మాదాల నరసింగరావు 5000 గనిపినేని వెంకటరావు 5,000 శనివారం ఎమ్మెల్యే నాగేశ్వరరావు కి తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో అందించారు.మొత్తంగా ఈ రోజు 93,396 విరాళాలను దాతలు అందజేయడం జరిగింది. వీరందరినీ ఎమ్మెల్యే నాగేశ్వరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య పాల్గొన్నారు.

## వై.వీ.యూ స్పోర్ట్స్ బోర్డు ఎక్స్పర్ట్ మెంబర్ గా డాక్టర్ దేవీ ప్రసాద్

**అభినందనలు తెలిపిన సహచర మిత్రులు**



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 27:**

వైఎస్సార్ కడప జిల్లాలో ఏర్పాటు చేయబడిన యోగి వేమన యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ బోర్డునకు ఎక్స్పర్ట్ మెంబర్ గా ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్, హెచ్.ఓ.డి.డాక్టర్ ఐ. దేవీ వరప్రసాద్ ను నియమిస్తూ వై.వి.యూ. స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డాక్టర్ కే.రామ సుబ్బారెడ్డి ఉత్తర్వులను జారీ చేశారు. అక్టోబర్ 1వ తేదీన ఉదయం 11.30 గంటలకు, వై.వి.యూ. ఉప కులపతి ప్రొఫెసర్ కె.కృష్ణా రెడ్డి ఆద్వర్యంలో స్థానిక వైస్ ఛాన్సలర్ ఛాంబర్ నందు జరిగే ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని ఆయన తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సమావేశంలో 2024 - 25 విద్యా సంవత్సరానికి సంబంధించి స్పోర్ట్స్ విధానాలను అభివృద్ధి పరచడం, ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్స్, ఇంటర్ కాలిజియేట్ టోర్న మెంట్స్ నిర్వహణ, ఖేలో ఇండియా పోటీల నిర్వహణ తదితర అంశాల గురించి ఈ సమావేశంలో చర్చించ నున్నారు.ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం, ఆంధ్ర కేసరి యూనివర్శిటీ లలో సుధీర్ఘ అనుభవం కలిగిన డాక్టర్ ఐ.దేవీ వర ప్రసాద్ వై.వీ.యూ.స్పోర్ట్స్ బోర్డు ఎక్స్పర్ట్ మెంబర్ గా ఎంపిక కావడం పట్ల డాక్టర్ దేవీ వర ప్రసాద్ కు ఆయన సహచర మిత్రులు, శ్రేయోభిలాషులు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

## పత్తికొండ సెక్టర్లో ఘనంగా పోషణ మాసోత్సవం

**పలమనేరు సెప్టెంబరు 27,(పెన్ పవర్):**

పలమనేరు ప్రాజెక్ట్ పరిధిలోని గంగవరం మండలం పత్తికొండ సెక్టార్ నందు శుక్రవారం పోషణ మాసోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు పోషకాహారం మరియు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు.అలాగే భేటీ బచావో-భేటీ పడావో గురించి కూడా వివరించారు.అనంతరం ర్యాలీ నిర్వహించారు.ఇందులో సూపర్ వైజర్ సునీత,ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర రెడ్డి,పత్తికొండ అంగన్వాడీ మంజు భార్గవి మరియు ఇతర అంగన్వాడీ కార్యకర్తలు,విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# కావలి సబ్ రిజిస్టర్‌గా సుమలత రెడ్డి

## బాధ్యతలు స్వీకరణ పై ఆ శాఖలో చర్చలు

కావలి పెన్ పవర్, సెప్టెంబర్ 27: స్టాంప్ అండ్ రిజిస్ట్రేషను బదిలీ భాగంగా సూళ్లూరుపేట సబ్ రిజిస్టర్ గా పనిచేయుచున్న సద్ద సుమలత రెడ్డి బదిలీపై కావలికి వచ్చారు. ఆమె తొలిత ఉపాధ్యాయునిగా తరువాత కార్మిక శాఖలో ఉద్యోగిగా విధులు నిర్వహించారు. అనంతరం 2015లో గ్రూప్ 2 పరీక్షలలో సబ్ రిజిస్టర్ గా ఎంపికై గుంటూరు జిల్లా నల్లపాడు సబ్ రిజిస్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఆమె స్వగ్రామం నెల్లూరు జిల్లా ఆత్మకూరు కావడంతో నెల్లూరు జిల్లాలోని పనిచేయాలని లక్ష్యంతో సూళ్లూరుపేటకు బదిలీపై వెళ్లారు. ఆమె నల్లపాడు లో గ్రేడ్ ఏ అధికారినిగా తరువాత సూళ్లూరుపేటలో బి గ్రేడ్ అధికారునిగా విధులు నిర్వహించారు. గ్రేడ్ ఏ అధికారిగా కావలికి బదిలీపై రావడం ఈమె బదిలీ వివాదాస్పదమైంది. గ్రేట్ "బి" గా పనిచేసిన అధికారులు గ్రేడ్ "సి" కి మాత్రమే వెళ్లాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ ఆమె" బి" గ్రేడ్ నుండి" సీ" గ్రేడ్ కు రావాలి, అయితే" ఏ" గ్రేడ్ కు అధికారిగా రావడం స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలో ఈమె బదిలీ చర్చనీయాంశమైంది. ఆమె కావలికి బదిలీపై రావడం కోసం పలువురు అధికారులను ప్రలోభ పెట్టినట్లు విశ్వసనియ సమాచారం. ఆమె కావలిలో అధికారిని గా బాధ్యతలు చేపట్టడంలో రాజకీయ కోణం కూడా దాగి ఉన్నట్లు పలు



అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఆమె పనిచేసిన చోట్ల ఆమెకు కార్యాలయ సిబ్బందితో నగదు లావాదేవీలలోకొంత తేడాలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

# షూరిటీ లేని పేద ఖైదీలకు ప్రభుత్వ సహాయం



**బ్యూరో పెన్ పవర్ ప్రకాశం, సెప్టెంబర్ 27**

బెయిలు వచ్చినా షూరిటీ లేక ఇబ్బంది పడుతున్న పేద ఖైదీలకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా చెప్పారు. శుక్రవారం ప్రకాశం భవనంలో ఆమె అధ్యక్షతన జిల్లా ఎంపవర్మెంట్ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా జైలులోని ఖైదీలు, వారి కేసుల స్థితిగతులు, బెయిలు, తదితర అంశాలపై సమీక్షించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం 210 మంది ఖైదీలు ఉన్నారని, 198 మంది విచారణ ఖైదీలు ఉన్నారని ఈ కమిటీ కన్వీనర్ మరియు జిల్లా జైలు సూపరింటెండెంట్ పి.వరుణారెడ్డి ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. వివిధ కేసులలో బెయిల్ మంజూరు అయినా దానికి తగిన షూరిటీ లభించక ముగ్గురు పేద ఖైదీలు జైలులోనే ఉంటున్నారని వరుణారెడ్డి చెప్పారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ నిజంగా వారు పేదలో కాదో విచారణ చేయాలని జిల్లా ప్రొబేషన్ అధికారిని ఆదేశించారు. నిజంగా పేదలైతే వారు బెయిల్ ద్వారా విడుదల అయ్యేలా అవసరమైన సహాయము ప్రభుత్వం తరఫున అందేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.దీనా, జిల్లా ప్రొబేషన్ అధికారి పి.బాల ప్రభాకర్, పోలీసు శాఖ తరఫున ఐ.టీ. కోర్ ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ, జిల్లా జైలర్ వి.రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# లెగ్ ఆపరేటింగ్ వాటర్ టాప్





**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 27**

కరోనా ప్రభావంతో సామాజికంగా స్వచ్ఛత మీద పెరిగిన నేపథ్యంలో నీటి ట్యాప్ లను చేతితో కాకుండా (లెగ్ ఆపరేటింగ్ రెసిప్రో కౌంటింగ్ వాషింగ్ హెడ్స్) కాలితో కింద తొక్కితే నీరు వచ్చేలా ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ పరిశోధనా విభాగం డీన్ డాక్టర్ ఎం.లక్ష్మణరావు కాలేజీ అకడమిక్ ఇన్ చార్జి ఎస్.ఎన్.మీరావలి మరో ఇద్దరు విద్యార్థులు రూపకల్పన చేశారు. ఒక్కో ట్యాప్ వ్యయం 500 రూపాయల లోపు ఉండేలా చేసి పేదవారికి సైతం అందుబాటులోకి తెచ్చేలా ప్రణాళిక రూపొందించామని వారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫుట్ స్టెప్ తో అవసరమైన మేరకు నీరు పొందవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆర్.మౌనిషా, కే.వెంకటేష్ రెండవ సంవత్సరం ట్రిపుల్ ఈ విద్యార్థులు బాగా స్వామ్య లయ్యారని. కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ లు వెల్లడించారు. యు.జి.సి. అరత ఉన్న ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ జర్నల్ లో ప్రచురణకు అర్హత సాధించిందని డీన్ డాక్టర్ లక్ష్మణరావు తెలిపారు. దీనికి భారత ప్రభుత్వ వాణిజ్య,పారిశ్రామిక విభాగం నుండి పేటెంట్ హక్కులను కూడా పొందినట్లు డిన్ వెల్లడించారు.

# అర్ధరాత్రి దేవర హంగామా

## ఎన్టీఆర్ ఫ్యాన్స్ సందడి

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 27**

కందుకూరు పట్టణంలోని ప్రశాంతి థియేటర్ వద్ద జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ శుక్రవారం అర్ధరాత్రి సందడి చేశారు. ఎన్టీఆర్ నటించిన దేవర సినిమా విడుదల సందర్భంగా అర్ధరాత్రి 1 గంటకి బెనిఫిట్ షో వేశారు. ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ థియేటర్ వద్ద హంగామా చేశారు. బాణసంచా పేల్చి ఎన్టీఆర్ సీఎం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బాణసంచా సందడికి అర్ధరాత్రి పట్టణం ఒకసారి ఉలిక్కిపడింది. ఫ్యాన్స్ ఎక్కువగా రావడంతో పోలీసులు అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతా చర్యలు చేపట్టారు. అర్ధరాత్రి ఒంటిగంటకు సినిమా వేసినప్పటికీ థియేటర్లో కుర్చీలు ఫుల్ కావడంతో సరిపోక నుంచొని మరి సినిమాను





అభిమానులు వీక్షించారు. సినిమా ప్రారంభం నుంచి ముగింపు వరకు అభిమానులు కేకలతో థియేటర్ దద్దరిల్లిపోయింది. అర్ధరాత్రి సినిమా వేసినప్పటికీ థియేటర్ హౌస్ ఫుల్ కావడంతో జూనియర్ ఎన్టీఆర్ స్టామినా మరోసారి అర్థమయింది. అయినప్పటికీ వారి ఆనందాన్ని అడ్డుకోలేకపోయారు. అనంతరం సినిమా బ్లాక్ బస్టర్ అంటూ నినాదాలు చేస్తూ సందడి చేశారు.

# భూ సేకరణ పనులను త్వరగా పూర్తి చేయాలి





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 27**

జిల్లాలో నుంచి వెళ్తున్న జాతీయ రహదారులు, ప్రతిపాదిత రైల్వే మార్గాలకు పెండింగ్ భూసేకరణ పనులను త్వరగా పూర్తిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆదేశించారు. ఈ పనులకు సంబంధించిన అధికారులతో శుక్రవారం ఆయన ప్రకాశం భవనంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే మార్గంతో పాటు 565, 544(డీ), 544(జీ), 216, 765, 167(బీ) జాతీయ రహదారులను సంబంధించిన పెండింగ్ భూ సేకరణ పనుల వివరాలను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పునరావాసము, పెండింగ్లో ఉన్న నష్టపరిహారము, కోర్టు కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని ఆయన దిశా నిర్దేశము చేశారు.ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, కనిగిరి ఆర్డిఓ జాన్ ఇర్విన్, ఒంగోలు ఆర్డిఓ సుబ్బారెడ్డి, జాతీయ రహదారులు, రైల్వే శాఖ అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దారులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి చిరునామా యోగా షణ్ముఖ శివచంద్ర



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 27:**

ఆధునిక ప్రపంచంలో యోగా ఆరోగ్యానికి చిరునామా అని హైదరాబాద్ కు చెందిన యోగా శిక్షకులు షణ్ముఖ శివచంద్ర పేర్కొన్నారు.శుక్రవారం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు రామయ్య ఓపెన్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని యోగ అవగాహనపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పోటీ ప్రపంచంలో ఏ వయస్సు వారికైనా ఒత్తిడిని జయించడానికి ఏకైక సాధనమార్గం యోగాయే నాన్నారు. శరీర బాహ్యభాగాలను శుభ్రం చేసినట్లు అంతర్భాగాలను కూడా శుద్ధి చేయడం ద్వారా సర్వవ్యాధులను నివారించు కోవచ్చని ఆయన పలు ఉదాహరణలతో వివరించారు. గోరువెచ్చని నీరు నిత్యం సేవించడం ద్వారా జీవక్రియలు సజీవంగా జరుగుతాయని శాస్త్రోక్తంగా నిరూపితమైందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ రవికుమార్ అధ్యక్షత వహించారు. ఈ సభలో టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రకాశం చదువుల కార్కానా మాత్రమే కాదనేందుకు ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు బాహ్య ప్రపంచానికి పరిచయం చేస్తుంటామన్నారు. కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ తమ విద్యార్థులు జాతీయ,రాష్ట్రస్థాయిలో వివిధ పోటీలలో విజేతలుగా నిలవడం పలు రంగాల్లో నిపుణులతో శిక్షణ ఇప్పించడమే కీలకమన్నారు. యోగ ప్రక్రియలో తమ విద్యార్థులను చైతన్యపరిచిన షణ్ముఖ శివచంద్రను యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు శాలువాతో సత్కరించారు. "ది లైఫ్ ఆఫ్ మోడరన్ యోగి" పోస్టర్ ను, వీడియో డాక్యుమెంటరీని కరస్పాండెంట్ తో షణ్ముఖి శివచంద్ర ఆవిష్కరింప చేశారు. ఫస్ట్ ఇయర్ ఓవరాల్ ఇన్ చార్జ్ జి.ప్రసాద్, హెచ్.ఓ.డి డాక్టర్ సూరియా, డాక్టర్ శైలేష్, ఎంబీఏ హెచ్.ఓ.డి డాక్టర్ కే.పావని, మ్యాథ్స్ ఇన్ చార్జ్ బాల బ్రహ్మాచారి, హిమబిందులు నిర్వాహకులుగా వ్యవహరించారు.

## నేడు జాషువ జయంతి సభ

**కందుకూరు పెన్ పవర్ సెప్టెంబర్ 27**

శనివారం సాయంత్రం 6 గంటలకు కందుకూరు లోని జడ్పీ హైస్కూల్ బాలుర నందు విశ్వ నరుడు కవికోకిల మహాకవి గుర్రం జాషువా 129వ జయంతి సభ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు పాల్గొంటున్నట్లు తెలిపారు. ప్రధానవక్త గా పసునూరి రవీంద్ర వస్తున్నట్లు తెలిపారు.కావున కందుకూరు పట్టణ, పరిసర ప్రాంతంలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు జాషువా అభిమానులు కవులు కళాకారులు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి భిక్షాలు మాదిగ, నరసింగరావు మాదిగ, దేవదాసు మాదిగ, మోహన్ రావు,రమేష్, కృష్టాఫర్ మాదిగ, మోషే, లక్షమన్ కోరారు.



## ఎమ్మెల్యే ముత్తుములను మర్యాదపూర్వకంగా కలిసిన కంభం ఎలక్ట్రికల్ ఏడీ



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 27**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని కంభం నూతన ఏడీగా బాధ్యతలు స్వీకరించిన కేసరి శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి సన్మానించారు. కంభం మండలంలో ప్రజలకు, రైతులకు ఏ సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కంభం, బెస్తవారిపేట, గిద్దలూరు ఏఈ లు నరసయ్య, ఎస్.ఎస్. రావు, నారాయణ రెడ్డి, శేఖర్ రెడ్డి, మరియు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు మేడం భాస్కర్ రెడ్డి, కాశిరెడ్డి, గోపిరెడ్డి, చేరెడ్డి చిన్న కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆధునిక సస్య రక్షణ పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించుకోవాలి

### మండల వ్యవసాయాధికారి జైనులాబ్దిన్



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 27**

రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించుకోవాలని మండల వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దిన్ కోరారు శుక్రవారం నాడు మండలంలోని మాదాల వారి పాలెం గ్రామంలో వ్యవసాయ శాఖ మరియు జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు ఉద్యానవన పంటలలో చేపట్టాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయాధికారి జైనులబ్దిన్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలు జరుగుతున్న పథకాలు, వివిధ పంటల ప్రాముఖ్యతను వివరించారు రైతులు వ్యవసాయపరమైన సలహాలు సూచనలను వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా పొందాలని ఆయన కోరారు అందువల్ల రైతులు వ్యవసాయకంగా ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా రైతు శిక్షణా కేంద్రం వ్యవసాయ అధికారి వివి శేషమ్మ, వి ఏ ఏపీ సుమన్, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులుగా నియమితులైన కృష్ణప్రసాద్

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 27:**



ఈరోజు నూతనంగా ఏర్పాటైన పార్లమెంటరీ కమిటీలలో హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులుగా మన బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్ సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద నియమితులైనారు. ఈ మేరకు లోక్ సభ స్పీకర్ నూతన కమిటీ లను ప్రకటించారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ కి పలువురు అభినందనలు తెలియజేశారు.

## టీం సేవియర్స్ ఆధ్వర్యంలో రక్తదానంపై అవగాహన

### విద్యార్థులకు ఉచితంగా రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు



**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 27**

విద్యార్థిదశ లోనే రక్తం, రక్తదాన ఆవశ్యకత, రక్త సంభంధిత వ్యాధులపై అవగాహన కలిగివుండాలని టీం సేవియర్స్ ప్రతినిధులు పేర్కొన్నారు. టీం సేవియర్స్ మరియు నేతాజీ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహనా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం పట్టణంలోని వశిష్ఠ జూనియర్ కళాశాలలో రక్తదానంపై అవగాహన మరియు ఉచిత రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీం సేవియర్స్ ప్రతినిధి కృష్ణజాత్రి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల బాధితులు, ప్రసవించే తల్లులు, ఇతర ఆపరేషన్ పేషెంట్ల తో పాటు పుట్టుకతోనే జన్యు సంబంధిత వ్యాధులైన తలస్సేమియా, హిమోఫిలియా కలిగిన బాలలకు రక్తం ఎక్కించాల్సిన అవసరం కలుగుతుందని అన్నారు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, చెట్ల నుండి, రాళ్ల నుండి రక్తం రాదని, మానవత్వం కలిగిన మరో వ్యక్తి రక్తదానంతోనే ప్రాణాలు కాపాడబడతాయని పేర్కొన్నారు. 18 సంవత్సరాల వయస్సు నిండి, సాధారణ ఆరోగ్యం కలిగిన ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రం సిబ్బంది 197 మంది విద్యార్థులకు ఉచితంగా రక్తనిర్ధారణ పరీక్షలు నిర్వహించి, గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీం సేవియర్స్ సభ్యులు తనిష్క, తేజస్విని, కృష్ణజాత్రి , శ్రావ్య, భవాని, జగదీష్, దీపు, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# దేవుళ్ళు,మతాల పేరుతో లబ్ది పొందుతున్న రాజకీయ పార్టీలు

### కమ్యూనిజం అజిరామరమైనది –సిపిఐ ప్రకాశం జిల్లా వర్క్ షాప్‌ను ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య.

**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 27**





దేవుళ్ళు, మతాలు పేరుతో లబ్ధి పొందుటకు రాజకీయ పార్టీలు చేస్తున్న ఆలోచనలు దుర్మార్గమని, పాలకులు ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. మండల కేంద్రమైన పామూరు పట్టణం నెల్లూరు రోడ్డు జాతీయ రహదారి పక్కన డివి మనోహర్ బిల్డింగ్ (నీరుకట్టు మస్తాన్ నగర్) లో మూడు రోజులు పాటు జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ ప్రకాశం జిల్లా వర్క్ షాప్ ను శుక్రవారం ఈశ్వరయ్య ప్రారంభించారు. సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ఈశ్వరయ్య మాట్లాడుతూ కల్తీ లడ్డు పేరుతో రాష్ట్ర సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. సిద్ధాంతాలు, విలువలు లేని పార్టీలు పాలించడం ప్రజల దురదృష్టం అన్నారు. 145 కోట్లు జనాభా కలిగిన దేశంలో 54 శాతం సంపద వందమంది చేతుల్లో కేంద్రీకృతమైనదన్నారు. నూటికి 87 శాతం ప్రజలు సృష్టించిన సంపద బడా కార్పొరేట్ సంస్థల చేతికి వెళ్ళిందన్నారు. దేశ పాలకులు బడా పారిశ్రామికవేత్తలకు దాసోహలయాలని విమర్శించారు. సిద్ధాంతాల కోసం పార్టీలు మారడం లేదని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీలు మారడం నాయకులకు పరిపాటయిందిన్నారు. మణిపూర్ లో లక్షలాదిమంది మహిళలు అత్యాచారాలు కు గురయ్యారని, గృహ దహనాలు జరిగినప్పటికీ దేశ ప్రధాని సందర్శించకపోవడం దుర్మార్గమన్నారు. లెఫ్ట్ పార్టీల బలం బలహీనపడటం వల్ల దళిత, మైనార్టీ, పేద ప్రజలకు దేశంలో రక్షణ లేకుండా పోయిందన్నారు. కమ్యూనిజం అజిరామరమైనదని, ప్రపంచంలో పేద, ధనిక తారతమ్యాలు, కులమత ద్వేషాలు ఉన్నంతవరకు మార్క్సిజం ఉంటుందన్నారు. మూడు రోజులపాటు వర్క్ షాప్ లో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు చక్కగా విని తమ మండలాలకు వెళ్లి కమ్యూనిస్టు పార్టీ బలోపేతమునకు విద్యార్థి, యువతను మహిళలను ఉద్యమాలకు తయారు చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ వ్యయ, ప్రయాసలతో వర్క్ షాప్ ను నిర్వహించడం జరుగుతున్నదని, మూడు రోజులపాటు ఉండుటకు వసతులు ఏర్పాటు చేశామని, ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరు క్లాసులను సద్వినియోగించుకోవలసిందిగా కోరారు. ముందుగా భారత కమ్యూనిస్టు పార్టీ జెండాను సీనియర్ నాయకులు సయ్యద్ మౌలాలి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యదర్శి ఎం వెంకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాసులు, జిల్లా నాయకులు జిల్లా నాయకులు నాసరయ్య, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం.. ఆరోగ్యప్రదాయం..

### నాయుడుపాలెంలో పౌష్టికాహార మాసోత్సవాలు





**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 27:**

సంపూర్ణ ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో అవసరం అని, సమతుల ఆహారాన్ని భుజించిన పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని సూపర్వైజర్ కె.కామేశ్వరి అన్నారు. ఉలవపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధి గుడ్లూరు-2 సెక్టార్ లోని నాయుడుపాలెంలో పౌష్టికాహర మాసోత్సవాలు కార్యక్రమము సూపర్వైజర్ కామేశ్వరి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కామేశ్వరి మాట్లాడుతూ గర్భవతులు, భాలింతలకు, తల్లులకు, కిశోర బాలికలకు పౌష్టికాహారం ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. గర్భవతులకు, బాలింతలకు కిశోర బాలికలకు రక్తహీనత గురించి కూడా క్లుప్తంగా తెలిపారు. అలానే వ్యక్తిగత పరిశుభ్రత, చిరుధాన్యాలు గురించి తెలియజేశారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థలు గురించి వివరించి, ఆకుకూరలు, పండ్లు, కాయకూరలు, పాలు, పాలపదార్థాలతో పాటు సజ్జలు, రాగులు, జొన్నలు తదితర చిరుదాన్యాలను ఎక్కువగా తీసుకొనవలెనన్నారు. వీటన్నింటినీ ఆహారంగా తీసుకొనడం వలన పౌష్టికాహార లోపాన్ని, రక్తహీనతను నివారించవచ్చునని సూపర్వైజర్ తెలిపారు. అనంతరం చేతులు శుభ్రం చేసుకొను విధానం, డయేరియా నివారణ పద్ధతులను సూపర్వైజర్ వివరించారు. ఈ కార్యక్రమములో డీ.ఉషారాణి, సెక్రటరీ జగన్, మహిళ పోలీస్ సుభాషిణి, అంగన్వాడీ కార్యకర్తలు జీ.సుజాత, బీ.వీ హైమావతి, జీ.సుమతి మరియు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# పాపాయి పల్లెలో క్షుద్ర పూజల కలంకం





**బేస్తవారిపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 27:**

బేస్తవారిపేట బేస్తవారిపేట గ్రామపంచాయతీ పరిధిలోని పాపాయి పల్లి గ్రామంలో గురువారం క్షుద్ర పూజల కలంకం గ్రామస్తులను భయపెట్టింది. పాపాయిపల్లి మెయిన్ రోడ్డు లోనిరాములవారి గుడి పక్కనగల ఓ ఇంటి ముందు ఓ మహిళ గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేసి ఆ యొక్క నల్ల కవర్ ను వారి ఇంటి ముందు పెట్టి వెళ్లారు. తెల్లవారుజామున ఆ ఇంట్లోని మహిళ బయటకు వస్తున్నగా కవరు ఇంటి బయట మెట్లపై ఉండడంతో గమనించి భర్తకు విషయం తెలియజేసింది. వెంటనే ఆ మహిళ భర్త ఆ కవర్ను ఓపెన్ చేసి చూడగా అందులో నిమ్మకాయలు, పసుపు,కుంకుమ, తయారు చేసిన చిన్నపాటి బొమ్మ తదితరాల్లో తో బయటకు క్షుద్ర పూజలు చేసి ఇంటి బయట ఎవరో గుర్తు వ్యక్తులు పడేసినట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఈ ప్రాంతంలో క్షుద్ర పూజలు చేయడం ఆనవాయితీ ఈ ప్రాంతంలో లేదు. అలాంటిది బేస్తవారిపేట పట్టణంలోనీ పాపాయిపల్లిలో క్షుద్ర పూజలు చేశారంటూ వార్త దావణంలో వ్యాపించడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

# సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవాలి సి.డి.పి.ఓ ఏ సౌజన్య



**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 27**

పోష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణం లోని తుమ్మలపెంట రోడ్డులో ఉన్న అంగన్వాడి కేంద్రం నందు పోష్టికాహార మాసోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ ఏ సౌజన్య, సామాజిక ఉద్యమ కార్యకర్త ఎం మాలకొండ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఏ సౌజన్య మాట్లాడుతూ అమ్మఒడి లాంటి అంగన్వాడి సెంటర్ల ద్వారా గర్భవతులు బాలింతలకు అవసరమైన పోష్టికాహార అందజేస్తున్నట్లు తెలిపారు.తక్కువ ఖర్చుతో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తయారు చేసుకునే విధానంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మాల కొండారెడ్డి మాట్లాడుతూ మనం తీసుకునే ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు,పప్పు,పాలు విటమిన్స్ కలిగిన ఆహార పదార్థాలు భుజించాలని అన్నారు .పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. అలాగే ఆకుకూరలు, కాయగూరలు, పాలు, గుడ్లు, వంటి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యకరమైన బిడ్డలకు జన్మనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ సుహాసిని అంగన్వాడీ కార్యకర్తలు గర్భవతులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## సంతమాగులూరు ఎంపీడీవోగా జ్యోతిర్మయి

**పెన్ పవర్, సెప్టెంబర్ 27, అద్దంకి**



సంతమాగులూరు మండలం అభివృద్ధి అధికారిగా జి జ్యోతిర్మయి శుక్రవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈయన పశ్చిమగోదావరి జిల్లా గణపవరం నుండి బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎంపీడీవో గా పని చేసిన లక్ష్మీదేవిని గుంటూరు జిల్లా బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో జ్యోతిర్మయి సంతమాగులూరు మండలంలోని అన్ని గ్రామాలపై అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికారులతో సమన్వయంగా బాధ్యతలు స్వీకరిస్తానని అన్నారు. నూతనంగా ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన జ్యోతిర్మయిని ఎంపీపీ ఎనుబర్ల ఎల్లమంద, ఎంఈఓ వేమవరపు కోటేశ్వరరావు, ఎంఈఓ 2 దినేష్ కుమార్, ఉపాధ్యాయులు అమృత పూడి శేఖర్ బాబు, లెక్కపోగు నరేంద్రబాబు, మంద గోవిందరాజులు మర్యాదపూర్వకంగా కలిశారు.

## ప్రకాశం జిల్లాలో విద్యుత్ శాఖ బదిలీలు





**దొనకొండ సెప్టెంబర్ 27 పెన్ పవర్**

సాధారణ బదిలీలో భాగంగా పొదిలి సబ్ డివిజన్ నందు డి ఈ గా హరి బాబు గారు బాధ్యతలు స్వీకరించారు అదేవిధంగా దర్శి డివిజనల్ నందు శ్రీనివాసులు గా బాధ్యతలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో దొనకొండ, నాగూర్ షరీఫ్ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## నియోజకవర్గ స్థాయిలో వాలీబాల్ విజేతలు





**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 27:**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పెరవలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నియోజకవర్గస్థాయి వాలీబాల్ జట్టు క్రీడాకారుల ఎంపికజరిగిందని భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందులూరు రామకోటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలీబాల్ అండర్ 17 బాలికల జట్టుకు సుధాశ్రీ,షబీనా, రజియా,సిద్దికా,రఫ్ఫత్,హరిత లు ఎంపిక అయ్యారన్నారు.వాలీబాల్ అండర్ 14 బాలికల జట్టుకు మునిరామలక్ష్మి, యాసినా,రహమత్ లు ఎంపిక అయ్యారన్నారు.

బాలుర జట్టుకు పాగోలు వీర వెంకట చరణ్ ఎంపికయ్యాడని, పాఠశాలకు చెందిన 11 మంది బాల, బాలికలు వాలీబాల్ జట్టుకు జిల్లా స్థాయిలో ఆడేందుకు స్థానం పొందారున్నారు. నియోజకవర్గ స్థాయిలో విజేతలు అయ్యేందుకు విద్యార్థులకు శిక్షణ ఇచ్చినా పీఈటీలు అనూల్ హక్,చేబ్రోలు శ్రీనివాసరావు లను, క్రీడాకారులను కరస్పాండెంట్ పి. మల్లికార్జునరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందులూరి రామ కోటేశ్వరరావు,చన్నా వెంకట ఉమామహేశ్వరరావు, బెల్లంకొండ శ్రీనివాసరావులు అభినందించారు.

## జిల్లా పోలీస్ సిబ్బంది బదిలీలు పారదర్శకంగా

# నిష్పక్షపాతంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి







**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 27:**
175 మంది పోలీస్ సిబ్బందికి కౌన్సిలింగ్ నిర్వహించి వారు కోరుకున్న పోలీస్ స్టేషన్ కు బదిలీ చేసిన ఎస్పీ బదిలీ ప్రక్రియ పారదర్శకంగా జరగడం పట్ల హర్షం వ్యక్తం చేసిన పోలీస్ సిబ్బందిపోలీస్ సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తాం. కోరిన చోటకు బదిలీ చేశాంనిబద్ధతతో విధులు నిర్వహించాలి. విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తీవ్రంగా ఉంటాయి. జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తామని అదే సందర్భంలో విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖపరంగా తీసుకునే చర్యలుకూడా తీవ్రంగా వుంటాయని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ సిబ్బందికి తెలిపినారు. శుక్రవారం స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కరానికి పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. సిబ్బంది వారికి వున్న శాఖ పరమైన సమస్యలు, వ్యక్తిగత, ఆరోగ్య పరమైన సమస్యల కారణంగా బదిలీలు సంబంధిత విషయాల గురించి ఎస్పీకి విన్నవించుకున్నారు గ్రీవెన్స్ డే లో కానిస్టేబుల్ నుండి ఏ.ఎస్.ఐ వరకు మొత్తం 175 మంది పోలీస్ సిబ్బందికి కౌన్సిలింగ్ నిర్వహించి వారు కోరుకున్న పోలీస్ స్టేషన్ లకు బదిలీ చేసినారు. ఒకే పోలీస్ స్టేషన్ లో 5 సంవత్సరాల పాటు విధులు నిర్వహించిన 73 మందికి, ఆరోగ్యపరమైన, వ్యక్తిగత సమస్యలతో బదిలీ కోరుకున్న 102 మందికి మొత్తం 175 మంది పోలీస్ సిబ్బందికి కౌన్సిలింగ్ నిర్వహించారు. సీనియార్టీ ఆధారంగా వరుసగా ఒక్కొక్కరిని పిలిచి జిల్లాలోని పోలీస్ స్టేషన్ లలో ఉన్న ఖాళీల వివరాలు స్క్రిన్ పై ప్రదర్శించారు. ఖాళీల ఆధారంగా సిబ్బంది కోరుకున్న పోలీస్ స్టేషన్ కు బదిలీ చేసినారు. బదిలీలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించడం పట్ల పోలీస్ సిబ్బంది హర్షం వ్యక్తం చేసినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది వ్యక్తిగత, శాఖ పరమైన సమస్యలను పరిష్కరించడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ సిబ్బంది స్వయంగా కలిసి వారి సమస్యలను చెప్పవచ్చునన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తామన్నారు. నిష్పక్షపాతంగా బదిలీ ప్రక్రియ నిర్వహించి, సిబ్బంది ఎంచుకున్న పోలీస్ స్టేషన్ కు బదిలీ చెయ్యడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది బదిలీపై వెళ్ళిన పోలీస్ స్టేషన్లో నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరంగా తీసుకునే క్రమశిక్షణ చర్యలు తీవ్రంగా వుంటాయని గ్రహించి ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ సెక్షన్ సూపర్నెంట్ షేక్.కరీముల్లా ఖలీషా వలి, ఎస్.బి సిఐ జి.నారాయణ, సిసి హరికృష్ణ, ఐటీ కోర్ ఎస్.ఐ నాయబ్ రసూల్, %జు%1 నరేంద్ర సుభాష్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ మానవాళికి మార్గదర్శి భగవద్గీత







**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 27**
తిరుమల-తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉచిత వచన భగవద్గీత పుస్తకాలను విద్యార్థినీ, విద్యార్థులకు అందజేసే కార్యక్రమాన్నిశుక్రవారం భట్టిప్రోలు విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ ఇ అమ్మడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ భగవద్గీత ప్రపంచ మానవాళికి మార్గదర్శి అని భగవద్గీత పఠనం ద్వారా మన వ్యక్తిగత , కుటుంబ,సామాజిక, పరిష్కారాలు లభిస్తాయి విద్యార్థులు భగవద్గీత పఠనం చేయటం వల్ల జీవితంలో మంచి స్థాయిని పొందుతారని అందుకే తిరుమల- తిరుపతి దేవస్థానం వారు అందరికీ అర్థమయ్యే రీతిలో వచనంలో ఉన్న భగవద్గీతలను విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేయటం జరుగుతున్నదన్నారు.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు మండల ధార్మిక మండలి అధ్యక్షురాలు బూర్లె అరుణకుమారి, విశ్వశాంతి స్కూల్ కరస్పాండెంట్ ఎంపీ వెంకట్రావు,ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు విద్యార్థినీ,విద్యార్థులు, విశ్వశాంతి హై స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుతో

# నరేంద్ర వర్మ భేటీ

### నియోజకవర్గంలో పలు సమస్యలు ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకువెళ్ళిన నరేంద్ర వర్మ






**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 27**
ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు తో సచివాలయం లో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ప్రత్యేకంగా భేటీ అయ్యారు బాపట్ల నియోజకవర్గం తరపున వరద బాధితుల సహాయార్థం నియోజకవర్గ ప్రజలు అందచేసిన ముప్పై లక్షల ఆరు వందల ఎనభై ఒక్క రూపాయిలు (3000681) చంద్రబాబు నాయుడు కి అందచేశారు పర్యాటక రంగం కేంద్రంగా సూర్యలంక తీరాన్ని అభివృద్ధి చేయడానికి తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు బాపట్ల పట్టణ మంచినీటి చెరువు విస్తీర్ణం చేయడానికి తగిన నిధులు మంజూరు చేయవలసింది గా ముఖ్యమంత్రి ని కోరారు.

## వరద బాధితులకు భారీ విరాళం

**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 27**
విజయవాడ నగరాన్ని ఇటీవల వరదలు ముంచెత్తడంతో నిరాశ్రయులైన ప్రజలకు వెంగమాంబ సేవాసమితి డొంక రోడ్డు వారు మానవతా దృక్పథంతో శుక్రవారం ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు కు 6 లక్షల 10 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. సేవా దృక్పథం కలిగిన వెంగమాంబ సేవా సమితి డొంక రోడ్డు వారిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో గుర్రం వెంకటేశ్వర్లు, మాదాల శ్రీనివాసరావు, కల్లూరి రమణయ్య, సోమినేని శ్రీను, బత్తిన ప్రసాద్, తిరివీధి రమణయ్య (కరణం), తదితరులు అందజేశారు.



# పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు దుర్మార్గం

### పేర్ని నానీ మూల్యం చెల్లిస్తావ్ -జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అనూరాధ.



**వేమూరు(భట్టిప్రోలు) పెన్ పవర్,సెప్టెంబర్ 27:**
రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం అని,మాజీమంత్రి పేర్నినాని తగిన మూల్యం చెల్లించుకుంటావని జనసేన జిల్లా కార్యదర్శి సోమరౌతు అనూరాధ హెచ్చరించారు. శుక్రవారం వేమూరు కార్యాలయం వద్ద ఆమె మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్?పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి పేర్ని నాని మాటలు దయ్యాలు వేదాలు వల్లించ్చినట్లు ఉందని,నీచ సంస్కృతి కలిగి న మీరా పవన్ కళ్యాణ్ పై మాట్లాడేది అని ఆమె దుయ్యబట్టారు. తక్షణమే పవన్ కళ్యాణ్ కు క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. వైసీపీ దొంగల ముఠా, పవన్ కళ్యాణ్ అభిమానులను, జనసేన కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల ముందు వరకూ ఎన్నో సవాళ్లు, రాజకీయ సన్యాసం వంటి ప్రేలాపనలు ప్రేలి,ఎన్నికల తర్వాత తోకముడిచింది చాలక,మళ్లీ పవన్‌కళ్యాణ్‌ను ఏకవచనాలతో సంభోదిస్తూ ఇష్టానుసారంగా విమర్శలు చేస్తే జనసైనికులు ఏమాత్రం సహించే స్థితిలో లేరన్నారు. కుట్రపూరిత రాజకీయాలు చేసే మీరా ఆయన ను విమర్శించేది అని ప్రశ్నించారు. పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదానికి వినియోగించిన నెయ్యి కల్తీ వివాదంపై ఆధారాలతో సహా బయటకు వస్తే దానికి జగన్ సమాధానం చెప్పకుండా దాటవేయడం పిరికి పంద చర్యగా ఆమె అభివర్ణించారు.వైసీపీ నాయకులు పవన్ కళ్యాణ్‌ను టార్గెట్ చేసే ప్రతీ కుక్కకి జనసేన ధీటుగా సమాధానం చెబుతుందన్నారు. తిరుమలలో జరిగిన అపచారానికి సంబంధించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత దీక్ష చేపట్టి,సనాతన ధర్మాన్ని పరిరక్షించాలని పిలుపు నిస్తే,మాజీ మంత్రి పేర్ని నాని పవన్‌పై అవ్వాకులు, చవ్వాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.శ్రీవారికి భక్తులు నిలువుదోపిడీ ఇస్తుంటే గత ప్రభుత్వంలో మాత్రం స్వామివారినే నిలువుదోపిడీ చేశారని ఆరోపించారు. తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించడం ద్వారా భక్తుల మనోభావాలను దెబ్బతీసిన మాజీ సీఎం జగన్‌తో పాటు వైసీపీ నాయకులను ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఏమాత్రం పరివర్తన లేకుండా కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్న వైసీపీ నాయకులు ప్రజా తిరుగుబాటుతో కొట్టించుకునే పరిస్థితులు తెచ్చుకోవద్దంటూ హితవు పలికారు. తిరుమల ప్రసాదం కల్తీ విషయంలో బాధ్యులైన ఏ ఒక్కరూ తప్పించుకోలేరని, చట్టప్రకారం కఠినశిక్ష అనుభవించక తప్పదని స్పష్టం చేశారు.

# స్వచ్ఛభారత్ కార్మికులకు వేతన బకాయిలను వెంటనే చెల్లించాలి

*చెల్లించని యెడల ఈనెల 30వ తేదీ నుంచి ధర్నాకు సిద్ధం.*

*కొమరోలు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నాకు ఏర్పాట్లు.*

*కరోనా సమయంలో కూడా ప్రాణాలు తెగించి ప్రజలకు సేవలు చేశాం.*

*గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య పనులు చేయటంలో స్వచ్ఛభారత్ కార్మికులు కీలకపాత్ర పోషిస్తున్నారు.*



**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 27**
స్వచ్ఛభారత కార్మికులుగా పనిచేస్తున్న తమకు గత 30 నెలలుగా అందవలసిన వేతనాలను వెంటనే అందించాలని కొమరోలు మండల స్వచ్ఛ భారత్ కార్మికుల సంఘం అధ్యక్షులు కే పుల్లయ్య, ఈ గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు .తాము కరోనా సమయంలో కూడా ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలు అందించామని ,మారుమూల గ్రామాల్లో కూడా పరిశుద్ధ పనులను చేస్తూ ప్రజలను అంటూ వ్యాధుల నుంచి కాపాడుతున్నామని వారు తెలిపారు . తమ ఆరోగ్యానికి కూడా లెక్క చేయకుండా నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్న తమకు గత 30 మాసాలుగా వేతనాలు నిలిచిపోయాయని, దీనితో తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని వారు తెలిపారు. తమకు అందవలసిన వేతన బకాయిలు చెల్లించి ఆదుకోవాలని మండల స్థాయి అధికారులను ప్రజా ప్రతినిధులను విన్నవించుకున్నప్పటికీ ఇలాంటి స్పందన కనిపించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పనులు పురమాయించే వారే తప్ప, తమకు అందవలసిన వేతన బకాయిల మంజూరు గురించి ఎవరు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు ఆవేదన ఆందోళన వ్యక్తం చేశారు. తమ ఆరోగ్యానికి లెక్కచేయకుండా తాము తమకు అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు .తమకు అందవలసిన 30 నెలల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని లేనియెడల ఈనెల 30వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుంచి 36 గంటల పాటు మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు.

# 3న జరిగే చేనేత సదస్సును విజయవంతం చేయండి



**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 27**
ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో అక్టోబరు 3వ తేదీన మండల కేంద్రమైన భట్టిప్రోలులోని రైలు పేట చేనేత సహకార సంఘం వర్క్ షెడ్లో చేనేతకు శాశ్వత రక్షణా అనే అంశంపై సదస్సు నిర్వహించనున్నట్లు ఆ సంఘ బాపట్ల జిల్లా కమిటీ నాయకులు మురుగుడు సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం భట్టిప్రోలు చేనేత సహకార సంఘం మగ్గాల షెడ్డు వద్ద సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు జరపాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఆ హామీల అమలు కోసం కార్యాచరణ నిర్ణయించేందుకు సదస్సు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి,ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బట్టు నాగమల్లేశ్వరరావు, దీపాల సత్యనారాయణ తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరణ

### టి .వీరభద్రా చారి





**పెన్ పవర్, కంభం సెప్టెంబర్ 27**
కంభం నూతన ఎంపీడీవో గా టి. వీరభద్ర చారి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో అర్థ వీడు ఇతర మండలాల్లో పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై రావడం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ అన్ని గ్రామాల లో అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించడం జరుగుతుందన్నారు. అవగాహన ఏర్పడిన తర్వాత ఒక్కొక్కటిగా పెండింగ్ సమస్యలను పరిశీలించడం జరుగుతుందన్నారు. కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ఘన సన్మానం ఎంపిడిఓ బాధ్యతలు స్వీకరించిన టి వీరభద్ర చారిని ఈవో ఆర్ డి విజయలక్ష్మి ఇక్కడ గతంలో పనిచేసిన ఎంపీడీవో మస్తాన్ వలి కంభం పంచాయతీ ఈవో బ్రహ్మయ్య కందులాపురం ఈవో స్వామి పంచాయితీ కార్యదర్శులు తదితరులు ఘనంగా సన్మానించారు.

## బేస్తవారిపేట ఎంపీడీవోగా రంగనాయకులు బాధ్యతలు స్వీకరణ

### సన్మానించిన పంచాయతీ కార్యదర్శి సెక్రటరీలు



**బేస్తవారిపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 27:**
బేస్తవారిపేట నూతన ఎంపీడీవో గా వి రంగనాయకులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలోఇక్కడ పనిచేస్తున్న పార్వతి బదిలీపై గుంటూరు జిల్లాకు వెళ్లారు. ఆస్థానములో పల్నాడు జిల్లా నుండి ప్రకాశం జిల్లాకు బదిలీ కావడంతో జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా రంగనాయకులను బేస్తవారిపేట ఎంపీడీవో గా నియమించారు. అందులో భాగంగా రంగనాయకులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మండలంలోని పంచాయతీ సెక్రటరీలు ఎంపీడీవో రంగనాయకులను పూలమాలలు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా విలేకరులతో నూతన ఎంపీడీవో రంగనాయకులు మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. మండలంలోని సచివాలయాల సిబ్బంది సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి



**బెస్తవారిపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 27**

అనంతపురం అమరావతి స్టేట్ హైవే రోడ్డు వెంట నడుచుకుంటున్న నడిచి వెళుతున్న వ్యక్తిని స్కూటీ ఢీ కొట్టిన సంఘటనలో ఓ వ్యక్తి కి తీవ్ర గాయాలు కాగా వైద్యశాలలో చికిత్స పొందుతూ చెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది. ఈ ప్రమాదంలో ఉదయగిరి బాలయ్య (60)అనే ఒంగోలు ప్రభుత్వ అధికారులు చికిత్స పొందుతూ మృతి ఉదయగిరి బాలయ్య బెస్తవారిపేట మండలం పూసలపాడు కు నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక వైపు నుండి స్కూటర్ ఢీకొట్టింది. బాలయ్యకు తీవ్ర గాయాలు కావడంతో ఒంగోలులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి డైలాగ్ చేస్తున్నట్లు బెస్తవారిపేట పోలీసులు తెలిపారు.

# కొనకనమిట్ల వెలుగు ఏపిఎంగా సుధాకర్



**కొనకనమిట్ల పెన్ పవర్ సెప్టెంబర్ 27**

కొనకనమిట్ల మండల ఏపిఎం గా సుధాకర్ శుక్రవారం వెలుగు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.సుధాకర్ ఇప్పటి వరకు సంతనూతల పాడు లో విధులు నిర్వహిస్తూ సాధారణ బధిలీలలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొనకన మిట్ల ఏపిఎం గా బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకు ఇక్కడ ఏపిఎం గా విధులు విధులు నిర్వహించిన గోపాలకృష్ణ పొదిలికి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఏపిఎం సుధాకర్ మాట్లాడుతూ..పొదుపు మహిళా సంఘాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని,ప్రభుత్వం ద్వారా మహిళా సంఘాలకు వచ్చే పథకాలను ప్రతి ఒక్కరికీ తెలియచేసి మహిళల సంఘాలు అభివృద్ధి చెందేలా కృషి చేస్తామన్నారు.అనంతరం వెలుగు కార్యాలయం సిబ్బంది నూతన ఏపిఎం సుధాకర్ ని కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు.

# ఉపాధ్యాయులకు దసరా సెలవుల్లో ఉచిత శిక్షణా తరగతులు



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 27**

స్టూడెంట్స్, టీచర్స్, ఎడ్యుకేటర్ పేరెంట్స్ స్టెప్ ఆధ్వర్యంలో అక్టోబర్ 4 నుంచి 6 తేదీ వరకు 3 రోజులపాటు ప్ర ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉచిత శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని స్టెప్ సమన్వయకర్త , యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి.పిచ్చయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు వ్యక్తిత్వ వికాస మార్గదర్శకులుగా కావడానికి ఈ శిక్షణా తరగతులు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులల్లో ఉన్న మానసిక ప్రవర్తన లోపాలను సరిచేసి వారిలో ఆత్మ విశ్వాసం నింపి తద్వారా వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి ప్రతి ఉపాధ్యాయుడు వ్యక్తిత్వ వికాస మార్గదర్శకులు కావాలన్నారు. గుంటూరు జిల్లాలోని తుళ్లూరు మండలం, నెక్కల్లు గ్రామంలో ఉన్న రమణారావు- సావిత్రమ్మ ధ్యాన ఆశ్రమంలో ఉపాధ్యాయులు కుటుంబ సమేతంగా ఈ శిక్షణా తరగతులకు హాజరు అవుతార్ని పేర్కొన్నారు. ఈ శిక్షణా తరగతులలో పాల్గొనే ఉపాధ్యాయులకు ఉచిత శిక్షణ, ఉచిత వసతి, ఉచిత భోజనం, ఉచిత మెటీరియల్ తో పాటు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వబడుతుందన్నారు. కావున ఈ శిక్షణా తరగతులకు హాజరు కావాలనుకున్న ఉపాధ్యాయులు ఈ సెల్ 9912914628 నెంబర్ కు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా డాక్టర్ మొర్రి. పిచ్చయ్య తెలిపారు. మరిన్ని వివరాలకు స్టెప్ వ్యవస్థాపకులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు సెల్ నెంబర్: 9030644440 , ధర్మారెడ్డి సెల్ నెంబర్: 8143234555 లను సంప్రదించాలని సూచించారు.

# అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్‌కు గౌరవ డాక్టరేట్ అవార్డు

**సామాజిక రాజకీయ రంగాలలో విశేష సేవలు అందిస్తున్నందుకు గుర్తింపుగా వెంకటేశ్వర్లు యాదవ్ కు డాక్టరేట్ అవార్డు ప్రకటించిన ఆసియా వేదిక్ అంతర్జాతీయ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ స్ఫూర్తి అకాడమీ స్కూల్ ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు పీస్ ఆఫ్ ఇండియా, ఎన్జీవో స్ఫూర్తి సర్వీసెస్ సోషల్ సొసైటీ ఇండియా ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ.**

**ఈనెల 29న హైదరాబాదులోని తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకోనున్న బోనేని వెంకటేశ్వర్లు యాదవ్.**

**వెంకటేశ్వర్లు యాదవ్ కు అరుదైన గౌరవ డాక్టర్ అవార్డు ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అవినందిస్తున్న సామాజిక రాజకీయ రంగాల ప్రముఖులు.**

**కొమరోలు మండలానికి గర్వకారణంగా నిలిచిన వెంకటేశ్వర్లు యాదవ్.**

**తనకు లభించనున్న గౌరవ డాక్టరేట్ అవార్డు తన తల్లిదండ్రులకు అమ్మ ఫౌండేషన్కు అంకితం- బోనేని వెంకటేశ్వర్లు యాదవ్.**

**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 27**

కొమరోలు మండలం హసనాపురం గ్రామానికి చెందిన బోనేని వెంకటయ్య జయ లక్ష్మమ్మల తృతీయ పుత్రుడు అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ అరుదైన గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకోనున్నారు. వెంకటేశ్వర్లు యాదవ్ 2020 జూన్ 15వ తేదీన అమ్మ ఫౌండేషన్ ను స్థాపించారు .ఆ ఫౌండేషన్ ద్వారా గిద్దలూరు నియోజక వర్గ పరిధిలోని కాకుండా జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా తమదైన శైలిలో సేవలు అందిస్తూ పేద నిరుపేద బలహీన బడుగు వర్గాలకు ,వికలాంగులు, వితంతువుల, విద్యార్థుల అభ్యున్నతికి తమ వంతుగా కృషి చేస్తూ వస్తున్నారు. మదర్ తెరిసా సూక్తులను, ఆశయాలను అమలు చేస్తూ మానవసేవయే మాధవసేవ, ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే సూక్తులను మనసు నిండా నింపుకొని సామాజిక ,రాజకీయ రంగాల ద్వారా సేవలందిస్తూ పలువురి ఆదరాభిమానాలు అభినందనలు పొందుతున్నారు. ఆర్థికంగా సేవలు అందించడమే కాకుండా రక్తదానం శిబిరాలు కూడా నిర్వహిస్తూ ఎంతో మంది గర్భిణీ మహిళల ,వృద్ధులు, చిన్నారుల ప్రాణాలను కాపాడిన ఘనత అమ్మ ఫౌండేషన్ కి దక్కుతుంది. రాష్ట్రంలోని ఏ మారుమూలలో పేదలకు ఇబ్బంది పడుతున్నారని, ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారనే సమాచారం అందగానే అమ్మ ఫౌండేషన్ సభ్యులు రెక్కలు కట్టుకొని ఆ ప్రాంతానికి వెళ్లి పేదలకు సహాయం అందించి వారి ముఖాలలో చిరునవ్వులు చూడటం గత






15 సంవత్సరాలుగా జరుగుతున్నది. బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ కేవలం సామాజిక రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా తనదైన శైలిలో ప్రజలకు సేవలు అందిస్తూ ముందుకు సాగుతున్నారు. తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక సభ్యులుగా కొనసాగుతూ కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. కొమరోలు మండలానికి కాకుండా గిద్దలూరు నియోజక మార్గంలోని ప్రజలకు సేవలు చేస్తూ అండగా ఉంటున్నారు. కరోనా సమయంలో అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు కృషిచేసి శభాష్ అనిపించుకున్నారు .వెంకటేశ్వర్లు యాదవ్ సామాజికంగా, రాజకీయంగా చేస్తున్న కృషిని గుర్తించిన ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ,స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు పీస్ ఆఫ్ ఇండియా ఎన్జీవో స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా, ఆసియా వేది కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ సంయుక్తంగా బోనేని వెంకటేశ్వర్లు కు గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రకటించి ఆ సమాచారాన్ని శుక్రవారం బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ కు తెలియజేశారు. ఈనెల 29వ తేదీన హైదరాబాద్ కింగ్ కోటి తిలక్ రోడ్డు బొగ్గులకుంట లోని తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో అవార్డు ప్రధాన కార్యక్రమం నిర్వహించ నున్నట్లుగా, ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్స్ డాక్టర్ ఆకుల రమేష్ తెలిపినట్లుగా వెంకటేశ్వర్లు యాదవ్ చెప్పారు. వెంకటేశ్వర్లు యాదవ్కు గౌరవ డాక్టర్ అవార్డు లభించడం పట్ల గిద్దలూరు నియోజకవర్గం లోని సామాజిక రాజకీయవేత్తలు ,ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు. వెంకటేశ్వర్లు యాదవ్ గౌరవ డాక్టర్ లభించడం కొమరోలు మండలానికి గర్వకారణమని వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తనకు లభించనున్న గౌరవ డాక్టరేట్ అవార్డు తన తల్లిదండ్రులకు అమ్మ ఫౌండేషన్ కు అంకితం చేస్తున్నట్లుగా వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు.

# వర్షాకాలంలో డెంగ్యూతో జాగ్రత్త



**ఒంగోలు ,పెన్ పవర్ సెప్టెంబర్ 27**

వర్షాకాలంలో సాధారణ జ్వరాలతోపాటుగా మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి జ్వరాలు కూడా వస్తుండటం సహజం. ఈ కాలంలో ఎక్కువగా వ్యాప్తి చెందే రోగాల్లో డెంగ్యూ జ్వరం ఒకటి. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది డెంగ్యూ భారిన పడుతుంటారని అంచనా. డెంగ్యూ జ్వరం నూటికి 99 శాతం మందికి పెద్దగా ఇబ్బంది పెట్టకుండానే తగ్గిపోతుందనీ, మరికొందరికైతే అసలు వచ్చినా తెలియకుండానే తగ్గిపోతుందని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. ఒక్క శాతం మందిలోనే తీవ్రంగా పరిణమిస్తుంది. దోమ కుట్టాక 3-14 రోజుల్లో ఎప్పుడైనా డెంగ్యూ ఇన్‌ఫెక్షన్ రావొచ్చు. ప్లేట్‌లెట్లు తగ్గటం, రక్తం చిక్కపడటం, రక్తస్రావం వంటి సమస్యలకు దారితీస్తుంది. సకాలంలో, సరైన చికిత్స తీసుకుంటే వీటిని కూడా చాలావరకు నివారించుకోవచ్చు. దోమలు కుట్టకుండా చూసుకుంటే అసలు డెంగ్యూ భారినపడకుండానే కాపాడుకోవచ్చు. దీనిపై అవగాహన పెంచుకొని, మసలు కోవటం మంచిది. పిల్లలకు డెంగ్యూ సోకితే మరింత ప్రమాదకరంగా ఉంటుంది. ఆరోగ్యం బాగా దెబ్బతింటుంది. అందుకే, పిల్లలకు డెంగ్యూ సోకకుండా పెద్దలు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి. ప్రస్తుతం డెంగ్యూ రెండో రకం వైరస్ ఎక్కువగా ప్రబలుతోంది. దీంతో త్వరగా ప్లేట్‌లెట్లు పడిపోవటం ఆందోళన కలిగిస్తోంది. అప్రమత్తంగా ఉండాలి. మధుమేహం, అధిక రక్తపోటు, పొట్టలో అల్సర్లు, రక్తహీనత గలవారితో పాటు గర్భిణులు, ఊబకాయులు, ఏడాది లోపు పిల్లలు, వృద్ధులకు డెంగ్యూ ప్రమాదకరంగా పరిణమించొచ్చు. లక్షణాలు అంత స్పష్టంగా లేకపోయినా వీరికి ఆసుపత్రిలో చికిత్స అవసరం.

**ఎడిస్ ఈజిప్టి దోమతో వ్యాప్తి...:** 'ఎడిస్ ఈజిప్టి' దోమ కుట్టడం ద్వారానే డెంగ్యూ ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. నిల్వ ఉన్న నీటిలోనే ఎడిస్ దోమలు గుడ్లు పెట్టి సంతానోత్పత్తి చేస్తాయి. నీరు నిల్వ ఉన్న చోట ఈ దోమలు ఎక్కువగా పెరుగుతాయి. అందుకే ఇంటి పరిసరాలు, చుట్టు పక్కల నీరు నిల్వ ఉండే వాటిని గుర్తించి తొలగించాలి. పూలకుండీలు, బక్కెట్లు, పాత వస్తువులు, పక్కన పడేసి టైర్లు, వినియోగించని ఎయిర్ కూలర్లు ఇలాంటి ఏవైనా ఉంటే వాటిలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలి. దోమలు కుట్టకుండా నివారించేందుకు చర్మానికి రాసుకునేందుకు రిపెలెంట్స్ (క్రీమ్స్, స్ప్రేలు) అందుబాటులో ఉన్నాయి. అయితే, ఈ రిపెలెంట్లను పిల్లల కళ్లు, నోరు, అరచేతులకు రాయకూడదు. వాటికి తగలకుండా చూసుకోవాలి.

**వైరస్‌ల ప్రభావంతోనే...:** డెంగ్యూ వైరస్‌లలో నాలుగు రకాలున్నాయి. ఒక రకం వైరస్‌తో ఒకసారే డెంగ్యూ వస్తుంది. అయితే ఇతర రకాల వైరస్‌లతో రావొచ్చు. అంటే ఒకరికి జీవితంలో గరిష్టంగా నాలుగుసార్లు డెంగ్యూ వచ్చే అవకాశముంటుందని అనుకోవచ్చు. రెండోసారి, మూడోసారి మరో రకం వైరస్‌తో జ్వరం వస్తే మాత్రం చాలా తీవ్రంగా ఉంటుంది. డెంగ్యూ జ్వరంలో అందరికీ ప్లేట్‌లెట్లు ఎక్కించాల్సిన అవసరం లేదు. ప్లేట్‌లెట్ల సంఖ్య లక్ష కన్నా తగ్గినప్పుడు డాక్టర్ల పర్యవేక్షణలో ఉండాలి. 50వేల కన్నా పడిపోతే ఆసుపత్రిలో చేర్చాలి. వీరిని నిశితంగా పరిశీలిస్తుండాలి. ఒకవేళ ప్లేట్‌లెట్లు 20 వేల కన్నా తగ్గి, రక్తస్రావ లక్షణాలు కనిపిస్తుంటే బయటి నుంచి ఎక్కించాల్సి వస్తుంది. అదే 10 వేలకు పడిపోతే.. రక్తస్రావం ఉన్నా లేకున్నా ప్లేట్‌లెట్లు ఎక్కించాలి.

**ఏం చేయాలి?...:** ఒక మాదిరి డెంగ్యూ జ్వరానికి పారాసిట్మాల్ మాత్రలు ఇస్తే సరిపోతుంది. వాంతులు లేకపోతే ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగించాలి. అవుతుంటే వాటిని తగ్గించే మందులతో పాటు ఓఆర్ఎస్ ద్రావణాన్ని ఇవ్వాలి. అప్పటికీ తగ్గకపోతే ముఖ్యంగా పిల్లలను ఆసుపత్రిలో చేర్చి, చికిత్స చేయాలి. ప్లేట్‌లెట్లు బాగా తగ్గటం, రక్తం చిక్కబడటం వంటివి గలవారికి తరచూ రక్తం చిక్కదనాన్ని తెలిపే హిమటోక్రిట్, ప్యాక్డ్ సెల్ వాల్యూమ్, ప్లేట్‌లెట్ల సంఖ్య తెలుసుకోవటానికి రక్తపరీక్షల వంటివి చేస్తూ జాగ్రత్తగా కనిపెట్టుకోవాలి.

**పిల్లల్లో...:** పిల్లల్లో అకస్మాత్తుగా జ్వరం, కండరాలు, కీళ్ల నొప్పులు, తలనొప్పి, శరీరంపై దద్దుర్లు ఉంటే వారికి డెంగ్యూగా భావించొచ్చు. కొన్నిసార్లు పొత్తికడుపు నొప్పి, విరేచనాలు, వికారం లేదా వాంతులు అవుతాయి. పిల్లలకు జ్వరం తగ్గిన తర్వాత మొదటి ఒకటి రెండు రోజుల్లో డెంగ్యూ జ్వరం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. అతి నిద్ర వాంతులు లేదా నోటి ద్రవాలను స్వీకరించడానికి నిరాకరించడం పొత్తి కడుపు నొప్పి ముక్కు, చిగుళ్ల రక్తస్రావం గత 6 గంటల్లో మూత్రం లేకపోవడం. చలితోపాటు చెమటలు పట్టడం చేతులు, కాళ్లు చల్లబడటంచర్మం మసకబారడం లిసా టెస్ట్‌తో నిర్ధారణ డెంగ్యూ లక్షణాలు ఉంటే సమీపంలోని హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌గానీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోగానీ పరీక్షచేయించుకోవాలి. ఈ పరీక్షలో పాజిటివ్ వచ్చినా గానీ దానిని డెంగ్యూగా నిర్ధారించరాదు. 'ఎలిసా' పరీక్ష చేసిన తర్వాత పాజిటివ్‌గా వస్తే నిర్ధారిస్తారు. ఈ టెస్ట్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రులన్నింటిలోనూ చేస్తున్నారు.

**డెంగ్యూ లక్షణాలు...** తీవ్రమైన జ్వరం శరీరంపై దద్దుర్లు శర్మం ద్వారా రక్తస్రావం తీవ్రమైన తలనొప్పి కండరాలు, కీళ్ళనొప్పులు ఆకలి మందగించడం ఒంట్లో రక్తస్రావం జరిగి ప్రాణాపాయ ప్రమాదం వాంతులు, వికారంగా ఉండటం ఆకలి మందగించటం.

**ఇవి పాటిస్తే ఎంతోమేలు....:** ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వలేకుండా చూడాలి. ఆరోగ్య సిబ్బంది సలహాలు పాటించాలి. డాక్టరు ద్వారా వైద్య పరీక్షలు చేయించుకుని తగిన మందులను తీసుకోవాలి. దోమల మందు పిచికారీ చేయాలి. దోమలు రాకుండా ఉండటానికి ఇంటి కిటికీలు, తలుపులకు మెష్‌ను వాడాలి. ఇంటి చుట్టుపక్కన నీరు నిల్వ లేకుండా చూడాలి. ఎసిలు, పూలకుండీలు, వాడని పాత సామాను (పాతటైర్లు, కొబ్బరిబొండాలు, డ్రమ్ములు)లో నీరు ఎప్పటికప్పుడు పారపోయాలి. వాటిని ఎండనివ్వాలి. మురుగుగుంతల్లో ఆయిల్‌బాల్స్ వేయాలి. అప్పుడు దోమలగుడ్లు వృద్ధి చెందకుండా ఉంటాయి.

# అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే









**వేటపాలెం ,పెన్ పవర్ , సెప్టెంబర్ 27**

వేటపాలెం మండలం, కఠారి పాలెం గ్రామం నందు జరిగిన శ్రీ కనకదుర్గమ్మ తల్లి పొంగళ్ళ మ హోత్సవ కార్యక్రమంలో ఎమ్మె ల్యే కొండయ్య పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం జరిగిన సభలో గ్రామస్తు లతో మాట్లాడారు. తొలుత ఆలయ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఎమ్మెల్యే కొండయ్య కి ఘన స్వాగతం పలికి, ఘనం గా సన్మానించారు. కార్యక్రమం లో తెలుగుదేశం, జనసేన, బిజె పి నాయకులు, కార్యకర్తలు, ఆ లయ ప్రతినిధులు, గ్రామ పెద్ద లు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# వసతిగృహాల్లో మెనూ ప్రకారం ఆహారం అందించి తీరాలి

## వంకాయలపాడు గురుకుల పాఠశాలలో ప్రత్తిపాటి ఆకస్మిక తనిఖీ






**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 27 :**
ప్రభుత్వ వసతి గృహాల్లో మెనూ ప్రకారం ఆహారం అందించి తీరాలని అధికారులను ఆదేశించా రు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. నాణ్యమైన ఆహారంతో పాటు నెలరోజుల్లోపు విద్యార్థుల హాస్ట ళ్లలలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించాలని స్పష్టం చేశారు. యడ్లపాడు మండలం వంకాయలపాడులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలను శు క్రవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఇటీవల పదో తరగతి విద్యార్థులు గోడ దూకి పారిపోయిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. పారిపోవడానికి కారణాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు నాణ్యమైన ఆహారం, మంచినీళ్లు సరిగా అందించడం లేదని, అన్నంలో పురుగులు ఉంటున్నాయని, మరుగుదొడ్లు శుభ్రం చేయడం లేదని ఎమ్మెల్యేతో సమస్యలు ఏకరవు పెట్టారు. బల్లలు, ఫర్నీచర్ లేదని, ఆటలు ఆడుకోవడానికి మైదానం కూడా లేదని, బోధన కూడా సక్రమంగా ఉండట్లేదని ప్రత్తిపాటికి వివరించారు. అన్నీ సావధానంగా ఉన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి నెలరోజుల్లో సమస్యలన్ని పరిష్కరించాలని, లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపల్‌ను హెచ్చరించారు. విద్యార్థులకు అందిస్తున్న అన్నం, కూరలను స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వ మెనూ పరంగా ప్రతిరోజూ విద్యార్థులకు అల్పాహారం, భోజనం అందించాలని ఆదేశించారు. ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్‌కు ప్రభుత్వం కేటాయించిన క్వార్టర్స్‌లోనే ఉండి విద్యార్థుల సంరక్షణ చూడాలని సూచించారు. పాత ప్రభుత్వం వాసనలుంటే అధికారులు వెంటనే వదిలించుకోవాలని, భోజనం నుంచి బోధన, సౌకర్యాల వరకు ఎక్కడా లోటు రానివ్వకుండా హాస్టళ్లను ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామినేని సాయి బాబా వంకాల్పాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు తోట రాజా రమేష్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాలకొండ డీసీగా బాధ్యతలు స్వీకరించిన సాగర్ బాబు

**వలేటివారిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 27**



మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ డిప్యూటీ కమీ షనర్ మరియు కార్యనిర్వహణాధికారి గా కె.వి సాగర్ బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న కె బి శ్రీనివాసరావు ను ఇటీవల ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో ఆయనను గుంటూరు జోన్ కి అనగా గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు డిప్యూటీ కమీ షనర్ ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయన స్థానంలో లోకి పెంచలకోన శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయం డీసీ గా పనిచేస్తున్న సాగర్ బాబు ఇక్కడ కు వచ్చారు.

## చెరుకూరి వసంత్ కుమార్‌ని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన ఆలయ చైర్మన్



**చిత్తూరు సెప్టెంబర్ 27 పెన్ పవర్ న్యూస్**
చిత్తూరు నగరంలో గిరింపేట నందు శ్రీ దుర్గాంబ దేవస్థానంలో 62 వ దసరా బ్రహ్మోత్సవాల సందర్భంగా చెరుకూరి వసంత్ కుమార్ ని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన ఆలయ చైర్మన్ దిలీప్ రెడ్డి మరియు ఎక్స్ చైర్మన్ విశ్వనాథ్, పాలక మండలి సభ్యులు.

## డంపింగ్ యార్డ్ పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్



**చిత్తూరు, సెప్టెంబర్ 27 పెన్ పవర్ న్యూస్ :**
నగరపాలక సంస్థ డంపింగ్ యార్డును అసిస్టెంట్ కలెక్టర్ డి.హిమవంశీ సందర్శించారు. శుక్రవారం ఆయన సంతపేటలోని నగరపాలక సంస్థ డంపింగ్ యార్డులో పర్యటించి ఘన వ్యర్థాల నిర్వహణ, వర్మీ కంపోస్ట్ యూనిట్లను పరిశీలించారు. వర్మీ కంపోస్ట్ తయారీ విధానం, విక్రయాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. డంపింగ్ యార్డులో ఘన వ్యర్థాల నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం టి.చవటపల్లి అర్బన్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి అందుబాటులో ఉన్న వైద్య సేవలు, టీకాలు కార్యక్రమం అమలు తదితర అంశాలను పరిశీలించారు. వైద్యులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం..

### మాజీ మంత్రి పేర్ని నాని క్షమాపణ చెప్పాలి

### జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 27 :**
ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్?పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి పేర్ని నాని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ నాయకులు అభిమానులను, జనసేన కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల ముందు వరకూ ఎన్నో సవాళ్లు, రాజకీయ సన్యాసం వంటి ప్రేలాపనలు పేలి, ఎన్నికల తర్వాత తోకముడిచింది చాలక, మళ్లీ పవన్‌కల్యాణ్‌ను ఏకవచనాలతో సంభోదిస్తూ ఇష్టానుసారం విమర్శలు చేస్తే జనసైనికులు ఏమాత్రం సహించే స్థితిలో లేరన్నారు.

**పరివర్తన లేకుండా కుట్రపూరిత రాజకీయాలు..**
పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదానికి వినియోగించిన నెయ్యి కల్తీ వివాదంపై ఆధారాలతో సహా బయటకు వస్తే.. దానికి జగన్ సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారని, వైసీపీ నాయకులు పవన్ కళ్యాణ్‌ను టార్గెట్ చేసి విమర్శలకు దిగుతున్నారని బాలాజి ఆరోపించారు. తిరుమలలో జరిగిన అపచారానికి సంబంధించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత దీక్ష చేపట్టి, సనాతన ధర్మాన్ని పరిరక్షించాలని పిలుపు నిస్తే, మాజీ మంత్రి పేర్ని నాని పవన్‌పై అవాకులు, చవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవారికి భక్తులు నిలువుదోపిడీ ఇస్తుంటే గత ప్రభుత్వంలో మాత్రం స్వామివారినే నిలువుదోపిడీ చేశారని ఆరోపించారు. తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించడం ద్వారా భక్తుల మనోభావాలను దెబ్బతీసిన మాజీ సీఎం జగన్‌తో పాటు వైసీపీ నాయకులను ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఏమాత్రం పరివర్తన లేకుండా కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్న వైసీపీ నాయకులు ప్రజాతిరుగుబాటుతో కొట్టించుకునే పరిస్థితులు తెచ్చుకోవద్దంటూ హితవు పలికారు. తిరుమల ప్రసాదం కల్తీ విషయంలో బాధ్యులైన ఏ ఒక్కరూ తప్పించుకోలేరని, చట్టప్రకారం కఠిన శిక్ష అనుభవించక తప్పదని స్పష్టం చేశారు.

# ఇల్లు ఖాళీచేసి వెళ్లకపోతే చంపేస్తా?

### కూతురికి కన్నతండ్రి బెదిరింపులు! -చోద్యం చూస్తున్న అధికారులు




**పుంగనూరు సెప్టెంబరు 27,(పెన్ పవర్):**
ఇల్లు ఖాళీచేసి వెళ్లకపోతే చంపేస్తా నంటూ కన్న కూతురినే ఓతండ్రి బెదిరించిన సంఘటన పుంగనూరు నియోజకవర్గ పరిధి చౌడేపల్లి మండలం పందిళ్లపల్లె పంచాయతీ,చుక్కావా రిపల్లె గ్రామంలో జరిగింది. ఈమేరకు శుక్రవారం బాధితురాలు సుజాత పలమనేరు ప్రెస్ క్లబ్ సభ్యులను ఆశ్రయించింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ...2006వ సంవత్సరంలో పలమనేరు నియోజకవర్గ పరిధి రాయలపేట మండలం, నాగిరెడ్డిపల్లె పంచాయతీ సూరకుంట్లపల్లె నందు గంగులప్పతో వివాహం జరిపించారు.కొంతకాలం తర్వాత కుటుంబ కలహాలు నేపథ్యంలో భర్త పిల్లలతో కలిసివచ్చి పుట్టినిల్లులో వచ్చి స్థిరపడ్డాము.ఈనేపథ్యంలో నా స్వంత డబ్బులు చెల్లించి పుట్టిన ఊరులో 2006వ సంవత్సరంలో రెండు లక్షల రూపాయలతో ఇంటిస్థలాన్ని తన తండ్రి ఈదల అక్కులప్ప పేరుపై పత్రం రాసి కొన్నామన్నారు. అలా నా తండ్రి పేరుతో కొన్న స్థలానికి 2016-17వ సంవత్సరం వరకూ నాపేరు (సుజాత)తో ఇంటి పన్ను చెల్లించామన్నారు. అయితే 2017 సంవత్సరం తరువాత కూడా ఇంటి పన్ను చెల్లించినా పంచాయతీ అధికారులు రసీదు ఇవ్వలేదు.ఇదేమని పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నిస్తే .. ఈదల అక్కులప్ప కుమారుడు వాలంటీర్ ఈదల జగదీష్ తన తండ్రి పేరున మార్చివేశాడని అన్నారు. దాదాపు 20 సంవత్సరాల క్రితమే డబ్బులు చెల్లించి చిన్న ఇంటిని కట్టుకొని తనభర్త గంగులప్ప మరియు పిల్లలతో నివసిస్తున్న ఇంటిని ఖాళీ చేసి వెళ్లిపోవాలని తండ్రి అక్కులప్ప బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆమె వాపోయారు. వెంటనే ఇల్లు ఖాళీ చేయాలని గ్రామ పెద్దల ద్వారా తన తండ్రి ఒత్తిడి చేస్తున్నారని,ఇదే విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి,మండల తహసీల్దార్ దృష్టికి,గ్రామ రెవెన్యూ అధికారి దృష్టికి తీసుకుని వెళ్లినా ఎటువంటి స్పందన లేకపోవడంతో మీడియాను ఆశ్రయించామని బాధితురాలు బోరుమన్నారు.

# వార్డు స్థాయిలో "మన ఇల్లు మన గౌరవం" సమావేశాలు




**చిత్తూరు, సెప్టెంబర్ 27 పెన్ పవర్**
హౌసింగ్ ప్రోగ్రాం సంబంధించి వార్డు సచివాలయం స్థాయిలో "మన ఇల్లు మన గౌరవం" కార్యక్రమాన్ని నిర్వహించి లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ చెప్పారు. శుక్రవారం సాయంత్రం లేఅవుట్లలో హౌసింగ్ పురోగతిపై హౌసింగ్ అధికారులు, వార్డు అమినిటీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. హౌసింగ్ లబ్ధిదారులతో వార్డు సచివాలయంలో అడ్మిన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయడానికి వీలుగా తాపీ మేస్త్రిలను అనుసంధానం చేయడం, మెటీరియల్ సరఫరా చేయించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న ఇళ్లకు స్టేజ్ కన్వర్షన్ చేయించాలన్నారు. రోజువారీగా లేఅవుట్లను సందర్శించి, లబ్ధిదారులను సమన్వయం చేసుకొని లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈ వెంకటరామి రెడ్డి, హౌసింగ్ ఏఈ శ్రీధర్ పాల్గొన్నారు.

## పేట అర్బన్ సీఐ రమేష్ కు జనసేన పార్టీ ఆధ్వర్యంలో చిరు సత్కారం



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 27:**
అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పీ.రమేష్ , నేర నియంత్రణలో భాగంగా పల్నాడు ఎస్పి చేతుల మీదగా అవార్డు అందుకున్నందుకుగాను జనసేన పార్టీ ఆధ్వర్యంలో చిరు సత్కారం మరియు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, అచ్చుకోలా మురళీకృష్ణ , గోవింద గణేష్ మాస్టర్ , గజేంద్ర బాలకృష్ణ కృష్ణ, కొప్పరాజు కృష్ణ, చల్లా వెంకయ్య, మరియు నాగరాజు, తదితరులు పాల్గొని ఇలాగే సిఐ రమేష్ భవిష్యత్తులో ముందు ముందు ఎన్నో అవార్డులు అందుకోవాలని జనసేన పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.

## అన్నా క్యాంటీన్‌ల ద్వారా పేదలకు నాణ్యమైన భోజనం..




**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 27:**
పట్టణంలోని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పెదలను దృష్టిలో ఉంచుకొని ప్రవేశపెట్టినటువంటి అన్న క్యాంటీన్లను స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి ప్రతిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు స్థానిక గడియార స్తంభం సెంటర్ లో ఉన్నటువంటి అన్న క్యాంటీన్ ను మున్సిపల్ చైర్మన్ షేక్. రఫాని, స్థానిక మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్. నజీరన్నిసా బేగం లు, పరిశీలించారు ఈ సందర్భంగా చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి బ్రతుకు తెరువు కోసం కూలీ పనులకు వచ్చేవారికి ,భోజనం అందని స్థానికులకు, ప్రయాణికులకు ఈ అన్న క్యాంటీన్ ల ద్వారా నిత్యం ఎంతో మందికి 5 రూపాయలకే నాణ్యమైన భోజనం పట్టణంలో మూడు ప్రాంతాలు కలపి సుమారు మూడువేల మంది కి ప్రతి రోజు అందుబాటులో ఉంచటం లో ప్రత్తిపాటి పుల్లారావు కృషి ఎంతో ఉందని అన్నారు

## ఘనంగా ఏబి బర్ధన్ శత జయంతి కార్యక్రమం..

**చిలకలూరిపేట నియోజకవర్గ సిపిఐ సమితి ఆధ్వర్యంలో బర్ధన్ చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించిన నాయకులు**



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 27:**
సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏబీ బర్ధన్ శత జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ, సిపిఐ పట్టణ కార్యదర్శి పే లూరి రామారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు తాళ్లూరి బాబురావు, సిపిఐ పట్టణ మాజీ కార్యదర్శి తన్నీరు వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి మేకపోతుల నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి గోపి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాలు తోట నరసింహ, షేక్ జాన్వి తదితరులు పాల్గొన్నారు.

## వేటపాలెం ఎంపీడీవోగా రాజేష్

**వేటపాలెం ,పెన్ పవర్ ,సెప్టెంబర్ 27**
వేటపాలెం ఎంపీడీవో గా ఎం. రాజేష్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు సెక్రటరీలు, కార్యాలయం సిబ్బంది కలసి పుష్ప గుచ్చం అందచేసి అభినందనలుతెలియచేశారు.




# కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేయండి

## పేదలందరికీ పథకాలను చేరవ చేసేందుకు చర్యలు చేపట్టండి

## అధికారులను ఆదేశించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

## 15 వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయండి

## దిశా సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్





**చిత్తూరు, సెప్టెంబర్- 27 పెన్ పవర్**

కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం చిత్తూరులోని జెడ్పి సమావేశ మందిరంలో చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు అధ్యక్షతన, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సెక్రెటరీగా మొదటి జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షక కమిటీ సమావేశాన్ని దిశ నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి జెడ్పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, చిత్తూరు, జీడి నెల్లూరు, పూతలపట్టు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్, డా.వి.ఎం.థామస్, కె. మురళి మోహన్, చిత్తూరు నగర మేయర్ అముద, జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపి మాట్లాడుతూ దిశ సమావేశంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల పై ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షించడం జరుగుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖలో కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా చేపడుతున్న దాదాపు 40 రకాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, వాటికి చేసిన ఖర్చు వివరాలను సమీక్షిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గానికి కేటాయించిన నిధులను మండలాలకు, గ్రామాల అభివృద్ధికి వినియోగించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి అందిన నిధులను కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలని చిత్తూరు ఎంపి అధికారులను ఆదేశించారు. చిత్తూరు జిల్లా అభివృద్ధిలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే సి సి రోడ్డు లు, మురుగు నీటి కాలువల నిర్మాణం, తదితర అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంతో పని చేసి జిల్లాను ప్రగతి పథంలో నడిచేలా భాద్యతతో పని చేయాలన్నారు. వ్యవసాయ శాఖకు సంబంధించి క్రాప్ ఇన్సూరెన్స్ ఎప్పటికప్పుడు చెల్లింపులు చేసేలా ప్రభుత్వానికి నివేదించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా అన్ని ఆసుపత్రులు, సి హెచ్ సి లు, పి హెచ్ సి లలో వైద్యుల కొరత, వైద్య పరికరాలు లేకపోవడం, నూతన భవనాల నిర్మాణం, ఈ సమస్యలు అన్నింటి పై జిల్లాకు చెందిన ఎంఎల్ఏ లతో కలసి ఆరోగ్య శాఖ మంత్రికి నివేదించడం జరుగుతుందని, ఇందుకు అవసరమైన నివేదికలను సిద్ధం చేయుటలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు భాద్యత తీసుకోవాలన్నారు. ప్రస్తుతం పరిస్థితుల్లో సమస్యలు అధికంగా ఉన్నాయని, నిధులు మంజూరు చేయించుకోవడం ద్వారా కొంత వరకు సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం ఉందని, ఆ దిశగా శాసన సభ్యులతో కలసి సమన్వయంతో పని చేస్తామన్నారు. ఎంపి ల్యాడ్స్ కింద మంజూరయ్యే పనులను నిర్ణీత గడువు లోపు పూర్తి చేసే అంశం పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దిశ జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షక కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతున్నదని, కేంద్ర ప్రభుత్వం పథకాలు వాటి అమలు తీరు సమీక్ష ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ లో భాగంగా టిబి మిషన్, హెచ్ ఐ వి ఎయిడ్స్ నివారణ మిషన్ లకు కేంద్ర ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి 14వ మరియు 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించాలని, గ్రామాలలో పారిశుద్ధ్యం, రోడ్లు, వీధి లైట్ లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన జరగాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్థక, ఎన్ ఆర్ ఈ జి ఎస్, జల్ జీవన మిషన్, విద్యా శాఖ, హౌసింగ్ శాఖ సంబంధిత శాఖల ద్వారా అమలవుతున్న పథకాలలో కేంద్ర ప్రభుత్వం ద్వారా జిల్లాలో అమలవుతున్న పథకాల తీరు తెన్నులు వాటి పురోగతిని ఎంపి, శాసన సభ్యులకు కలెక్టర్ వివరించారు. ఉద్యాన శాఖ సంబంధించి అర్హులైన రైతులందరికీ బిందు, తుంపర్ల సేద్యం పరికరాలను అందించడం పై ప్రత్యేక శ్రద్ధతో ఉద్యాన శాఖ ద్వారా జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నదని, పరికరాలను పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో పాల ఉత్పత్తిని పెంచుటలో భాగంగా పాడి రైతులకు ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా గోకులం షెడ్ ల నిర్మాణం చేపట్టడం జరుగుతున్నదని, జిల్లాకు కేటాయించిన షెడ్ ల కంటే ఎక్కువ మంది రైతులు షెడ్ ల నిర్మాణానికి అభ్యర్థించడం జరుగుతున్నదని, ఇందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ కు సంబంధించి, కుప్పం నియోజకవర్గంలో కంటి సమస్యలు ఉన్న వారిని గుర్తించి, ఉచిత ఆపరేషన్ చేయించి, వారికి అవసరమైన కంటి అద్దాలను కూడా ఫ్రీగా పంపిణీ చేయడం జరిగిందని, జిల్లాలోని పి హెచ్ సి లు, సి హెచ్ సి లలో వైద్య పరికరాలు ఉన్నప్పటికీ తగినంత సిబ్బంది లేరని, వైద్య ఆరోగ్య శాఖలో భవనాలు, సిబ్బంది కొరత కొంత మేర ఉందని, ఇందుకు చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు. మొగిలి ఘాట్ నందు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యల పై నేషనల్ హైవే అధికారులకు నివేదిక ఇవ్వడం జరిగిందని, నిర్ణీత గడువు లోపు చర్యలు చేపట్టేలా కృషి చేస్తున్నామన్నారు. చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ పాడి రైతుల అభివృద్ధికి అవసరమైన మేర షెడ్ ల మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని, టిడ్కో గృహ సముదాయాలు మరియు హౌసింగ్ కాలనీ నందు మౌలిక సదుపాయాల కల్పన పై అధికారులు శ్రద్ధ పెట్టాలని కోరారు. ప్రతి పాఠశాలను ప్రజా ప్రతినిధులు, అధికారులు సందర్శించిన సమయంలో మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేయాలన్నారు. జి.డి నెల్లూరు శాసన సభ్యులు ఎం.వి.థామస్ మాట్లాడుతూ రానున్న సీజన్ లో మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని, వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి జి.డి నెల్లూరు నియోజకవర్గంలో ఉన్న సమస్యల పై అధికారులు దృష్టి సారించి, పరిష్కార మార్గాలను చూపాలన్నారు. విద్యా శాఖకు సంబంధించి పాఠశాలల స్థితిగతులు, సంబంధిత అంశాల పై ప్రజా ప్రతినిధుల దృష్టికి వచ్చిన అంశాలను పరిష్కరించుటలో డి ఈ ఓ నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. వైఖరి మార్చుకొని విద్యా విలువలను కాపాడాలని సూచించారు. పూతలపట్టు శాసన సభ్యులు కె. మురళీమోహన్ మాట్లాడుతూ మొగిలి ఘాట్ లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నా ఎన్ హెచ్ అధికారులు స్పందించక పోవడం భాదాకరం అని, ఈ నెల 13 న మొగిలి ఘాట్ లో జరిగిన ప్రమాదంలో ఎక్కువ మంది మరణించడం, గాయపడిన వారికి మానవతా ధృక్పథం తో ఎంతో మంది సాయం చేయగా ఎన్ హెచ్ అధికారులు మాత్రం సంఘటనా స్థలానికి కూడా రాకపోవడం వారి భాద్యతా రాహిత్యానికి నిదర్శనం అన్నారు. ఇకనైనా దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి, ఘాట్ లో జరిగే ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో వ్యవసాయ శాఖకు సంబంధించి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద 2024 సం.లో పొలంబడి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 31 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, 15,453 మట్టి నమూనాలను పరీక్షలకు పంపడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి కమిటీకి వివరించారు. గృహ నిర్మాణ శాఖకు సంబంధించి 2024 సం. లో ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన కింద రూ.4.76 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని గృహ నిర్మాణ శాఖ పిడి వివరించారు. ఏపిటిడ్కో ద్వారా పిఎంఏవై - ఏ హెచ్ పి (ఫేజ్ -2) కింద (జి ఌ3) ఇండ్ల నిర్మాణాలలో భాగంగా చిత్తూరులో 2,832 ఇండ్ల నిర్మాణాల కొరకు రూ.165కోట్లు మంజూరు కాగా రూ.159 కోట్లుఖర్చు చేసి ముగింపు దశలో ఉన్నాయని, పుంగనూరులో రూ.80.93 కోట్లతో 1,536 ఇండ్ల నిర్మాణాల పూర్తి చేశామని ఏపిటిడ్కో ఇఇ వివరించారు. మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2024-25 సం.లో రూ.151 కోట్లతో 6,966 పనులు పూర్తి చేయడం జరిగిందని డ్వామా పి డి వివరించారు. ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకంలో భాగంగా పాఠశాలలకు ల్యాబ్ లు, లైబ్రరీలు, క్రీడా సదుపాయాలు మొదలగు వాటిని కల్పించి మోడెల్ పాఠశాలలుగా తీర్చదిద్దడంలో భాగంగా జిల్లాలో 61 పాఠశాలలు ఎంపిక చేసి రూ.88 కోట్లు మంజూరు అయ్యిందని సమగ్ర శిక్షా ఏ పి సి వివరించారు. వైద్య శాఖకు సంబంధించి 2024 ఆగస్టు వరకు జననీ సురక్ష కింద రూ.30.50 లక్షలు, జననీ శిశు సురక్ష కార్యక్రమం కింద రూ.30.78 లక్షలు, ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన కింద రూ.1.50 కోట్లు ఖర్చు చేయదమైనదని డి ఎం అండ్ హెచ్ ఓ డా. ప్రభావతీ దేవి వివరించారు. ఈ సమావేశంలో జెడ్పి సిఈఓ రవి కుమార్ నాయుడు, పిఆర్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ లు శంకర్ నారాయణ, విజయ్ కుమార్, హౌసింగ్, డ్వామా పిడి లు పద్మనాభం,రవి, డిఈఓ దేవరాజు, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి డా.రాజ్యలక్ష్మి, డిఎస్ఓ శంకరన్, సిపిఓ సాంబ శివారెడ్డి, జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు మురళీ కృష్ణ, మధుసూదన రెడ్డి, డిపిఓ లక్ష్మి, చిత్తూరు కమిషనర్ నరసింహ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఎంపిపి లు. తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో స్వచ్ఛతాహీ సేవా ర్యాలీ, మానవహారం





**చిత్తూరు, సెప్టెంబర్ 27 పెన్ పవర్ న్యూస్ :**

స్వచ్ఛతాహీ సేవ -2024 కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం చిత్తూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ, మనవహారం నిర్వహించారు. కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ ఆదేశాల మేరకు ఎంహెచ్వో డా. అనిల్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో నగరంలో చర్చి వీధి, పొన్నియమ్మ గుడి వీధిలో స్థానిక వ్యాపారస్తులతో కలిసి ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంహెచ్వో మాట్లాడుతూ.. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి వ్యాపారస్తులు, దుకాణదారుల సహకారం ఎంతో అవసరమన్నారు. దుకాణదారులు వ్యర్థాలను రోడ్లపై పడేయకుండా చెత్త డబ్బాల్లో వేసి పారిశుధ్య కార్మికులకు అందించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చర్చి వీధిలోని నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించి "స్వచ్ఛత ప్రతిజ్ఞ" నిర్వహించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు లోకానాథం, నరసింహ, చిత్తూరు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మహేష్, వార్డ్ పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు, దుకాణదారులు, మేస్త్రీ లు పాల్గొన్నరు.

## అత్యంత పవిత్రమైన తిరుమల క్షేత్రాన్ని అపవిత్రం చేయడానికి తిరిగి వస్తున్న జగన్ మోహాన్ రెడ్డి

### ఎం మహేష్ స్వేరో, జనసేన నాయకులు...




**ఐరాల, సెప్టెంబర్ 27. పెన్ పవర్**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందువులు అత్యంత పవిత్రంగా భావించే పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం, అలాంటి పుణ్యక్షేత్రంలో లభించే లడ్డుని ఎంతో పవిత్రంగా స్వీకరించే విషయం అందరికీ తెలిసిందే, గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి మరియు భూమన కరుణాకర్ రెడ్డి హయాంలో లడ్డూల్లో కొన్ని జంతువుల నూనెతో కలిసిన నెయ్యి సప్లై చేయడం వల్ల లడ్డు యొక్క పవిత్రతను మరియు కోట్లాదిమంది హిందువుల మనోభావాలను దెబ్బతీసి అత్యంత అవమానకర రీతిలో మాట్లాడిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రస్తుతం తిరుమల పర్యటన చేయడం హాస్యాస్పదంగా ఉంది దీనిపై జనసేన నాయకులు ఎం మహేష్ స్వేరో మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి హోదాలో పలుమార్లు తిరుమలకు విచ్చేసినప్పుడు అన్య మతస్తులు విధిగా పాటించాల్సిన డిక్లరేషన్ ఫారం పై సంతకం చేయకుండా గందరగోళం సృష్టించడమే కాకుండా కోట్లాదిమంది మనోభావాలను దెబ్బతీశారు, ఇది పవిత్రమైన తిరుమల క్షేత్రాన్ని అపహాస్యం చేయడమే. అలాంటిది రేపు తిరుమల క్షేత్రంపై దేవస్థానానికి పరిహార చర్య చేస్తానని కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రస్తుతం తిరుమల పర్యటనకి సిద్ధమై ఉమ్మడి కూటమి మంచి పాలనను జీర్ణించుకోలేక, రాష్ట్రంలో రాజకీయ అలజడి మరియు గందరగోళం సృష్టించడానికి మరో ప్రణాళిక సిద్ధం చేసుకున్న ప్రతిపక్ష నాయకులు జగన్మోహన్ రెడ్డి చర్యలను జనసేన పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాము. తిరుమల పుణ్యక్షేత్రంపై రాజకీయాలు చేస్తే ఎలాంటి వారైనా సరే వారికి తీరని నష్టం చేకూరుతుందని అందరికీ తెలిసిందే. ఉమ్మడి కుటుంబం ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు మరియు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతున్న ఈ తరుణంలో జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ఇలాంటి రాజకీయ దుశ్చర్యలను ఉపేక్షించేది లేదని హెచ్చరిస్తున్నాము.

## శ్రీవారి సేవలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్



**చిత్తూరు, సెప్టెంబర్ 27 పెన్ పవర్**

తిరుమల శ్రీవారిని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపి విరామ సమయంలో సన్నిహితులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ వెలుపలకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు పడి రైతులు సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలియజేశారు.

# తవణంపల్లి మండలంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**తవణంపల్లి, సెప్టెంబర్ 27. పెన్ పవర్**

చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లి మండలం, గోవిందరెడ్డి పల్లి, గాజులపల్లి లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం మాట ఇచ్చిన ప్రకారం ఒకే నెల 7వేల రూపాయలు పింఛన్దారునికి 4000 రూపాయలు గత వైసిపి సర్కారు లాగా 250 ల పెంచకుంటూ ఎలక్షన్ ముందర 3000 ఇవ్వకుండా ఒకేసారి 4000 ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది 2018, 19 లో ఇచ్చిన కాలన ఎన్టీఆర్ గృహాలకు ఇప్పుడు బిల్లులు మంజూరు చేస్తున్నారు. నాసిరకం బ్రాండ్లతో ప్రజల ఆరోగ్యాలను హరించిన జగన్ రెడ్డి. లాండ్ టైటిల్ యాక్టర్ రద్దు ఈరోజు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో పాల్గొని పథకాలను గోవిందరెడ్డి పల్లి పంచాయతీ పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాణిపాకం మాజీ బోర్డు మెంబర్ ఏ.గొల్ల పల్లి సర్పంచ్ సాఫ్ట్ టౌన్ ప్రవీణ్ కుమార్, పార్టీ నాయకులు కట్టకిందపల్లి గిరి, బూత్ కమిటీ అధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్ చంద్రబాబు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టర్ సర్వేశ్వర్ రెడ్డి కి ఘన సన్మానం



**బంగారుపాళ్యం, సెప్టెంబర్ 27 పెన్ పవర్ :**

చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండలం, సబ్ రిజిస్టర్ సర్వేశ్వర్ రెడ్డి బంగారుపాళ్యం నుండి పుంగనూరుకు బదిలీ కావడంతో, డాక్యుమెంట్ రైటర్ల సంఘం అధ్యక్షులు బుస్సా నాగరాజు ఆధ్వర్యంలో ఘన సన్మానంతో శాలవాలు కప్పి, పూలమాలలు వేసి స్వీట్స్ అందజేసి ఘనంగా సన్మానించారు. అలాగే బంగారు పాళ్యం నూతనంగా వచ్చిన సబ్ రిజిస్టర్ యోగానంద్ కు స్వాగతం పలికి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన సబ్ రిజిస్టర్ యోగానంద మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంటల్ రైటర్ సంఘ అధ్యక్షులు బుస్సా నాగరాజుగౌడ్, సంఘ సభ్యులు పద్మనాభపిళ్ళై, దేవేంద్ర శెట్టి, హేమ ప్రసాద్, సుజాత, దినేష్, అభిరామ్, రాజా, జయలక్ష్మి, సురేష్, జిల్లా ఆర్టిఐ అధ్యక్షులు జే.సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంజనీరుగా వెంకటరామి రెడ్డి బాధ్యతల స్వీకరణ





**చిత్తూరు, సెప్టెంబర్ 27 పెన్ పవర్ న్యూస్ :**

చిత్తూరు నగరపాలక సంస్థ మున్సిపల్ ఇంజనీరు (ఎంఈ) గా బి. వెంకటరామిరెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన బదిలీల్లో భాగంగా చిత్తూరు నగరపాలక సంస్థ ఎంఈగా పనిచేస్తున్న గోమతి ని తిరుపతి నగర పాలక సంస్థకు, అక్కడ ఈఈగా విధులు నిర్వహిస్తున్న వెంకటరామి రెడ్డి ని చిత్తూరు నగరపాలక సంస్థ ఎంఈగా బదిలీ చేశారు. శుక్రవారం భాధ్యతలు చేపట్టిన ఎంఈ.. మేయర్ ఎస్ అముద, నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ఉద్యోగులు, కార్మికులు నూతన ఎంఈని కలిసి పుష్పగుచ్చాను అందించి అభినందనలు తెలిపారు.


## పూతలపట్టు - బెంగుళూరు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలి..

### జాతీయ రహదారిపై వాహనాలు ప్రమాదాలకు గురి అవుతున్న నేషనల్ హైవే అధారిటీ అధికారులు స్పందించక పోవడం భాధాకరం

### హైవేలు ఉన్నది ప్రమాదాల కోసమా లేక సుఖవంతమైన ప్రయాణం కోసమా..??

### నేషనల్ హైవే అధారిటీ అధికారులు వేంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలి..-పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్






**చిత్తూరు, సెప్టెంబర్ 27 పెన్ పవర్ న్యూస్. :**

జాతీయ రహదారులు ఉన్నది ప్రమాదాల కోసమా లేక సుఖవంతమైన ప్రయాణం కోసమా అని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ప్రశ్నించారు. చిత్తూరు జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షక కమిటీ సమావేశం శుక్రవారం జడ్పీ సమావేశపు మందిరంలో దిశా చైర్మన్ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద్ రావు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలసి ప్రారంభమైన ఈ సమావేశంలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ థామస్ చిత్తూరు శాసనసభ్యులు గురుజాల జగన్మోహన్ నాయుడు, జెడ్పి ఛైర్మన్ గోవిందప్ప మరియు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పలు అంశాలపై ప్రసంగించారు. పూతలపట్టు - బెంగుళూరు జాతీయ రహదారిలో తరచూ వాహనాలు ప్రమాదాలకు గురి కావడం భాధాకరమని వేంటనే దీనిపై వేంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ని కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ నేషనల్ హైవే అధారిటీ అధికారులతో సమావేశమై జాతీయ రహదారిలపై జరిగే ప్రమాదాలపై నివారణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జగామర్ల క్రాస్ నుండి పూతలపట్టు వరకూ జరిగిన ప్రమాదాల డేటా తీస్తే రోజు ఒకరు మరణిస్తే, 4 నుండి 5 మంది క్షతగాత్రులుగా మారుతుండడం దారణమన్నారు. జాతీయ రహదారులు ఉన్నది ప్రమాదాల కోసమా లేక సుఖవంతమైన ప్రయాణం కోసమా అని ఆవేదన కలుగుతుందన్నారు. ఈ విషయంలో చిత్తూరు జిల్లాలో ఉన్న నేషనల్ హైవే అధారిటీ అధికారులు తీసుకుంటున్న చర్యలు అసంతృప్తిగా ఉందన్నారు. దీనిపై కలెక్టర్ కి, పోలీసు వారికి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదం జరిగి 10 మంది మృత్యువాత పడితే కనీసం అక్కడ ఉన్న హైవే అధికారులు స్పందించక పోవడం భాధాకరమని, దీనిపై కలెక్టర్ కు చెప్పి రివ్యూ పెట్టమని చెప్పామని తెలిపారు. 10 రోజుల వ్యవధిలో మూడు ప్రమాదాలు జరిగితే నేషనల్ హైవే అధారిటీ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడం సరైన విధానం కాదన్నారు. భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా శాశ్వత పరిష్కారం చేపట్టాల్సిన భాధ్యత నేషనల్ హైవే అధారిటీ అధికారులపై ఉందని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ కోరారు. ఈ సమీక్షా సమావేశంలో చిత్తూరు నగర మేయర్ అముద, జెడ్పి సిఈఓ రవి కుమార్ నాయుడు మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గోన్నారు.

# విప్లవ చైతన్యానికి మారుపేరు భగత్ సింగ్

**ఇన్ క్విలాబ్ జిందాబాద్ అంటూ ప్రతి భారతీయులులో స్వతంత్ర కాంక్ష నింపిన వీరుడు**

**నేడు అయన జయంతి**



భగత్ సింగ్ ఈ పేరు వినగానే ప్రతి భారతీయుడి రోమాలు నిక్కపోడుచుకుంటాయి.

" ఇన్ క్విలాబ్ జిందాబాద్ " అంటూ ప్రతి భారతీయులులో స్వతంత్ర కాంక్ష నింపిన వీరుడు, భరత మాత దాస్యపు శృంకాలాలు నుండి విముక్తి చేయడం కోసం తన ప్రాణాలు సైతం లెక్క చేయకుండా దివికేగిన నిప్పు కణిక షాహిద్ భగత్ సింగ్.ఆ దేశభక్తుడి ధైర్య సాహసాలు తెలుసుకుందాం బావి తరాలకు తెలియజేద్దాం.

పంజాబ్ రాష్ట్రంలోని ఖత్కర్ కలాన్ ప్రాంతంలో సెప్టెంబరు 28, 1907 తేదీన కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించాడు భగత్ సింగ్. అప్పటికే అతని కుటుంబసభ్యులు స్వతంత్రపోరాటంలో వున్నారు. ఈ పిల్లాడు పుట్టగానే జైల్ లో ఉన్న వారినందరినీ విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అది పిల్లాడు పుట్టిన వేళావిశేషంగా భావించి ఆ బిడ్డకు" భగత్ " అని పేరు పెట్టారు.. భగత్ చిన్నప్పటి నుండే దేశపరిస్థితులు గమనిస్తూ పెరిగాడు..

భగత్ ను 12వ యేట తండ్రి ఆంగ్లేయుల పాఠశాలలో కాకుండా ఆర్యసమాజ్ నడిపే "ఆంగ్లో వైదిక్ "పాఠశాలలో చేర్చాడు. ఖల్సా పాఠశాలలకు కూడా పంపలేదు.

అదే సమయంలో జలియన్ వాలాబాగ్ దురంతం జరిగింది.13 యేళ్ళ భగత్ ఆ దుర్ఘటన విని కోపంతో ఊగిపోయాడు. జలియన్ వాలాబాగ్ కు వెళ్ళి ప్రతీకారం తీసుకుంటానని ప్రతిజ్ఞ చేస్తూ రక్తంతో తడిసిన ఆ మట్టిని తిలకంగా తిద్దుకున్నాడు.

గాంధీజీ యుగం ప్రారంభమైంది.భగత్, గాంధీ ప్రసంగాలకు ఆకర్షితులైనాడు. గాంధీజీ స్వాతంత్రం తీసుకుస్తాడని నమ్మాడు. సహాయ నిరాకరణఉద్యమంలో 13యేండ్లకే పాల్గొన్నాడు. స్కూల్ లో విదేశ వస్తువులను తగలబెట్టాడు. ఉదృతిగా జరుగుతున్న సహాయనిరాకరణద్యమం చౌరీచౌరా దగ్గర హింసాత్మకంగా మారడంతో గాంధీజీ ఉద్యమం ఆపి ప్రభుత్వానికి లొంగిపోయాడు..ఇది భగత్ కు నచ్చలేదు..గాంధీ అహింస నినాదం నచ్చలేదు. బోల్షివీక్ విప్లవం సక్సెస్ కావడంతో యూరప్ ఉద్యమాల చరిత్రను అధ్యయనం చేయసాగాడు. లెనిన్ మార్క్ ఎంగిల్స్ రచించిన పుస్తకాలు చదవసాగాడు..క్రమంగా సామ్యవాదం వైపు మళ్ళాడు.లాహోర్ లోని నేషనల్ కాలేజ్ లో చేరాడు.

భగత్ మంచి గాయకుడు.. కవిత్వం బాగా చెప్పేవాడు. 1923లో హిందీసాహిత్యసమ్మళన్ లో అద్భుతంగా కవితలు చెప్పడంతో దాని అధ్యక్షుడు భీమ్ సేన్ తో పరిచయం అయింది. అతను భగత్ లోని కాంక్షను గమనించి రాంప్రసాద్ బిస్మల్ ,అష్ఫకుల్లాఖాన్ లతో నడపబడుతున్న హిందూస్తానీ రిపబ్లిక్ అసోషియేషన్ లో చేరమన్నాడు. 16 యేండ్ల కుర్రాడు ?మీసకట్టు కూడా ఏర్పడలేదు..తమ ముందు నిలబడి ఉద్యమంలో చేరతానంటే ఏమిచెప్పాలో బిస్మల్ కు అర్ధం కాలేదు?.కానీ అష్ఫకుల్లాఖాన్ కు మాత్రం భగత్ లోని స్వాతంత్రకాంక్ష తీవ్రంగా ఉన్నట్లు కనిపించింది. భగత్ కు సభ్యత్వం ఇచ్చాడు. అక్కడ బిస్మల్ కవితలు భగత్ ను చాలా ఉత్తేజపరిచాయి. 1925 లో కకోరి రైల్ దోపిడీ జరిగింది. 1927లో బిస్మల్, అష్ఫకుల్లాఖాన్, రోహన్ సింగ్ లతో పాటు భగత్ బాబాయ్ ని కూడా ఉరితీశారు.

బిస్మల్, అష్ఫకుల్లా ఖాన్ చనిపోవడంతో హిందూస్తానీ రిపబ్లిక్ అసోషియన్ ను "హిందూస్తాన్ రిపబ్లిక్ సోషలిష్టు అసోషియేషన్ "గా మార్చారు..

దీనికి చంద్రశేఖర్ అజాద్ , భగత్ సింగ్ , సుఖదేవ్ థాపర్ ,శివరాం, రాజ్ గురు, జై గోపాల్ ముఖ్యసభ్యులు. భారత్ లో తొలి సోషలిష్ట్ సంస్థ ఇదే? ఇదే కాకుండా నౌ జవాన్ సభ , కీర్తి కిసాన్ పార్టీలను స్థాపించి యువకులను విప్లవం వైపు విపరీతంగా ఆకర్షించేలా చేసాడు..

అయితే సైమన్ కమీషన్ కు వ్యతిరేఖంగా నిరసనలు చేస్తున్న లాలాలజపతిరాయ్ గారిని క్రూరంగా కొట్టడంతో ఆయన మరణించారు. దీనికి భగత్ ప్రత్యక్ష సాక్షి. ఆ సంఘటనకు కారణమైన స్కాట్ ను చంపాలని పథకం వేయగా పొరబాటున సాండర్స్ అనే పోలీసును కాల్చిచంపాడు భగత్.

భగత్ ను, సుఖదేవ్ ను చనన్ సింగ్ అనే పోలీసు పట్టుకోగా వీరిని వెంటాడుతూ వస్తున్న చంద్రశేఖర్ అజాద్ చనన్ సింగ్ కాల్చి భగత్ ను,సుఖదేవ్ ను కాపాడి తీసుకెళ్ళిపోయాడు. భగత్ ను కొన్ని రోజులు అజ్ఞాతంలో వుండమనగా?భగత్ సిక్కుల మతవిశ్వాసాలకీ విరుద్ధంగా తలవెంట్రుకలు కత్తిరించుకోని మారువేషంలో కరాచీకి వెళ్ళిపోతాడు. ఇంతలో లార్డ్ కర్జన్ 1905 లో వేసిన విషవిత్తనం మొలకెత్తి విషవృక్షమై హిందూ ముస్లిమ్స్ మధ్య గొడవలకు దారి తీసింది.దీనితో కలత చెందిన భగత్ నాకు మతంలేదు. అది స్వార్ధపూరితమైనది..నేను నాస్థికుడినంటూ ప్రకటించాడు.

ఎటువంటి విచారణలేకుండా విప్లవవాదులను అరెస్ట్ చేయవచ్చనే చట్టం లాహోర్ శాసనసభలో ప్రవేశపెడుతున్నారని, దానికి నిరసనగా సభలో బాంబువేసి తర్వాత లొంగిపోయి కోర్టులో ప్రపంచాన్ని ఆకర్షించే విధంగా తన వాదనలు వినిపిస్తానన్న భగత్ మాటలను విప్లవసభ్యులందరూ సమర్ధించగా చంద్రశేఖర్ అజాద్ మాత్రం తీవ్రంగా వ్యతిరేఖిస్తూ?ఆంగ్లేయులు అంత విశాలహృదయులు కాదనీ ఆ ఆలోచన విరమించుకోమనీ చెప్పి..తాత్కాలికంగా ఆపుతాడు. అయితే చంద్రశేఖర్ అజాద్ లేని సమయం చూసి డమ్మీ బాంబును లాహోర్ శాసనసభలో వేసి లొంగిపోయాడు భగత్. ఆంగ్లేయుల విచారణలో సాండర్స్ చంపిన విషయం కూడా ఒప్పుకోవడంతో భగత్ ,రాజ్ గురు,సుఖదేవ్ లకు ఉరిశిక్ష పడింది.


25 ఏళ్ళ వయసులోనే ఉరిశిక్ష పడుతుందని తెలిసినా భగత్ చేసిన సాహసం అసామాన్యం. ఇప్పటి యువత, రాజకీయ నాయకులు భగత్ సింగ్ ని కచ్చితంగా ఆదర్శంగా తీసుకోవాలి. ఈరోజు భగత్ సింగ్ జన్మదినం సందర్భంగా ఆయనకు ఘనమైన జోహార్లు అర్పిస్తున్నాము.

# సొంత పార్టీ నేతలే టార్గెట్ చేస్తున్నారా...
# నిన్న రోజా... ఇవాళ తమ్మినేని

**తిరుపతి, సెప్టెంబర్ 27, (పెన్ పవర్)** వైసిపి ఆత్మ రక్షణలో పడింది. గతంలో ఎన్నడూ లేని విధంగా గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. వైసిపి హయాంలో వైఫల్యాలు బయటకు వస్తున్నాయి.అదే సమయంలో పార్టీ నుంచి బయటకు వెళ్లే నేతల సంఖ్య పెరుగుతోంది. ఒక విధంగా ఇది సంక్లిష్ట పరిస్థితి.అందుకే వ్యూహకర్తలు రంగంలోకి దిగారు. వైసిపి నాయకులతో ప్రెస్ మీట్ లు పెట్టిస్తున్నారు. తాజాగా కొడాలి నాని, వల్లభనేని వంశీ వైసీపీ కార్యాలయంలో ప్రత్యక్షమయ్యారు. కానీ వల్లభనేని వంశీ ఒక్క మాట అనకుండా సైలెంట్ గా ఉన్నారు. అదే సమయంలో కొడాలి నాని సైతం గతానికి భిన్నంగా మాట్లాడారు. ఎక్కడా మాటల్లో మునుపటి దూకుడు తనం ప్రదర్శించలేదు.బూతులు మాట్లాడలేదు. టీటీడీ లడ్డు వ్యవహారంలో వైసిపి తప్పు లేదని మాత్రమే చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో చంద్రబాబుపై సునిశిత విమర్శలు చేశారు. ఆయన మాట్లాడుతున్నంత సేపు వల్లభనేని వంశీ దిగాలుగా కనిపించారు. అయితే అది వ్యూహకర్తల పనేనని ప్రచారం సాగుతోంది.సరిగ్గా ఇదే సమయంలో శ్రీకాకుళంలో మాజీ స్పీకర్ తమ్మినేని సైతం మీడియాతో మాట్లాడారు.గతంలో రాజ్యాంగబద్ధ పదవిలో ఉండేటప్పుడు అడ్డగోలుగా మాట్లాడిన తమ్మినేని.. ఇప్పుడు వైసీపీ నేతగా ఒక పద్ధతి ప్రకారం మాట్లాడారు.అయితే వైసిపి ఆత్మ రక్షణలో పడడం వల్లే దాక్కున్న నేతలంతా బయటకు వచ్చారని ప్రచారం ప్రారంభమైంది.ప్రస్తుతం ఏపీలో తిరుమలలో వ్యవహారం హాట్ టాపిక్ అవుతోంది. ఈ విషయంలో వైసీపీని కార్నర్ చేసింది టిడిపి కూటమి ప్రభుత్వం. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు ముప్పేట దాడి చేస్తున్నారు.గత వంద రోజులు మాట్లాడని వారు మీడియా ముందుకు వచ్చారు. టిడిపి ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను ఖండించారు. కేవలం డైవర్షన్ పాలిటిక్స్ కోసమే చంద్రబాబు ఈ తరహా ప్రచారానికి తెర తీసారనిజగన్ ఆరోపించారు. సిబిఐతో పాటు సింగిల్ జడ్జి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. టిటిడి చైర్మన్లుగా పనిచేసిన వై వి సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డిలు ఖండించారు. అది తప్పుడు ప్రచారం గా పేర్కొన్నారు. తాజాగా మాజీ మంత్రులు కొడాలి నాని, తమ్మినేని సీతారాం ఈ వివాదం పై మాట్లాడారు. కొడాలి నాని కాస్త కూల్ గా వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుపై తేలికపాటి విమర్శలకు మాత్రమే పరిమితం అయ్యారు. అయితే స్పీకర్ గా పనిచేసిన సీనియర్ నేత తమ్మినేని సీతారాం చేసిన వ్యాఖ్యలు మాత్రం అభ్యంతరకరంగా ఉన్నాయి. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.తిరుపతి లడ్డూ తయారీలో వినియోగించే నెయ్యి కల్తీ జరిగిందన్నది ప్రధాన ఆరోపణ. అందులో జంతు కొవ్వు కలిసిందన్నది ఓ నిర్ధారణలో తేలినట్లు టిడిపి నేతలు చెబుతున్నారు. అయితే ఈ తప్పును తమ్మినేని ఒప్పుకున్నట్లు ప్రకటన చేశారు. తప్పు టిటిడిది కాదు.. ఆవుది అంటూ అర్థం వచ్చేలా మాట్లాడారు. సాధారణంగా ఆవాలు, పామాయిల్ తినే ఆవులు ఇచ్చే పాలలో కల్తీ అవుతుందని.. అలా నెయ్యిలో కల్తీ జరిగి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తూ తమ్మినేని చేసిన ప్రకటన వైసీపీకి మరో డ్యామేజ్ చేసే అవకాశం కనిపిస్తోంది.అయితే ఇది ఉద్దేశపూర్వకంగా, రాజకీయ పగతో చేసిన పని అని ఇప్పటివరకు వైసీపీ నేతలు ఆరోపిస్తూ వచ్చారు. కానీ తమ్మినేని మాత్రం ఏకంగా ఆవుపై నెపం మోపడం హాట్ టాపిక్ అవుతోంది. అసలు ఆయన మట్టిలో ఉండే మాట్లాడుతున్నారా? అని నెటిజన్లు ప్రశ్నించే దాకా పరిస్థితి వచ్చింది. అంటే తమ్మినేని కల్తీ జరిగిందని ఒప్పుకున్నట్టేనా? నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందా? అని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సమస్యపై మాట్లాడిస్తే తమ్మినేని ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఏమిటి అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. సొంత పార్టీలోనే తమ్మినేని కామెంట్స్ చర్చకు దారితీస్తున్నాయి.ఈ వివాదం కోట్లాదిమంది హిందువుల మనోభావాలకు సంబంధించిన అంశం. చాలా జాగ్రత్తగా మాట్లాడాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే ఈ వివాదములో వైసీపీకి భారీ డ్యామేజ్ జరిగింది. దాని నుంచి బయటపడేందుకు ఆ పార్టీ ఆపసోపాలు పడుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో ఎంతో జాగ్రత్తగా మాట్లాడాలి. కానీ ఒక సీనియర్ నేతగా ఉన్న తమ్మినేని.. ఒక్కసారిగా అలా మాట్లాడేసరికి ఈ వివాదం యూటర్న్ తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

**ఇక రోజా...**


వైసీపీ ఫైర్ బ్రాండ్లలో మాజీ మంత్రి రోజా ఒకరు. గత ఐదేళ్లుగా ప్రత్యర్థులపై టార్గెట్ చేయడంలో ఆమె తీరే వేరు. 2014లో తొలిసారిగా ఆమె నగిరి ఎమ్మెల్యేగా గెలిచారు. జగన్ వైసీపీ ఏర్పాటుకు ఆ పార్టీలో చేరి.. ఎమ్మెల్యేగా విజయం సాధించాలన్న తన కలను సాకారం చేసుకున్నారు.అయితే ఐదేళ్ల పాటు వైసీపీ విపక్షంలో ఉండిపోయింది. ఆ సమయంలో ఎంతో దూకుడు కనబరిచారు రోజా. జగన్ టీమ్ లో ముఖ్య నేతగా మారిపోయారు. నాడు అధికారపక్షం పై విరుచుకుపడే తీరు ఆకట్టుకుంది.అదే ఆమెను అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ వేటుకు కారణమైంది.అయితే



రోజా మాత్రం దూకుడు తగ్గించలేదు. అదే స్పీడ్ తో 2019 ఎన్నికల్లో నగిరి నుంచి రెండోసారి గెలిచారు. అక్కడి నుంచి రోజా వెను తిరిగి చూడలేదు. తొలి మంత్రివర్గంలో ఆమెకు చోటు దక్కలేదు. కానీ విస్తరణలో మాత్రం ఛాన్స్ ఇచ్చారు జగన్. అక్కడి నుంచి ప్రత్యర్థులపై విరుచుకుపడేవారు. ఆపై వివాదాస్పదం అయ్యారు. బూతు నేతల సరసన చేరిపోయారు. అదే ఆమెకు ఇబ్బందిగా మారింది. వైసిపి దారుణంగా ఓడిపోయింది. రోజా నగిరి నుంచి భారీ ఓట్ల తేడాతో ఓడిపోయారు. దీంతో కొద్ది రోజులు పాటు రాజకీయంగా సైలెంట్ అయ్యారు. స్థానికంగా కూడా కనిపించకుండా పోయారుతాజాగా తిరుమల లడ్డు వివాదం నేపథ్యంలో తెరపైకి వచ్చారు రోజా. ఈ విషయంలో సీఎం చంద్రబాబును టార్గెట్ చేసుకున్నారు. అసలు వైసీపీ ది తప్పు కాదన్నట్టు చెప్పుకొచ్చారు. తమ పార్టీని వెనుకేసుకొచ్చారు. అయితే పదుల సంఖ్యలో అనుచరులను వెంటేసుకుని పరచు తిరుమలలో విఐపి బ్రేక్ దర్శనాలకు వెళ్లడం ద్వారా రోజా తీవ్ర వ్యతిరేకతను తెచ్చుకున్నారు. బ్రేక్ దర్శనాలతో ఆమె డబ్బులు దండుకున్నారని ఆరోపణలు ఎప్పటినుంచో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆమె తిరుమల లడ్డు వివాదం పై మాట్లాడడం జనాల్లో ఆగ్రహానికి కారణం అవుతోంది. ఈ విషయంలో ఆమె మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని కామెంట్స్ వినిపిస్తున్నాయి.అయితే రోజా తనకు తాను అతిగా ఊహించుకున్నారు. లడ్డు వివాదం నేపథ్యంలో ఒక అడుగు ముందుకు వేశారు. తిరుమల ఎవరి హయాంలో మెరుగ్గా ఉందని.. లడ్డు విషయంలో ఎవరిది తప్పు అంటూ ఆమె తన యూట్యూబ్ ఛానల్ లో పోల్స్ పెట్టారు. మెజారిటీ జనాలు చంద్రబాబుకు జై కొట్టారు. కనీస స్థాయిలో కూడా జగన్ ను సమర్థించలేదు. ఈ పోల్ రిజల్ట్స్ కు సంబంధించి స్క్రీన్ షాట్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ దెబ్బతో రోజా యూట్యూబ్ ఛానల్ ని మూసివేశారు. ఆపై మాట మార్చారు. అసలు తాను యూట్యూబ్ ఛానల్ లో లేనట్టు చెప్పుకొచ్చారు.


# బాలినేని.. నెక్ష్ట్ ఏంటి...

**ఒంగోలు, సెప్టెంబర్ 27, పెన్ పవర్** ఈ లీడర్ జనసేనలోకి వెళుతున్నానన్నారు.. టీడీపీ లీడర్స్ వద్దన్నారు.. అయినా ససేమిరా చివరికి పంతం నెగ్గారు ఆ లీడర్. ఇంతకు అంతలా చెప్పింది చెప్పినట్లు చేసిన ఆ లీడర్ ఎవరో తెలుసా.. మాజీ సీఎం జగన్ సమీప బంధువు.. మాజీ మంత్రి.. రాష్ట్ర రాజకీయాలలో ఎప్పుడూ వినబడే లీడర్.. ఆయనే ప్రకాశం జిల్లాకు చెందిన బాలినేని శ్రీనివాసరెడ్డి.ఏపీలో ఎన్నికల అనంతరం టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడగానే.. ఇక వైసీపీ నుండి టీడీపీ, జనసేన పార్టీలలోకి వలసలు ఖాయమనే రాజకీయ విశ్లేషకులు అంచనా వేశారు. వారి అంచనాలకు కొంచెం ఆలస్యమైనా ఇప్పుడిప్పుడే వైసీపీ ప్రముఖ నేతలు.. వలసల పర్వానికి శ్రీకారం చుట్టారు. అయితే ఇక్కడే ఒక పెద్ద చిక్కు కూటమి నేతలకు వచ్చిందనే చెప్పవచ్చు. అదేంటంటే.. ప్రకాశం జిల్లాకు చెందిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనలో చేరేందుకు సిద్దమై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిశారు. బాలినేని టీడీపీ బాట పట్టకుండా.. జనసేన వైపు మొగ్గు చూపేందుకు ఓ కారణం కూడా ఉంది. ఆ కారణమే ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, అలాగే స్థానిక టిడిపి నేతలు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో బాలినేని, తమను వేధించారని, అక్రమ కేసులు బనాయించారని స్థానిక టిడిపి నేతల వాదన. అందుకే జనసేన పార్టీ తలుపును బాలినేని తట్టారన్నదే జిల్లాలో జోరుగా చర్చ సాగుతోంది.జనసేన లో బాలినేని చేరుతున్నట్లు తెలుసుకున్న ఒంగోలు టీడీపీ నేతల ఆగ్రహం అంతా ఇంతా కాదు. జనసేనలో బాలినేనిని ఆహ్వానిస్తూ.. అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను సైతం టిడిపి నేతలు తొలగించారు. అంతేకాదు అపరచిత వ్యక్తులు ఆ ఫ్లెక్సీలను చించివేశారు కూడా. ఇలా బాలినేని చేరికకు టీడీపీ అడ్డుతగులుతున్న సమయంలో ఆయన మాత్రం జనసేనలో చేరడం ఖాయం అంటూ ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వంలో భాగమైన జనసేనలోకి బాలినేని.. కేవలం కేసుల నుండి తప్పించుకొనేందుకు చేరుతున్నారన్నది టీడీపీ వాదన. ఇటువంటి తరుణంలో బాలినేని చివరకు తన పంతం నెగ్గారనే చెప్పవచ్చు.మంగళగిరిలోని జనసేన రాష్ట్ర పార్టీ కార్యాలయంలో వైసీపీకి చెందిన కీలక నేతలు బాలినేని శ్రీనివాస్ రెడ్డి, కిలారి రోశయ్య, ఉదయభానులు డిప్యూటీ సీఎం పవన్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వీరికి పవన్ పార్టీ కండువా కప్పి సాదరంగా



స్వాగతం పలికారు. ఈ సమయంలో పవన్ కు జ్ఞాపికను సైతం బాలినేని అందించారు. పార్టీ కండువా కప్పిన అనంతరం బాలినేని ఏదో చెబుతుండగా.. పవన్ సైతం ఆసక్తిగా విన్నారు. ఇలా స్థానిక టీడీపీ నేతలు అడ్డు తగిలినా.. జనసేనలో చేరిన బాలినేని నెక్ష్ట్ ఏమి చేయనున్నారు ? అలాగే పార్టీలో కీలక పదవిని దక్కించుకుంటారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అలాగే కూటమి ప్రభుత్వంలో భాగమైన జనసేన లీడర్ గా బాలినేని మళ్ళీ రాజకీయంగా బలపడి.. చక్రం తిప్పడం ఖాయం అంటున్నారు ఆయన అభిమానులు. ఇది ఇలా ఉంటే బాలినేని చొరవతో మున్ముందు జనసేనలోకి భారీగా చేరికలు ఉంటాయని ప్రచారం ఊపందుకుంది. ఏదైతేనేమి బాలినేని గారూ.. పంతం నెగ్గారు.. ఇంతకు వాట్ నెక్ష్ట్ అంటున్నారు ఆయన దగ్గరి అనుయాయులు.

## నేడు అంతర్జాతీయ సమాచార హక్కుల దినోత్సవం




అంతర్జాతీయ సమాచార హక్కుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఇదే రోజు సెప్టెంబర్ 28న నిర్వహించాలని యునెస్కో ద్వారా నిర్ణయించబడింది. ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంచడంకోసం ఈ ఉద్యమం ప్రారంభించబడింది. సమాచార హక్కు చట్టం ప్రభుత్వ విధానాల్లో, ప్రభుత్వ సంస్థలు పనిచేస్తున్న పద్ధతుల్లో పారదర్శకతను పెంచడానికి ఉద్దేశించినది. భారతదేశంలో 2005లో సమాచార హక్కు చట్టం ఏర్పడింది.

2015 నవంబర్ లో ప్రారంభించబడిన ఈ దినోత్సవం 2016, సెప్టెంబర్ 28న మొదటిసారిగా నిర్వహించడం జరిగింది. 2002 సెప్టెంబరులో బల్గేరియా రాజధాని సోఫియాలో అంతర్జాతీయ హక్కు దినోత్సవంగా గుర్తింపు పొంది, అంతర్జాతీయ పౌర సమాజ న్యాయవాదులచే 2012లో మొదలయింది.సెప్టెంబర్ 28వ తేదీన అంతర్జాతీయంగా ఈ దినోత్సవాన్ని జరుపుతూ, ప్రభుత్వ ఆశయాన్ని గురించి ప్రచారం చేయడం జరుగుతుంది.

## మద్యం దుకాణాల్లో కల్లు గీత కార్మికులకు... కేటాయింపులు...

**విజయవాడ, సెప్టెంబర్ 27, పెన్ పవర్** ఏపీలో నూతన మద్యం పాలసీ అమలుకు ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తోంది. కొత్త మద్యం దుకాణాల నోటిఫికేషన్ కు రంగం సిద్ధమైంది. దీనిపై ఎక్సైజ్ శాఖ తొలి కసరత్తు చేస్తోంది. రిజర్వేషన్ల కోటాలో షాపులను ఎక్కడెక్కడ కేటాయించాలన్న అంశంపై ప్రత్యేక ఆలోచన చేస్తోంది. కళ్ళు గీత వృత్తి కులాల జనాభా అంశాన్ని సైతం పరిగణలోకి తీసుకుంటోంది. ఇప్పటికే లైసెన్స్ ఫీజు పై ఒక నిర్ణయానికి వచ్చిన సంగతి తెలిసిందే. వైసిపి హయాంలో ప్రభుత్వ మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి.ప్రస్తుతం అవే నడుస్తున్నాయి. ఈనెల 30తో వాటి గడువు ముగియనుంది. అందుకే ఇప్పుడు కొత్తగా మద్యం షాపుల నోటిఫికేషన్ విడుదలకు ఎక్సైజ్ శాఖ సిద్ధమవుతోంది. రాష్ట్రంలో మొత్తం 3736 మద్యం షాపులకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఇందులో 340 షాపులను కల్లుగీత వృత్తిదారులకు కేటాయించనుంది.గతం మాదిరిగా ప్రైవేటు మద్యం దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. మద్యం అమ్మకాల కోసం ప్రైవేట్ రిటైల్ విధానాన్ని అనుసరించాలని డిసైడ్ అయ్యింది. ఈ నూతన విధానం రెండేళ్ల కాల పరిమితి ఉండేలా నిర్ణయించారు. దీని ద్వారా రిటైలర్ల ఎక్కువ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. తక్కువ ధరకే నాణ్యమైన పలు రకాల మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం డిసైడ్ అయింది. క్వార్టర్ మద్యం ధరను కనిష్టంగా 99 రూపాయలు ఉండాలని నిర్ణయించారు. ఐదేళ్లుగా వైసీపీ ఏర్పాటు చేసిన ప్రభుత్వ మద్యం దుకాణాల్లో నాసిరకం బ్రాండ్లు ఎక్కువగా కనిపించాయి. దేశంలో ఎక్కడా లేని బ్రాండ్లు ఏపీలో దర్శనమిచ్చేవి.ఇప్పుడు ప్రైవేటు మద్యం దుకాణాల్లో పాపులర్ మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ లిక్కర్ షాపులతోపాటు ప్రీమియం రకం మద్యం బ్రాండ్లు దొరికే ఎలైట్ షాపులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది ప్రభుత్వం.రాష్ట్రవ్యాప్తంగా 12 ఎలైట్ షాపుల ప్రారంభానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వనుంది. లైసెన్సీలు వారి షాపులు పక్కనే వాకింగ్ స్టోర్లు ఏర్పాటు చేసుకోవచ్చు. దీనికోసం అదనంగా 5 లక్షల రూపాయలు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. డ్రాట్ బీరు తయారు చేసి విక్రయించే మైక్రో బ్రూవరీలకు మళ్లీ అనుమతి ఇవ్వనున్నారు. అక్కడికక్కడే బీర్లు తయారు చేసి ఇవ్వనున్నారు. బెంగళూరు వంటి మెట్రోపాలిటన్ సిటీలో ఈ విధానం అమలవుతోంది. వివిధ రాష్ట్రాల్లో క్యాబినెట్ సబ్ కమిటీ అధ్యయనం చేసి నూతన మద్యం పాలసీ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## జనసేనలో చేరికలపై వ్యూహాలు

**విజయవాడ, సెప్టెంబర్ 27,పెన్ పవర్**జనసేనలో వరస చేరికలు పార్టీ నేతలను కూడా ఆలోచనలో పడేస్తున్నాయి. ఎందుకంటే పదేళ్ల నుంచి లేని చేరికలను పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఇప్పుడే ఎందుకు మొదలు పెట్టారన్నది గాజుగ్లాస్ పార్టీ ముఖ్యనేతలకు కూడా అర్థం కాకుండా ఉంది. గత పదేళ్లలో పదుల సంఖ్యలోనే నేతలుండేవారు. బలమైన క్యాడర్‌తో పాటు కాపు సామాజికవర్గం, పవన్ ఫ్యాన్స్ కారణంగా నేతలు చేరకపోయినా 2024 ఎన్నికల్లో హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ వచ్చింది. 21 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంటు స్థానాలనే ఎంచుకుని, అందులోనే పోటీ చేసి అన్నింటిలోనూ గెలిచి పవన్ కల్యాణ? పదేళ్ల నుంచి తనపై వస్తున్న విమర్శకుల నోళ్లను మూయించగలిగారు.కానీ అధికారంలోకి రాగానే టీడీపీ కంటే జనసేనలో చేరికలు ఎక్కువగా ఉండటం వెనక ఎవరున్నారన్న దానిపై పార్టీలో చర్చ జరుగుతుంది. పవన్ కల్యాణ్ సొంత నిర్ణయం కాదన్నది ఎక్కువ మంది అభిప్రాయంగా వినిపిస్తుంది. ఎందుకంటే పవన్ పెద్దగా చేరికలను ప్రోత్సహించరని అందరికీ తెలిసిందే. ఎందుకంటే పవన్ కు నాయకులకంటే అభిమానులు, ఓటుబ్యాంకు పైనే నమ్మకం ఎక్కువ. అలాంటి పవన్ కల్యాణ గత కొద్ది రోజుల నుంచి చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం వెనక బలమైన కారణం లేకపోలేదన్న కామెంట్స్ జనసేన నేతలు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. దీనికి కారణం ఏమైనా నేతలు ఎక్కువయితే మిగిలిన పార్టీల మాదిరిగా జనసేన తయారవుతుందేమోనన్న ఆందోళన పార్టీ ముఖ్య నేతల్లో వ్యక్తమవుతుంది. ఇప్పటికే కొందరు నేతల చేరికకు పవన్ కల్యాణ్ ఓకే చెప్పారు. ఈ నెల 26వ తేదీన ముగ్గురు వైసీపీ నేతలను జనసేనలోకి చేర్చుకున్నారు. గుంటూరు జిల్లాకు చెందిన కిలారు రోశయ్య, కృష్ణా జిల్లాకు చెందిన సామినేని ఉదయభాను, ప్రకాశం జిల్లాకు చెందిన బాలినేని శ్రీనివాసులురెడ్డిలు పార్టీలో చేరుతున్నారు. వీరంతా చేరితే ఆ నియోజకవర్గాల్లో టీడీపీ నేతలకు కొంత ఇబ్బందులు ఎదురవుతాయి. అయినా కూడా మిత్రపక్షమైన టీడీపీని కాదని పవన్ ఎందుకు పార్టీలో చేర్చుకుంటున్నారన్నది ప్రశ్న. ఎందుకంటే ఆ నియోజకవర్గాల్లో పొన్నూరులో ధూళిపాళ్ల నరేంద్ర, ఒంగోలులో దామచర్ల జనార్థన్ రావు, జగ్గయ్యపేటలో శ్రీరామ్ తాతయ్యలు ముగ్గురూ టీడీపీకి చెందిన బలమైన నేతలు. వారు పార్టీలో సుదీర్ఘకాలం నుంచి ఉంటున్న వారు. అలాంటి వారి నియోజకవర్గంలో వైసీపీ నేతలను పవన్ చేర్చుకుంటున్నారంటే అందుకు బలమైన కారణం ఉండే ఉంటుందని జనసేన నేతలు చెబుతున్నారు. ఈ చేరికల వెనక ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని అనుమానిస్తున్నారు. ఆయన సూచనతోనే కొందరి నేతలకు పవన్ కల్యాణ్ ఓకే చెప్పినట్లు చర్చించుకుంటున్నారు. వైసీపీని కొన్ని కీలక నియోజకవర్గాల్లో నిర్వీర్యం చేయాలంటే జనసేనలో వారిని చేర్చుకోవాలని చంద్రబాబు సూచన మేరకే ఈ చేరికలకు పవన్ కల్యాణ్ ఓకే చెప్పినట్లు అనుకుంటున్నారు. మరో వైపు తోట త్రిమూర్తులు వంటి వారి చేరికకు నో చెప్పడం కూడా ఈ అనుమానాన్ని మరింత బలపరుస్తుంది. లేకుంటే ఈ సమయంలో పవన్ అంతటి నిర్ణయాలను తీసుకోరన్న టాక్ వినిపిస్తుంది. మరి జనసేన నేతలకు చేరికలపై పవన్ స్పష్టత ఇస్తారా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది.

## వెంకట్రామిరెడ్డిపై సస్పెన్షన్ వేటు

**విజయవాడ, సెప్టెంబర్ 27, పెన్ పవర్** వైఎస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగ సంఘం నేతలు కూడా వైసీపీకి మద్దతుగా ప్రకటనలు చేశారు. సచివాలయ ఉద్యోగ సంఘం నేత వెంకట్రామిరెడ్డి ఒక అడుగు ముందుక వేసి వైసీపీ కోసం ప్రచారం చేశారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత కూడా ఆయన అదే పని చేయడంతో ఎన్నికల సంఘం ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది. అప్పట్నుంచి ఆయన సస్పెన్షన్ లోనే ఉన్నారు. తాజాగా ఆయన అధ్యక్షుడిగా ఉన్న ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం గుర్తింపును ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని ప్రభుత్వం ఆ సంఘానికి నోటీసులు జారీ చేసింది.వెంకట్రామిరెడ్డి తమ సంఘం అధ్యక్షుడే అయినా ఆయన వ్యక్తిగత హోదాలోలోనే ఎన్నికల ప్రచారం చేశారని ఆయన ప్రచారానికి తమ సంఘానికి సంబంధం లేదని కార్యవర్గంలోని ఇతర సభ్యులు ప్రభుత్వానికి వివరణ ఇచ్చారు. అదే సమయంలో కార్యవర్గంలోని కొంత మంది రాజీనామా చేశారు. ప్రభుత్వం ఈ సంఘానికి గుర్తింపు రద్దు చేస్తే ఇక ఎన్నికలు ఉండవు. వైసీప అధికారంలోకి వచ్చిన తర్వాత వెంకట్రామిరెడ్డి ఈ అసోసియేషన్ అధ్యక్షుడిగా అయ్యారు. వైఎస్ జగన్ సన్నిహితుడిగా గుర్తింపు పొందారు. నేరుగా క్యాంప్ ఆఫీస్‌కు వెళ్లగలరు. ఆయన సిఫారసులతో చాలా మంది అనర్హులకు ప్రమోషన్లు వచ్చాయన్న ఆరోపణలు ఉన్నాయి.

# కాన్పూర్ టెస్ట్... వర్షం కారణంగా త్వరగా ముగిసిన తొలి రోజు ఆట

## తొలి రోజు ఆటకు వరుణుడి అంతరాయం

## మైదానం చిత్తడిగా మారడంతో తొలి రోజు ఆట రద్దు చేస్తూ అంపైర్ల నిర్ణయం

## ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసిన బంగ్లా



భారత్–బంగ్లాదేశ్ జట్ల మధ్య కాన్పూర్ వేదికగా జరుగుతున్న రెండవ టెస్ట్ మ్యాచ్ తొలి రోజు ఆట ముగిసింది. వర్షం కారణంగా 35 ఓవర్లు మాత్రమే మ్యాచ్ కొనసాగింది. ఆట మధ్యలో వర్షం పలుమార్లు అంతరాయాలు కలిగించింది. ఆ తర్వాత ఎడతెరిపిలేకుండా పడుతుండడం, మైదానం చిత్తడిగా మారడంతో తొలి రోజు ఆటను రద్దు చేస్తున్నట్టు 3 గంటల సమయంలో అంపైర్లు ప్రకటించారు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి బంగ్లాదేశ్ స్కోరు 3 వికెట్ల నష్టానికి 107 పరుగులుగా ఉంది. క్రీజులో మోమీనుల్ హక్ 40, ముష్ఫికర్ రహీం 6 పరుగులతో క్రీజులో ఉన్నారు. ఇక వర్షం కారణంగా ఈ మ్యాచ్‌లో టాస్ కూడా ఆలస్యంగానే వేశారు. టాస్ గెలిచిన భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. పర్యాటక జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. బ్యాటింగ్ ఆరంభించిన బంగ్లా ఆదిలోనే రెండు కీలక వికెట్లు నష్టపోయింది. భారత పేసర్ ఆకాశ్ దీప్ చెలరేగడంతో బంగ్లా జట్టు స్కోరు 26 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. తొలుత ఓపెనర్ జకీర్ హసన్ (0)ను ఔట్ చేసిన ఆకాశ్ దీప్... ఆ వెంటనే 29 పరుగుల వద్ద రెండవ వికెట్‌గా షద్మాన్ ఇస్లామ్‌ను (24) ఔట్ చేశాడు.

దీంతో భారత్‌కు శుభారంభం లభించినట్టయింది. ఇక బంగ్లాదేశ్ స్కోర్ 80 పరుగుల వద్ద డేంజరస్ బ్యాటర్, కెప్టెన్ శాంటోను (31) అశ్విన్ ఔట్ చేశాడు. బంగ్లాదేశ్ 80 పరుగులకే మూడు కీలకమైన వికెట్లు కోల్పోయింది. భారత బౌలర్లలో ఆకాశ్ దీప్ 2, అశ్విన్ 1 వికెట్ తీశారు.

# 8 టెస్టుల్లోనే 1000 పరుగులు.. బ్రాడ్ మన్ సరసన కామిందు మెండీస్



శ్రీలంక మిడిల్ ఆర్డర్ బ్యాటర్ కామిందు మెండీస్ టెస్ట్ క్రికెట్ లో అస్సలు తగ్గేదే లేదంటున్నాడు. టెస్ట్ క్రికెట్ లో నిలకడకు మారుపేరుగా దూసుకుపోతున్నాడు. 8 టెస్టుల్లోనే ఎన్నో రికార్డులు తన ఖాతాలో వేసుకుంటున్నాడు. గాలే వేదికగా న్యూజిలాండ్ పై జరుగుతున్న రెండో టెస్ట్ తొలి రోజు ఆటలో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొని టెస్టు క్రికెట్ చరిత్రలో ఆడిన తొలి 8 టెస్టుల్లో 50కి పైగా స్కోర్ చేసిన తొలి బ్యాటర్ గా చరిత్ర సృష్టించాడు. ఇదే క్రమంలో కేవలం 13 ఇన్నింగ్స్ ల్లో 1000 పరుగులను పూర్తి చేసుకొని ఆస్ట్రేలియా ఆల్ టైం బెస్ట్ ప్లేయర్ సర్ డాన్ బ్రాడ్ మన్ సరసన చేరాడు. బ్రాడ్ మన్ 1000 పరుగులు చేయడానికి కేవలం 13 ఇన్నింగ్స్ లు అవసరం కాగా.. మెండీస్ ఆ రికార్డ్ సమం చేశాడు. ఓవరాల్ గా ఈ రికార్డ్ ఇంగ్లాండ్ ఆటగాడు హెర్బర్ట్ సట్‌క్లిఫ్, వెస్టిండీస్ ఆటగాడు ఎవర్టన్ వీక్స్ పేరిట ఉంది. ఇద్దరు 12 ఇన్నింగ్స్ ల్లో 1000 పరుగులను పూర్తి చేసుకున్నారు.

ఈ మ్యాచ్ లో మొత్తం 182 పరుగులు చేసిన కామిందు మెండీస్ అజేయంగా నిలిచాడు. అతను డబుల్ సెంచరీ కొట్టకుండానే శ్రీలంక ఇన్నింగ్స్ ను డిక్లేర్ చేసింది. కామిందు మెండీస్ భారీ సెంచరీకి తోడు కుశాల్ మెండీస్(106) చండీమల్ (116) సెంచరీలు చేయడంతో గాలే వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో 5 వికెట్ల నష్టానికి 602 పరుగుల వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది

# భారత్-బంగ్లాదేశ్ టెస్ట్ మ్యాచ్ జరుగుతున్న స్టేడియానికి భద్రతగా కొండముచ్చులు... కారణం ఏంటంటే

## కోతుల బెడద వేగలేక కొండముచ్చులను రంగంలోకి దించిన యూపీసీఏ

## కొండముచ్చులనుచూస్తే సాధారణ కోతులు భయపడి పారిపోతాయంటున్న నిర్వాహకులు

## ప్రేక్షకుల ఆహార పదార్థాలు, ఫోన్లు ఎత్తుకెళుతున్న కోతులు

## కొండముచ్చులతో కోతులకు చెక్



ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ వేదికగా భారత్–బంగ్లాదేశ్ మధ్య రెండవ టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. గ్రీన్ పార్క్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌కు కోతుల బెడద పొంచివుంది. స్టేడియంలో మ్యాచ్ వీక్షించేందుకు వచ్చిన క్రికెట్ అభిమానుల నుంచి ఆహార పదార్థాలు, మొబైల్ ఫోన్లు, ఇతర వస్తువులను ఈ కోతులు లాక్కెళ్తున్నాయి. ఈసారి టెస్ట్ మ్యాచ్ కావడంతో 5 రోజులపాటు ఈ కోతి చేష్టలు భరించలేమని భావించిన ఉత్తరప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ (యూపీసీఏ) అధికారులు సరికొత్త ఉపాయంతో ముందుకొచ్చారు. ముల్లుని ముల్లుతోనే తియ్యాలి అన్నట్టు కోతులకు కోతులతోనే యూపీసీఏ అధికారులు చెక్ పెట్టారు. కొండముచ్చులను స్టేడియంలో భద్రత కోసం రంగంలోకి దించారు. కొండముచ్చులతో పాటు వాటి నిర్వాహకులను కూడా స్టేడియంలో నియమించారని 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం పేర్కొంది. స్టేడియంలో పోలీసుల భద్రత ఉన్నప్పటికీ.. మరో అంచె భద్రతగా ఈ కొండముచ్చులు ఉపయోగపడతాయని చెబుతున్నారు. కోతుల బెడదను నివారించేందుకు కొండముచ్చులను ప్రత్యేకంగా తీసుకొచ్చామని యూపీసీఏ డైరెక్టర్ సంజయ్ కపూర్ చెప్పారు. స్టాండ్స్‌లో కెమెరామెన్లు పనిచేయడం ఇబ్బందికరంగా మారిందని, వారి ఆహారం, పానీయాల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఆహార పదార్థాలను వానరాలు లాక్కెళ్తున్నాయని కపూర్ వివరించారు. బ్రాడ్‌కాస్టర్ల కెమెరాలు, బౌండరీ రోప్ వద్ద ఉండే తినుబండారాలను కూడా గుర్తించి వస్తున్నాయని, ఆహార పదార్థాలపై నల్లని వస్త్రాలను కప్పాల్సి వస్తోందని ఆయన పేర్కొన్నారు.

### కొండముచ్చులే ఎందుకు?

ఆహారాన్ని లాక్కునే కోతుల బెడద నుంచి కొండముచ్చులు తప్పిస్తాయని స్టేడియం నిర్వాహకులు చెబుతున్నారు. ఇవి ఉంటే సాధారణ కోతులు దగ్గరకు రావని, భయపడి దూరంగా పారిపోతాయని వివరించారు. కాగా కొండముచ్చులు పరిమాణంలో కోతుల కంటే కొంచెం పెద్దగా ఉంటాయి. మూతి నల్లగా, జుట్టు తెల్లగా ఉంటుంది. వీటి అలవాట్లు కూడా భిన్నంగా ఉంటాయి. తేమతో కూడిన అడవులు లేదా రాతి ప్రాంతాల్లో ఉండడానికి ఇవి ఇష్టపడతాయి. చాలా కోతులు వర్షాలు ఎక్కువగా కురిసే అరణ్యాలలో నివసిస్తాయి. ఇవి ఆకులను ఆహారంగా తీసుకుంటాయి. పండిన కాయలను కాకుండా పచ్చి కాయలను తింటుంటాయి.

# హాట్ బ్యూటీల నోట ఆ మాట..అదేంటంటే?







వితిక షేరు యొక్కడ్రెస్ మీ దవడ డ్రాప్ చేస్తుంది

బీచ్ అంటే ఎవరికి ఇష్ట ఉండదు. సాగర తీరం అందాలని ఆస్వాదించాలనే దేశాలు..ఖండాలు సైతం దాటెళ్లిపోతుంటారు సెలబ్రిటీలు. మాల్దీవులతో వివాదం లేనంత కాలం ఎంచక్కా హీరయిన్లు అంతా ఫ్లైట్ ఎక్కి అక్కడ వాలిపోయారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. మాల్దీవులకు ధీటుగా లక్ష్య దీవుల్ని రెడీ చేస్తున్నారు. అండమాన్ దీవులు అంతే అందంగా ఉంటాయి. దేశంలో ఇతర సాగర తీరాలను మరింత వృద్ధిలోకి తీసుకొస్తున్నారు. మరి ఈ బీచ్ బ్యూటీ గురించి హాట్ భామల మనసులో ఏమనుకుంటు న్నారంటే?... నేషనల్ క్రష్ రష్మిక మందన్నా అలల శబ్దానికి కష్టాలన్నీమర్చిపోతుందిట. మనసు ప్రశాంతంగా ఉటుందంది. అలాగే శ్రీలీల %-%బీచ్ ని దగ్గర నుంచి చూస్తే భావోద్వేగాలు అదుపులో ఉండవు అంది. చిన్న పిల్లలా మారిపోతుందిట. నీలం రంగు నీళ్ల వైపు అలా చూస్తుంటే మనసు తెలియని ఆనందానికి లోనవుతుందని జాన్వీ కపూర్ చెప్పుకొచ్చింది. %ూశ్రీంశీ =ఘుం% - గొప్ప వ్యక్తిత్వంతో మనసులు గెలుచుకున్న గాయకుడు %-%తీరానాకి సముద్రం రాసే ప్రేమ లేఖలు అలలు%-% అంటూ హాట్ బ్యూటీ కేతిక శర్మ ముందుకొచ్చింది. ఇక అలియాభట్ బీచ్ లో సన్ సెట్ ని చూస్తుంటే ప్రపంచాన్నే మర్చిపోతుందిట. %-%నీళ్లను చూస్తే చాలు మనసు ప్రశాంతంగా అనిపిస్తుంది. పాడిల్ బోర్డింగ్ అయితే పక్కా ఉండాలి అంటోంది సంయుక్తా మీనన్. ఇక సారా అలీఖాన్ బీచ్ ఇష్టమా? కొండలు చూడటం అంటే ఇష్టమా? అంటే బీచ్ లో సన్ సెట్ ని ఇష్టపడుతన్నట్లు తెలిపింది. ఇక ప్రగ్యా జైశ్వాల్ మనసునైతే సముద్రం దోచేస్తుందిట. అలాగే మాలీవుడ్ బ్యూటీ అనుపమ బీచ్ లో బర్త్ డే చేసుకుంటే ఆ కిక్కే వేరప్పా అంటూ పవన్ కళ్యాణ్ డైలాగ్ కొట్టింది. సూర్యోదయం నుంచి సూర్యాప్త మయం వరకూ బీచ్ లో గడపడం ఎంతో ఇష్టం అంటోంది రకుల్ ప్రీత్ సింగ్. ఇక బీచ్ అందాల్లో ఈ బ్యూటీలంతా ఎలా చెలరేగుతారు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. టూపీస్...బికినీ...స్విమ్ షూట్ లో దూరిపోతారు. హాట్ ఫోటోలతో వైవిధ్యమైన భంగిమలతో ఆకట్టుకోవడం పరిపాటే.

కృతి శెట్టి మీరు ఆమె స్టైల్‌పై విరుచుకు పడతారు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com